

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50



కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు జవాన్లు మృతి 5లో

సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో 11వ స్థానంలో తెలంగాణ 6లో


## విద్యుత్ కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి రాజీనామా



కెసిఆర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా పరిణామం

### చైర్మన్‌ను మార్చాలని ఆదేశించిన సిజెఐ ధర్మాసనం

### త్వరలో కొత్త చైర్మన్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై16:** తెలంగాణలో విద్యుత్ ఒప్పందాలపై జరుగుతున్న విచారణ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తప్పుకున్నారు. విచారణ కమిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కెసిఆర్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలోనే ఆయన లేఖ రాశారు. భోజన విరామ సమయంలో న్యాయవాది ద్వారా కోర్టుకు తన లేఖపంపారు. లేఖనున్యాయవాదులు సుప్రీం కోర్టుకు అందించారు. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో మరొకరిని నియమించి ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే కమిషన్ విచారణ కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. వచ్చే సోమవారంలోపు నూతన చైర్మన్‌ను నియమిసా మని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. అంతకు ముందు కెసిఆర్ వేసిన పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణిలోనే జ్యుడీషియల్ విచారణ జరుపుతున్నారని కెసిఆర్ తరఫు లాయర్ వాదనలు మొదలు పెట్టారు.

రాష్ట్ర విభజన తర్వాత అత్యవసర పరిస్థితుల్లో పక్క రాష్ట్రాలనుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సి వచ్చిందని సిజెఐ ధర్మాసనానికి చెప్పారు. ఎన్నికలకు ముందే ప్రస్తుత సిఎం ఆర్‌టిఐ ద్వారా అనేక సమాచారాలు సేకరించి పెట్టుకున్నారని తెలిపారు. వాటి ఆధారంగా ముందస్తు ఆలోచనలతోనే కక్ష సాధింపు ధోరణితో ఇప్పుడు కమిషన్ వేశారన్నారు. విచారణ జరుపుతున్న కమిషన్ చైర్మన్ ప్రెస్ మీట్ పెట్టారని, కెసిఆర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. ప్రెస్‌మీట్‌పై సిజెఐ ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కమిషన్ చైర్మన్ ప్రెస్ మీట్‌లో అభిప్రాయాలు వక్తపరచ్చడం సరికాదని పేర్కొంది. విచారణ కమిషన్ >>2

# రైతులకు రేపే లక్ష జమ



మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్

## నేరుగా వారి ఖాతాల్లోకి

### పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ

### రేషన్ కార్డు లేకపోయినా వర్తింపు

### కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై16:** పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. భూమి పాస్‌బుక్ ఆధారంగానే రూ.2 లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడించారు.కేవలం కుటుంబాన్ని గుర్తించేందుకు మాత్రమే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారంనాడు కలెక్టర్ల సమీక్షా సమావేశంలో రుణమాఫీ మార్గదర్శకాలపై సిఎం వివరించారు. 18వసాయంత్రం 4 గం.లోపు రైతుల ఖాతాల్లో రూ.లక్ష వరకు డబ్బులు జమ కాను న్నట్లు సిఎంరేవంత్ తెలిపారు. ఈనెల 18న రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబు రాలు ఉంటాయన్నారు.ఈ వేడుకల్లో ప్రజాప్రతి నిధులు పాల్గొనాలని కోరారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. రుణమాఫీకోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతరఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్లపైన కఠిన చర్యలు ఉంటాయని >>2

## 'కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి'

### ఆరు గ్యారంటీలను అర్హులకు చేరవేయాలి

### ప్రభుత్వ స్కూళ్లు,ఆసుపత్రులను పర్యవేక్షించాలి: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై16:** పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్య మని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రభుత్వ >>7

# అందరికి ఆరోగ్యశ్రీ



మంగళవారం కలెక్టర్ల సమావేశానికి హాజరైన మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి

### రేషన్‌కార్డులతో ఇక లింక్ లేదు..

### ఆగస్టు 15 లోగా ధరణి దరఖాస్తుల పరిష్కారం

### ప్రభుత్వ భూములు, చెరువులకు జియోట్యాగింగ్

### జిల్లా కలెక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై16:** రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రేషన్‌కార్డులకు,ఆరోగ్యశ్రీ కార్డుకు లింక్ పెట్టొద్దని ఆదేశించారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో వైద్య సేవలందించే ఆర్‌ఎంపీ,పిఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికేట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని, అధ్యయనం చేసి అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సిఎం అధికారులకు సూచించారు. రూరల్ ఏరియాలో పనిచేసే డాక్టర్లకు పారితోషికం అందించే ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండాలని, గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆసుత్రుల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సిఎం చెప్పారు. స్థానికంగా స్వచ్ఛంద సంస్థల సహకారం,పరిశ్రమల నుంచి సిఎస్‌ఆర్ నిధులు తీసుకోవాలని, వ్యాపార వాణిజ్య వేత్తల భాగస్వామ్యం తీసుకొని వాటి నిర్వహణ మెరుగు పరిచే విధానాన్ని అవలంభించాలని సూచించారు. అనుభవజ్ఞులైన స్పెషాలిటీ డాక్టర్లను ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతలనుంచి తప్పించి వైద్య సేవలకు వినియోగించుకోవాలని, మిగతా >>2

## సన్న ధాన్యాలకే రూ. 500 బోనస్

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వాలని రైతుల నుండి డిమాండ్ వస్తున్నా వ్యవసాయ శాఖ వాటిని పరిగణలోకి తీసుకోలేదు. కేవలం సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ క్రమంలో తెలంగాణలో రైతులు సాగు చేస్తున్న వరి రకాల్లో సన్నాలుగా గుర్తించేందుకు కమిటీ సిఫార్సు చేసింది. ఈ వరి రకాలను సన్నాలుగా గుర్తించే ప్రక్రియను రూపొం దించి నోటిఫికేషన్ విడుదలకు ప్రతిపాదనలు సూచించింది. ఇందులో 33రకాల వరి ధాన్యంను సన్నాలుగా గుర్తించింది.

వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన ఫైన్ రకాల్లో సిద్ధి (డబ్ల్యుజిఎల్ 44), కంపాసాగర్ వరి-1 (కెపిఎస్2874), సాంబ మసూరి (బిపిటి 5204), జగిత్యాల-3 (జెజిఎల్ 27356), జగిత్యాల-2 (జెజిఎల్ 28545), వరంగల్ సాంబ (డబ్ల్యుజిఎల్ 14), వరంగల్ సన్నాలు (డబ్ల్యుజిఎల్ 32100), జగిత్యాల మహాసూరి (జెజిఎల్ 11470), పొలాస ప్రభ (జెజిఎల్ 384), కృష్ణ (ఆర్ఎన్నార్ 2458), మానేరుసోనా (జెజిఎల్ 3828), తెలంగాణ సోనా (ఆర్ఎన్నార్ 15048), వరంగల్ వరి-1119, కూనారం వరి-2 (కెఎన్ఎం 1638), >>2

## గ్రూప్-2 పరీక్ష నెల వాయిదా!

### టిజిపిఎస్సీతో చర్చిస్తున్న సర్కార్

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 7, 8 తేదిల్లో నిర్వహించాల్సిన గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. డిఎస్సీ పరీక్షల నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయడంపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతున్నట్టు తెలుస్తోంది. డిఎస్సీ పరీక్షలు ముగియగానే వెంటనే గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నందున.. రెండింటికి దరఖాస్తు చేసుకున్న వారు ఎక్కువ మంది ఉండటంతో.. వెంటనే వెంటనే పోటీ పరీక్షలను నిర్వహిస్తే .. ఆ పరీక్షలకి సిద్ధమవుతున్న అభ్య ర్థులు ఆందోళన చెందే అవకాశం ఉంటుందని.. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రకటించిన తేదిల్లో డిఎస్సీ నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో.. గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయడంపై ఆలోచన చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డిఎస్సీ పరీక్షలను నిర్వహించనున్నారు.

ఉపాధ్యాయ పోస్టుల కోసం గత ఏడేళ్లుగా నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. 2017లో 9వేలకిపైగా ఉపాధ్యాయ పోస్టులకి అప్పటి టిఎస్‌పిఎస్సీ ద్వారా నియామకాలను చేపట్టారు. ఆ తరువాత ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదు. సుమారు 7 సంవత్సరాల తరువాత ఇప్పుడు 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డిఎస్సీ పరీక్షలను నిర్వహిస్తున్నారు. కాబట్టి నిరుద్యోగ అభ్యర్థులు గట్టిగానే ప్రిపేర్ అవుతున్నారు. అయితే డిఎస్సీ పరీక్షలు ఈనెల 18 నుంచి ఆగస్టు >>2



## జైలులో కవితకు అస్వస్థత

### ఆసుపత్రికి తరలింపు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి నాలుగు నెలలుగా తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత మంగళ వారం నాడు అస్వస్థతకు లోనయ్యారు. కవిత రెండురోజులుగా జ్వరం రావడంతో >>2

# భద్రాద్రికి వరద ముప్పు

### 13.8 అడుగుల వద్ద గోదావరి

### నిలిచిన పాపికొండల విహారం

### ఏజెన్సీకి తుఫాన్ ఎఫెక్ట్



మంగళవారం భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం నిలకడగా ఉంది. గత రెండు రోజులుగా గోదావరి పెరుగుతూ .. తగ్గుతూ దోబూచులాడుతుంది. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి 13.8 అడుగుల వద్ద నిలకడగా ఉంది. ఈ నెల 12వ తేదీన 14.5 అడుగుల వరకు చేరి గోదావరి పెరిగే అవకాశం కనిపించినప్పటికి అనంతరం తగ్గుముఖం పట్టింది. గత రెండు వారాలుగా ఏజెన్సీలో వర్షాలు బాగానే కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి.

చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటోంది. దీంతో నీటిమట్టం పెరుగుతోంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని ప్రాజెక్టులోకి కూడా వరద నీరు పెరిగింది. ఇదిలా ఉండగావరదలు పెరుగుతున్న నేపథ్యంలో >>2



మంగళవారం స్పీకర్‌కు విజ్ఞాపనపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ తదితరులు

## ఆ 10మందిపై చర్యలు తీసుకోండి

### స్పీకర్‌ను కోరిన బిఆర్ఎస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై16:** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం పార్టీ ఫిరాయింపుల అంశంలో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఉందని, ఇదే విషయాన్ని స్పీకర్‌కు గుర్తు చేశామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని,పలు నియోజకవర్గాల్లో ప్రోటో >>7

## భారత్ ఆర్థికవృద్ధి 7 % ఐఎంఎఫ్ అంచనా



**న్యూఢిల్లీ,జులై 16:** అంతర్జాయతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)భారత్ ఆర్థికవృద్ధిని 2024-25 ఆర్థికసంవత్సరానికిగాను ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసింది. అదేవిధంగా 2025-26 ఆర్థికసంవత్సరానికిగాను 6.5శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై నివేదిక విడుదలచేసిన ఐఎంఎఫ్ అంతకుముందు 6.8శాతం మాత్రమే వృద్ధిసాధిస్తుందని వెల్లడించిన అంచనాలను సవరించి ఏడుశాతం వరకూ పెరుగుతుందని తెలిపింది. ప్రైవేటురంగంలో వినియోగం పెరుగుతుండటం అందులోనే గ్రామీణుల్లో వ్యయసామర్థ్యం పెరగడంవల్లనే ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని వెల్లడించింది. ఏప్రిల్‌లో ఐఎంఎఫ్ భారత జిడిపి వృద్ధిని కూడా 6.5 శాతం నుంచి 6.8శాతంగా ఉంటుందని ఐఎంఎఫ్ తెలిపింది.2024 ఆర్థికసంవత్సరంలో జిడిపి 8.2శాతానికి పెరిగిందని, 2023లో నమోదయిన ఏడుశాతం కంటే గణనీయంగా వృద్ధి నమోదు చేసినట్లు విశ్లేషించింది. నాలుగోత్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదుచేస్తుదన్న ఎన్ఎస్ఒ అంచనాలను సైతం అధిగమించి 8.2 శాతం నమోదుచేసిందని ఐఎంఎఫ్ వివరించింది. రిజర్వుబ్యాంకు ఆర్థికవృద్ధి >>2

# 'కాళేశ్వరం'లో అన్నీ వక్రీకరణలే!

### తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదనడం అసత్య వాదన

### ప్రాజెక్టు డిజైన్‌కు సిడబ్ల్యుసి అనుమతి లేదు


### మహారాష్ట్రతో ఎలాంటి చర్చలు జరగలేదు..

### జస్టిస్ ఘోష్‌కు వివరించిన కేంద్ర జలశక్తిసలహాదారు వెదిర శ్రీరాం



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర జలశక్తి సలహాదారు శ్రీరాం వెదిర

**హైదరాబాద్, జులై 16,ప్రభాతవార్త :** కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) తుమ్మిడిహట్టి వద్ద 75శాతం విశ్వసనీయ జలాలు 165టిఎంసిల లభ్యత ఉందని చెపుతున్నప్పటికి ఆనాటి తెలంగాణ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరించి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పేరుతో స్థల మార్పిడి చేసిందని దీనివల్ల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ. 11917 కోట్లతో నిర్మించిన మౌలికవసతులు నిరుపయోగమైనాయని కేంద్రజలశక్తి సలహాదారు శ్రీరాం వెదిర ఆరోపించారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ముందు శ్రీరాం వెదిర హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరం రీడిజైనింగ్‌లో ఉన్న మతలబు, మేడిగడ్డ కుంగుబాటు, అన్నారం బుంగలు, పంపుహౌజ్‌ల మునకపై ఆయన సవివరంగా వివరించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కారణంగా రూ.80వేల కోట్లకు నిర్మాణ వ్యయం పెరిగింది కానీ ప్రాణహిత చెవెళ్ల ప్రాజెక్టు ఆయకట్టు 18.25లక్షల నుంచి 16.4లక్షలకు కుదించబడిందని శ్రీరాం వెదిర తెలిపారు. వ్యాప్కో సంస్థ నీటి లభ్యత లేదని ఇచ్చిన నివేదిక ప్రామాణికం కాదని ఆయన తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంపుకు ఒప్పుకోకపోవడం వల్లే మేడిగడ్డకు స్థల మార్పిడి వెళ్లామనే వాదన కూడా పూర్తిగా అవాస్తవమని తెలంగాణ ప్రభుత్వం ఆ ప్రభుత్వంతో ఎక్కడ చర్చలు జరపలేదని ఆయన పేర్కొన్నారు. 152మీటర్ల ఎత్తుతో జలాశయం నిర్మిస్తే 85శాతం మహారాష్ట్ర భూభాగం ముంపునకు గురవుతుందని >>2



చత్తీస్‌గఢ్ మాజీ సిఎం భూపేష్ భగేల్ మంగళవారం సిఎం రేవంత్‌ను కలిసిన దృశ్యం

# అందరికి ఆరోగ్యశ్రీ

>> డాక్టర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సిఎం సూచించారు.
పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి మార్చి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిందని, ఇప్పటికే ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించిందని, కొత్తగా 1,15,308 దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వివరించారు. ధరణిలో దరఖాస్తులకు తిరస్కరిస్తే అధికారులు తిరస్కరణకు కారణాన్ని కూడా తప్పకుండా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఆగస్టు 15లోగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని గడువు నిర్ణయించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సిఎం ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64లక్షల మంది సభ్యులున్నారని, కోటి మందిని సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని సిఎం ప్రకటించారు. అయిదేండ్లలో రూ.లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు, చేపట్టే వ్యాపారాలకు తమ వినూత్న ఆలోచనలు కూడా జోడించాలని కలెక్టర్లకు సూచించారు.
ఆర్టీసిలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులు కూడా మహిళా సంఘాలపై ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెర్వులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సిఎం కలెక్టర్లకు అప్రమత్తం చేశారు. అవసరమైతే జియో ట్యాగింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అనుసంధానం చేసి... ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలని సిఎం సూచించారు.

# రేపటిలోగా లక్ష జమ

>> హెచ్చరించారు. రాష్ట్రంలో పంట రుణమాఫీకి కాంగ్రెస్ సర్కార్ మార్గదర్శకాలను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం ఆర్డర్స్(జీవో ఆర్డీ నంబర్ 567) జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేసేందుకు నిశ్చయించుకుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డును కంపల్సరీగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డ్, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా కోపరేటీవ్ బ్యాంకుల నుంచి 2018 డిసెంబర్ 12 నుంచి మంజూరైన రెన్యూవలైనరుణాలకు, 2023 డిసెంబర్ 9వరకు బకాయిలు పంటలోన్స్‌కు, స్వల్ప కాలిక రుణాలకు ఇదివర్తిస్తుందని రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2లక్షలు మాఫీ అవుతాయని రేవంత్ సర్కార్ తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకో నున్నట్లు ప్రకటించడంతో విపక్ష పార్టీల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు నిబంధనలపై ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారు.

**తెలంగాణ రైతన్నకు మీ రేవంతన్న మాట: సిఎం ఎమోషనల్ ట్వీట్**

అన్నం పెట్టే రైతును అప్పుల ఊబి నుంచి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే బృహత్తర సాహసమే రైతు రుణమాఫీ పథకమని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నాడు మన్మోహన్‌సింగ్ సారథ్యంలో దేశ రైతాంగానికి ఘనత కాంగ్రెస్ పార్టీదేనని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పాలనలో తెలంగాణ రైతాంగానికి, కష్టమైనా భారమైనా ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి, ఆగస్టు 15లోపు 2లక్షల రూపాయల రుణమాఫీ అమలు కార్యాచరణలో ఉందన్నారు. తొలిఅడుగు కేబినెట్ ఆమోదం కాగా, మలి అడుగు విధివిధానాలు ఖరారు చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం చేసే ప్రతి నిర్ణయంలో రైతు సంక్షేమ కోణం ఉంటుందని, ఇది రైతన్నకు మీ రేవంతన్న మాట అంటూ సిఎం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మొదటిదఫాలో రూ. 6వేల కోట్లుపైగా: మంత్రి తుమ్మల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై16:** రాష్ట్రంలో పంటరుణాల మాఫీకి సంబంధించి రైతుల ఖాతాల్లో రేపు రూ.6వేల కోట్లకుపైగా జమ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భూమి పాస్‌బుక్‌ఆధారంగానే రుణమాఫీ చేస్తామని, కుటుంబ నిర్ధారణకే రేషన్‌కార్డు ప్రమాణికమని స్పష్టం చేశారు.
అర్హులైతే రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఎమ్మెల్యేలు, ఐఏఎస్‌లు, ఉన్నతాధికారులకు రుణ మాఫీ ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల మంది రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకున్నారని, దాదాపు 30లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు అవసరమని మంత్రి తెలిపారు.
అన్ని షెడ్యూల్డ్, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబర్ 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబర్ 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు రుణమాఫీ వరిస్తుందని, రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2లక్షల మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది.



కేంద్ర బడ్జెట్ రూపకల్పన తుది దశకు వచ్చిన సందర్భంగా హల్వా వేడుకలో పాల్గొంటున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అధికారులు

# 'కాళేశ్వరం'లో అన్నీ వక్రీకరణలే!

>> తెలంగాణ ప్రభుత్వం పేర్కొందని 4312 ఎకరాలు మాత్రం ముంపుకు గురవుతుంది. గతంలో తుంగభద్ర, బాక్రానంగల్, బీయాస్ దామోదర వ్యాలీ గండక్ ఇలా అనే అంతరాష్ట్ర ప్రాజెక్టులో ఇతర రాష్ట్రాలకు చెందిన భూములు ముంపుకు గురవుతాయని పోలవరం రిజర్వాయర్లలో తెలంగాణ భూభాగం ముంపునకు గురి అయిన విషయం కూడా ఆయన గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ సిడబ్ల్యుసి అనుమతి లేదని ఆయన పేర్కొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ కమిటీ కూడా మేడిగడ్డ పియర్ కుంగుబాటుకు ప్లానింగ్, డిజైనింగ్, నాణ్యతా ప్రమాణాలు, ఆపరేషన్ అండ్ మెంటెనెన్స్ లోపాలు ఉన్నాయని ధృవీకరించిందిన ఆయన తెలిపారు. 2019 నుంచి సరైనా రీతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహణ చేయడంలేదని శ్రీరాం వెదిర వివరించారు. అందువల్లే క్రమంగా అది శిథిలమైందని ఆయన తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం ఆయకట్టు కొత్తగా సృష్టించకపోగా బ్యాక్‌వాటర్ కారణంగా మంచి పంటలు పండే సాగుభూమి ముంపుకు గురవుతున్నదని ఆయన జస్టిస్‌ఘోష్‌కు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినట్లు విలేకరులకు వివరించారు. తుమ్మిడిహట్టి వద్ద 152మీటర్ల ఎత్తులో కట్టుకోవడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని 148 మీటర్ల ఎత్తులో నీటి లభ్యత లేదనే పూర్తి అవాస్తవం అని ఆయన వివరించారు. వేల కోట్ల పెట్టుబడి ఖర్చు పెరిగిందని ఆయన తెలిపారు. సుందిళ్ల 65వేల క్యూబిక్‌లకు డిజైన్ చేస్త దానిని 57వేల క్యూబిక్‌లకు నిర్మించారని తెలిపారు. కాంట్రాక్టు ఒప్పొందం నుంచి అనేక లోపాలతో నిధులు దుర్వినియోగం అవకాశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్నారని ఆయన జస్టిస్ ముందు వివరించినట్లు తెలిపారు. మేడిగడ్డ వల్ల ఏటా నిర్వహణ భారం కూడా తడిసి మోపడవుతుందని అన్నారు. ఏటా 11వేల కోట్లు విద్యుత్ వ్యయం అవుతుంది.

# అస్వస్థత

>> ఆమెను వెంటనే చికిత్స కోసం ఢిల్లీలోని దీన్‌దయాళ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీహార్ జైలు అధికారులు ఆమెకు అందుతున్న వైద్య సేవలను చూడసాగారు. కవితను గత మార్చి నెల 15వ తేదీన ఇడి అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం అదేరోజున ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి తీహార్ జైలుకు రిమాండుకు తరలించారు. దీని తరువాత సిబిఐ అధికారులు కూడా ఆమెను అరెస్టు చేయడం విదితమే. కవిత ప్రస్తుతం ఇడితో పాటు సిబిఐ కేసులను ఎదుర్కొంటున్నారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను సిబిఐ ప్రత్యేక కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టు కూడా కొట్టివేసింది. ఈ నేపథ్యంలో బెయిల్ కోసం కవిత తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు.

# జస్టిస్ నరసింహారెడ్డి రాజీనామా

>> చైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. కమిషన్ చైర్మన్‌ను మార్చేందుకు తెలంగాణ సర్కార్ అంగీకరించింది. మధ్యాహ్నం మరోపేరును వెల్లడిస్తామని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ, సిద్దార్థ్ లూథ్రా తెలిపారు. ఈలోపే జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ చైర్మన్‌గా తప్పుకుంటూ లేఖ రాశారు. కొత్త చైర్మన్‌ను నియమించి విచారణ కొనసాగించుకోవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. సోమవారం లోపు నూతన చైర్మన్‌ను నియమిస్తామని ప్రభుత్వం తెలిపింది. తర్వాత కెసిఆర్ దాఖలుచేసిన పిటీషన్‌పై విచారణ ముగిస్తున్నట్లు సిజెఐ ప్రకటించారు. కాగా, సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో హైదరాబాద్‌లో సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్ల సదస్సులోఉన్నారు. సుప్రీంకోర్టు... విద్యుత్‌ఒప్పందాల విచారణ కమిషన్ చైర్మన్ మార్చుకోవాలని ఆదేశించడంతో వెంటనే రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డిని పిలిపించుకుని సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు. మరో చైర్మన్‌ను నియమించే విషయంపై మాట్లాడి అందుబాటులో ఉన్న రిటైర్ జడ్జీలపై ఆరా తీశారు. విద్యుత్ విచారణ కమిషన్‌పై సుప్రీంతీర్పును స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ధర్మాసనం వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టని వ్యాఖ్యానించారు. విచారణపేరిట కెసిఆర్‌ను బద్నాం చేయాలన్న కుట్ర జరుగుతుందని పునరుద్ఘాటించారు. సిజెఐ వ్యాఖ్యలు తమ వాదనకు బలం చేకూరుస్తున్నాయని అన్నారు. మంచి పనులు చేసినా బురదజల్లాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని దుయ్యబట్టారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

## - హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై16:** రేషన్‌కార్డులు ఉన్నవారికే రుణమాఫీ చేయడం సరికాదని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ నేత హరీశ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. కొత్త రేషన్‌కార్డులు జారీ చేయకకపోవడం ప్రభుత్వం తప్పుకాదా అని ప్రశ్నించారు. రుణమాఫీకి రేషన్‌కార్డు కాకుండా పాస్‌బుక్ మాత్రమే ప్రమాణికంగా తీసుకోవాలని సూచించారు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మాఫీ చేశామన్నారు. పిఎం కిసాన్ రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా అందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలతో రైతులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ గతంలో ప్రకటించి నట్లుగానే రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్థిక వృద్ధి 7%

>> కంటే గణనీయంగా వృద్ధినమోదు చేసినట్లు విశ్లేషించింది. నాలుగో త్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదుచేస్తుదన్న ఎన్‌ఎస్‌ఒ అంచనాలను సైతం అధిగమించి 82.శాతం నమోదుచేసిందని ఐఎంఎఫ్ వివరించింది. రిజర్వుబ్యాంకు ఆర్థికవృద్ధి 2025లో 7.2శాతంగా ఉంటుందని వివరించింది.

# రూ. 500 బోనస్

>> వరంగల్ వరి-2 (డబ్ల్యుజిఎల్ 962), రాజేంద్రనగర్ వరి-4 (ఆర్ఎన్నార్ 21278), కూనారం వరి-1 (కెఎన్ఎం 733), జగిత్యాల సన్నాలు (జెజిఎల్ 1798), జగిత్యాల సాంబ (జెజిఎల్ 3844), కరీంనగర్ సాంబా (జెజిఎల్ 3855), అంజన (జెజిఎల్ 11118), నెల్లూరు మహసూరి (ఎన్ఎల్ఆర్ 34449), ప్రత్యమ్న (జెజిఎల్ 17004), సుగంధ సాంబ (ఆర్ఎన్నార్ 2465), శోభిని (ఆర్ఎన్నార్ 2354), సోమనాథ్ (డబ్ల్యుజిఎల్ 347), ఆర్ఎన్నార్ 31479 (పిఆర్స్), హెచ్ఎంటి సోనా, కెపిఎస్ 6251 (పిఆర్స్), జెజిఎల్ 33124 (పిఆర్స్), మారుటేరు సాంబ (ఎంటియు 1224), మారుటేరు మహసూరి (ఎంటియు 1262), ఎంటియు 1271, బిపిటి 5204, ఆర్ఎన్నార్ 15048, హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్‌ల రకాలకు మాత్రమే బోనస్‌ను వర్తింపచేయనుంది.

# భద్రాద్రికి వరద ముప్పు

>> ఎపిలో పాపికొండల విహార యాత్రకు బ్రేక్ పడింది. ఈ నెల 14 నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచిపోయింది. వరదలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ విహార యాత్రను నిలిపివేస్తున్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. దీంతో భద్రాచలం పట్టణంలో పాపికొండలకు సంబంధించి టిక్కెట్ల విక్రయం ఆపేశారు. ఈ నెల 19 నుంచి తుఫాన్ ప్రమాదం పొంచి ఉందని, వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో భద్రాచలం ఏజెన్సీకి వరద ముప్పు పొంచి ఉంది. ప్రతి యేటా జూలై, ఆగస్టు నెలలో వరదలు భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతాన్ని ముంచెత్తుతూ ఉంటాయి. ప్రతి ఏడాది స్థానికులు పడరాని పాట్లు పడుతున్నారు. భద్రాచలం వద్ద నూతన కరకట్ట నిర్మాణం సాగుతున్నప్పటికి ఆ పనులు ఇంకా పూర్తి కాలేదు. పెద్ద వరదలు వస్తే మరొకసారి భద్రాచలం పట్టణం ముంపుకు గురయ్యే అవకాశం లేకపోలేదు. జిల్లా అధికార యంత్రాంగం కరకట్ట స్లూయిస్‌ల పైన దృష్టి సారించాల్సిన అవసరం నెలకొనిఉంది. రెండేండ్ల క్రితంవచ్చిన పెద్ద వరదలు భద్రాచలం పట్టణాన్ని అతలాకుతలం చేసిన విషయం విధితమే. అప్పుడు మోటార్లు సరిగా పనిచేయక స్లూయిస్‌లు లీక్ అయ్యి వరద నీరు పట్టణాన్ని ముంచెత్తింది.
ఈ సారైనా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అయితే కాస్త అయినా వరద నీరు పట్టణంలోకి నిరోదించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం వరద సమీక్షా సమావేశాలు నిర్వహించారు. గత వరద రికార్డులను పరిశీలించినట్లైతే ఆగస్టు నెలలో పెద్ద ఎత్తున వరదలు వచ్చాయి. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి కాపాడేందుకు రూ.1000 కోట్లు ప్రకటించినప్పటికి అవి అమలుకు నోచుకోలేదు. ఎట్టకేలకు కరకట్ట పొడిగింపుకు నిధులు మంజూరు అయ్యి పనులు ప్రారంభం కావడంతో కాస్త అయినా స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# గ్రూప్-2 పరీక్ష నెల వాయిదా!

>> 5 వరకు నిర్వహించనున్నారు. 6వ తేది ఒక రోజు ఖాళీగా ఉండి తిరిగి ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించనున్నారు. రెండు పోటీ పరీక్షలకి మధ్యలో ఒకటే రోజు గ్యాప్ ఉంటుంది. పైగా రెండు పోటీ పరీక్షల సిలబస్ మొత్తంగా వేరు వేరుగాఉంటుంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ పోస్టుకి ఎంత ప్రయారిటీ ఉంటుందో.. గ్రూప్-2 పోస్టుకి ఇంకా ప్రయారిటీ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే డిఎస్సీ పరీక్షల ముగిసిన మరుసటి రోజే గ్రూప్-2 పరీక్షలు ఉన్నందున .. గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయడానికి ఎటువంటి అవకాశాలు ఉన్నాయనే అంశాన్ని పరీక్షలను నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంప్రదించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. పరీక్షలను వాయిదా వేసి మరో తేదిల్లో నిర్వహిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉంటాయనే అంశాలను టిజిపిఎస్సీతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా గ్రూప్-2, గ్రూప్-1 పోస్టుల కోసం ఉపాధ్యా యులు కూడా సిద్ధమవుతుంటారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2కి ఉన్న ప్రాధాన్యత రీత్యా డిఎస్సీ రాసే నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన చెందకుండా ఉండేందుకు టిజిపిఎస్సీతో సంప్రదింపులు జరిపి..పరీక్షలను వాయిదాపై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే డిఎస్సీ పరీక్షలు రేపటి(గురువారం) నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో .. డిఎస్సీ పరీక్షలు ముగిసే లోపుగా ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంటుందనే ఊహాగానాలు వినపడుతున్నాయి. గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేస్తేనే నిరుద్యోగులకి ఉపయోగం ఉంటుందనే అభిప్రాయం ఎక్కువ మంది నిరుద్యోగులతోపాటు సంఘాల్లోనూ వ్యక్తం అవుతోంది.

**783 పోస్టులకి గ్రూప్-2 నోటిఫికేషన్**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టిజిపిఎస్సీ 2022 డిసెంబర్ 29న జారీ చేసింది. 18 విభాగాల్లో మొత్తం 783 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 28/2022ను జారీ చేసింది. గ్రూప్-2 దరఖాస్తులను 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించారు. గ్రూప్-2లో అత్యధికంగా జనరల్ అడ్మినిస్ట్రేషన్‌లోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 165 ఉండగా.. 126 మండల పంచాయత్ ఆఫీసర్ పోస్టులు.. 98 నాయబ్ తహశీల్దార్ పోస్టులుఉన్నాయి. దరఖాస్తు గడువు ముగిసే సరికి 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.9.03
అనూరాధా రా.3.12
వర్జ్యం ఉ.6.23-8.03
దు.ఉ.11.55-12.47
శుభసమయం : ఉ.9.00-9.30,
సా.5.30-6.20
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు. ప్రముఖుల కలయిక.

**వృషభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆప్తుల నుండి అరుదైన ఆహ్వానాలు అందును.

**కర్కాటకం:** ఇంటర్వ్యూలు అందుతాయి. పనుల్లో పురోగతి సాధిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**సింహం:** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**తుల :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు కొత్త అవకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త అవసరం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. తగాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 925759
2nd Prize Rs.7000/- 91022
3rd Prize Rs.3500/-
06152 13775 22125 30153 32261
38396 57896 57956 64308 73066
4th Prize Rs.200/-
0065 0159 1071 1094 1926
3119 3673 4389 5535 8438
5th Prize Rs.100/-
0566 2315 3227 3241 5093
5778 6174 6271 8774 9202
6th Prize Rs.50/-
0080 1866 3326 4888 6946 8567
0424 1912 3411 4998 7010 8597
0466 2091 3416 5020 7076 8732
0504 2160 3440 5347 7223 8794
0713 2227 3636 5435 7335 8872
1122 2238 3643 5459 7399 8898
1165 2453 3702 5500 7443 9102
1259 2539 3958 5647 7636 9127
1283 2654 4039 5744 7639 9183
1354 2693 4222 5747 7642 9361
1457 2694 4238 5770 7725 9569
1494 2941 4447 5996 7798 9751
1553 3148 4465 6032 8076 9912
1563 3195 4477 6281 8361 9920
1629 3199 4580 6500 8390 9991
1767 3209 4644 6833 8513
1807 3272 4761 6849 8540

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 341002
2nd Prize Rs.7000/- 60179
3rd Prize Rs.3500/-
13372 27664 38515 52082 57281
72660 85143 92906 94327 95382
4th Prize Rs.200/-
0843 1918 4071 4126 5031
5819 6441 7276 8725 8887
5th Prize Rs.100/-
0231 0816 1940 3949 6559
7261 8346 8998 9094 9464
6th Prize Rs.50/-
0006 1336 3535 5461 7041 8536
0094 1500 3566 5463 7071 8538
0141 1618 3843 5474 7114 8684
0148 1619 3910 5848 7424 8698
0266 1710 4043 5872 7437 8715
0403 1848 4095 5909 7641 8803
0587 1877 4201 5910 7842 9053
0646 1946 4455 6014 7854 9104
0652 2182 4683 6058 7919 9480
0662 2738 4785 6108 7952 9497
0688 2772 4869 6395 8060 9548
0689 2825 5012 6492 8226 9595
0778 3073 5090 6530 8258 9692
0896 3207 5133 6633 8407 9824
0982 3402 5218 6743 8464 9915
1121 3421 5303 6806 8490
1181 3485 5361 6928 8510

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 215927
2nd Prize Rs.7000/- 38676
3rd Prize Rs.3500/-
15807 20205 41227 45155 47520
52586 60073 64167 67238 90897
4th Prize Rs.200/-
0232 1399 2028 4892 5331
6247 7343 8474 9131 9441
5th Prize Rs.100/-
0099 1022 1619 2656 3414
3644 4161 4179 4354 4906
6th Prize Rs.50/-
0057 1589 3369 6021 7230 8970
0131 1671 3802 6070 7288 8989
0136 1728 3945 6122 7488 9177
0225 1743 3978 6454 7615 9295
0384 1867 4032 6555 7680 9304
0473 1966 4563 6650 7780 9390
0510 2116 4754 6653 7820 9416
0568 2269 4762 6664 7927 9439
0681 2294 4847 6680 7942 9518
0758 2435 5075 6939 8167 9752
0822 2628 5115 7003 8366 9764
0884 2648 5120 7005 8368 9834
0964 2683 5487 7062 8605 9887
1120 2872 5699 7069 8815 9929
1194 2927 5772 7129 8822 9964
1345 2952 5943 7135 8842
1445 3074 6018 7155 8891

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 819325
2nd Prize Rs.7000/- 77548
3rd Prize Rs.3500/-
52492 55669 56926 60226 68267
74758 85672 96106 97769 99842
4th Prize Rs.200/-
0428 2974 3759 4131 5402
5673 5932 6229 7393 8919
5th Prize Rs.100/-
1553 1647 1984 2669 4074
4325 5781 6500 9053 9448
6th Prize Rs.50/-
0001 1524 3246 5368 6974 8637
0066 1607 3386 5497 7086 8702
0145 1730 3423 5631 7238 8708
0186 2007 3471 5694 7370 8769
0207 2038 3666 5823 7398 8961
0338 2075 3699 5883 7399 9101
0674 2216 3805 6024 7489 9446
0692 2456 3990 6044 7513 9479
0805 2639 4263 6092 7592 9562
0817 2785 4264 6240 7643 9657
0983 2885 4306 6246 7736 9819
1015 2920 4394 6439 7767 9828
1059 2924 4470 6483 7861 9836
1110 2987 4698 6569 7995 9850
1209 2989 4972 6647 8437 9955
1424 3148 5276 6778 8545
1441 3189 5321 6914 8561

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 89457
3rd Prize Rs.3500/-
03088 06271 24566 28761 30870
33359 38882 40346 46981 47743
4th Prize Rs.200/-
0838 2542 2765 4067 4902
5673 8529 8770 9366 9978
5th Prize Rs.100/-
0803 2346 4104 5040 6762
7674 7994 8273 8934 9500
6th Prize Rs.50/-
0066 1658 3615 5370 7012 8605
0106 1715 3884 5488 7018 8691
0142 1930 4110 5513 7054 8727
0220 1990 4114 5679 7060 8810
0363 2153 4235 5683 7082 8819
0484 2214 4324 5817 7177 8895
0586 2379 4326 5966 7182 9060
0644 2410 4328 6112 7215 9097
0664 2739 4405 6217 7433 9347
0771 2804 4439 6275 7439 9449
0847 2817 4468 6363 7451 9456
0860 2868 4614 6489 7720 9518
0885 2924 4624 6574 8082 9529
1099 3114 4705 6601 8133 9639
1133 3301 4944 6670 8406 9877
1526 3307 5098 6817 8417
1655 3384 5367 6961 8554

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927143
2nd Prize Rs.7000/- 73848
3rd Prize Rs.3500/-
01394 03851 14042 20360 21370
49244 54994 59197 61632 67922
4th Prize Rs.200/-
0957 1345 4666 5193 6310
7012 8012 8578 9273 9588
5th Prize Rs.100/-
2696 3202 4328 6258 6635
8321 8816 8835 8897 9028
6th Prize Rs.50/-
0200 1937 3958 6082 7848 9046
0492 2173 4012 6246 7942 9070
0596 2209 4044 6265 7953 9143
0615 2268 4357 6303 7980 9148
0674 2595 4395 6447 8043 9195
0769 2634 4417 6687 8136 9267
0970 2952 4440 6735 8357 9283
1005 2991 4568 6774 8474 9450
1075 2997 4786 6800 8490 9578
1083 3117 4789 6874 8524 9593
1271 3233 4844 7272 8567 9700
1508 3268 5231 7449 8670 9793
1524 3308 5313 7526 8776 9802
1582 3553 5699 7545 8798 9856
1663 3623 5726 7567 8898 9970
1733 3922 5824 7753 9004
1797 3950 6055 7821 9029

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 629879
2nd Prize Rs.7000/- 42865
3rd Prize Rs.3500/-
26973 33388 45647 47590 49452
56841 60594 76949 78740 96617
4th Prize Rs.200/-
0317 1834 3179 3530 4387
4426 4465 5907 7713 9564
5th Prize Rs.100/-
0134 2003 2534 4679 6508
6970 7671 8380 9125 9361
6th Prize Rs.50/-
0060 1483 3365 5428 6730 8518
0265 1492 3394 5449 6744 8565
0312 1658 3521 5653 6754 8631
0385 1743 3712 5757 6842 8705
0413 1798 3769 5807 6999 8793
0601 2087 3865 5824 7526 8815
0828 2112 3978 5890 7539 8831
0867 2327 4058 5969 7551 8860
0914 2829 4297 6070 7574 8872
0999 3013 4334 6072 7583 9064
1009 3020 4377 6116 7605 9118
1062 3134 4614 6117 7647 9156
1102 3198 4669 6199 7674 9418
1245 3219 4779 6413 7737 9557
1257 3284 5056 6483 8247 9946
1286 3291 5157 6530 8398
1411 3306 5193 6546 8515

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 234830
2nd Prize Rs.7000/- 75670
3rd Prize Rs.3500/-
12624 30172 31140 34073 44916
50995 54501 61055 81999 90700
4th Prize Rs.200/-
0934 1310 1455 3224 4691
6726 7125 7237 7484 9926
5th Prize Rs.100/-
0085 0582 0920 1608 3852
3919 4679 4769 6127 7510
6th Prize Rs.50/-
0079 1213 2909 4963 6424 8684
0092 1226 3263 5152 6485 8691
0110 1482 3339 5310 6488 8873
0133 1654 3603 5352 7174 8939
0153 1799 4035 5392 7263 9024
0326 1843 4053 5393 7377 9136
0419 1980 4108 5412 7637 9141
0446 2009 4242 5455 7786 9418
0462 2040 4262 5499 8089 9533
0463 2276 4321 5626 8202 9719
0477 2349 4584 5636 8208 9786
0530 2387 4607 5995 8246 9812
0638 2508 4687 6134 8303 9840
0717 2567 4728 6145 8432 9862
0986 2675 4868 6170 8597 9880
1125 2764 4923 6284 8628
1197 2901 4957 6339 8654

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 351625
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16633 27273 27815 49182 49622
49949 62272 73865 84480 95620
4th Prize Rs.200/-
0540 0596 0737 3567 6087
6108 6972 7227 7937 8138
5th Prize Rs.100/-
0909 1468 4207 4440 5781
7489 8832 8924 9752 9906
6th Prize Rs.50/-
0060 1665 2932 4834 6052 7976
0071 1669 2981 4854 6058 8036
0120 1701 3067 4858 6127 8082
0164 1946 3558 4920 6129 8508
0302 1970 3767 5081 6162 8703
0331 1974 3872 5181 6228 8786
0466 2147 3873 5259 6232 8842
0770 2228 4051 5291 6349 8993
0809 2332 4054 5309 6420 9008
0838 2370 4449 5361 6466 9088
0957 2446 4497 5401 6874 9303
1013 2580 4504 5545 7185 9480
1096 2672 4651 5648 7310 9677
1183 2674 4661 5823 7467 9687
1220 2744 4751 5836 7574 9734
1305 2760 4758 5887 7622
1502 2929 4808 5921 7726

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 237478
2nd Prize Rs.7000/- 94179
3rd Prize Rs.3500/-
15601 26611 37735 48491 59438
61354 61864 72351 83548 83866
4th Prize Rs.200/-
1280 2517 2689 3440 5189
5812 6015 6497 7258 7986
5th Prize Rs.100/-
0027 0585 1406 2013 5333
5914 7431 7879 9465 9740
6th Prize Rs.50/-
0058 1759 3504 5772 7697 8522
0096 1770 3763 5841 7716 8572
0225 1898 4315 5859 7864 8698
0244 1981 4330 6044 8021 8700
0718 2037 4348 6416 8140 8818
0889 2040 4513 6473 8219 9108
0923 2194 4559 6500 8295 9281
0947 2291 4597 6778 8317 9333
0982 2379 4787 7035 8359 9344
1016 2385 4830 7062 8413 9626
1035 2574 4996 7111 8450 9761
1176 2616 5037 7188 8462 9806
1219 2860 5071 7290 8472 9812
1331 2870 5267 7425 8476 9850
1658 3094 5355 7470 8487 9969
1673 3253 5658 7540 8489
1745 3399 5701 7671 8519

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:16/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 371685
2nd Prize Rs.1000000/- 224570
3rd Prize Rs.7000/- 31700
4th Prize Rs.3500/-
03708 15928 29744 32636 37435
44229 68290 74033 90575 97476
5th Prize Rs.200/-
0727 0952 2662 3784 6294
6537 7467 8019 8949 9293
6th Prize Rs.100/-
0474 2188 2218 2708 2776
3305 3659 5594 7738 8038
7th Prize Rs.50/-
089 127 274 301 465
510 630 741 826 922
8st Prize Rs.100000/- 371685
9st Prize Rs. 50000/- 71685
10st Prize Rs. 30000/- 1685
11st Prize Rs. 1000/- 685
12st Prize Rs. 100/- 85
13st Prize Rs. 10/- 5

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 743244
2nd Prize Rs.1000000/- 663988
3rd Prize Rs.7000/- 14406
4th Prize Rs.3500/-
05590 14221 22245 23411 31861
33794 44698 88012 95230 96982
5th Prize Rs.200/-
0877 2173 5336 5504 5529
7799 8046 8765 9749 9808
6th Prize Rs.100/-
0038 0451 2486 4723 5434
5622 6946 7149 8080 8408
7th Prize Rs.50/-
060 196 293 347 465
520 634 766 840 900
8st Prize Rs.100000/- 743244
9st Prize Rs. 50000/- 43244
10st Prize Rs. 30000/- 3244
11st Prize Rs. 1000/- 244
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

# మహిళలకు భూ హక్కుల కల్పన కోసం చర్యలు

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** భూమిపై మహిళలకు యాజమాన్య హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. అంతేకాకుండా సాగు భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేష్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీలో మహిళా రైతులకు 50 శాతం రాయితీ ఇచ్చే అంశాన్ని పరిశీలనలో ఉందన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మహిళా కిసాన్ అధికార్ మంచ్ ప్రతినిధులు మంత్రితో భేటీ అయ్యారు. మహిళల సాధికారితకు సంబంధించిన అంశాలపై మంత్రికి వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంబంధిత అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటిని అమలు చేసేలా చూస్తామని హామీఇచ్చారు.త మహిళలను భూ యజమానులుగా మార్చేందుకు అన్ని రకాలుగాను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళల సాధికారిత కోసం ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయంలో 50 శాతం మేర మహిళలకు భాగస్వామ్యం ఉన్నా, వారి చేతిలో 22 శాతం భూములు మాత్రమే ఉన్నాయన్నారు. భూమి కేవలం ఆర్థిక వనరే కాదని, ఆత్మ గౌరవం, హోదా, అధికారం అని చెప్పారు.

# ఎప్ సెట్-2024 వెబ్‌ఆప్షన్లకు నేడు తుదిగడువు

## కౌన్సెలింగ్ కోసం 99,170 మంది దరఖాస్తు..19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్–2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా వెబ్‌ఆప్షన్ల గడువు నేడు ముగియనుంది. అదనపు సీట్ల కేటాయింపు నేపథ్యంలో వెబ్ ఆప్షన్లకు అదనంగా 15 నుంచి 17 వరకు పొడిగించారు. గడువు ముగిసేనాటికి సుమారు 91వేల మందికిపైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్త యినట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసు కోవ డానికి శుక్రవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ నెల 8 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించగా.. ఇప్పటి వరకు 95,383 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

# సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త జడ్జిలు

**న్యూఢిల్లీ, జులై 16 :** దేశసర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టుకు మరో ఇద్దరు కొత్త న్యాయమూర్తులు నియ మితులయ్యారు. జస్టిస్ ఎన్.కోటిశ్వర్‌సింగ్, జస్టిస్ ఆర్. మహదేవన్‌లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ము నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. వీరిద్దరి నియామకానికి సంబంధించి గతంలో సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. వీరి నియామకంపై రాష్ట్రపతి తాజాగా వెలువరించిన ఉత్తర్వులతో సుప్రీం కోర్టులో మొత్తం జడ్జిల సంఖ్య 34కు పెరిగింది. జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌సింగ్ మణిపూర్ నుంచి సుర్వోన్నత న్యాయస్థానం జడ్జిగా నియమితులైన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించారు.



ప్రస్తుతం ఆయన జమ్ము కశ్మీర్, లద్దాక్‌లలో చీఫ్ జస్టిస్‌గా ఉన్నారు. ప్రస్తుతం మద్రాస్ హైకోర్టు తాత్కాలిక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా కొనసాగుతున్న జస్టిస్ మహదేవన్ చెన్నైకి చెందినవారు. మద్రాస్ లా కాలేజీ పూర్వ విద్యార్థి. న్యాయవాదిగా ఆయన 9 వేలకుకు పైగా కేసులకు హాజరయ్యారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున, కేంద్ర ప్రభుత్వం తరఫున మద్రాస్ హైకోర్టులో పలు కేసులు వాదించిన ఆయన..2013లో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా, జస్టిస్ పదోన్నతి పొందారు.

# తెలంగాణపై మోడీ వివక్ష చూపకుండా అభివృద్ధి చేయాలి

## భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ వివక్ష చూపకుండా తెలంగాణ కూడా ఒక గుజరాత్ మాదిరిగా అభివృద్ధి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఎంపిలు ఎంతసేపు కాంగ్రెస్ ప్రభుత్వంను దూషించడమే తప్ప తెలంగాణ ప్రజలకు ఏమీ అభివృద్ధి చేస్తామని చెప్పడంలేదని ఆయన విమర్శించారు.బయ్యారంస్టీల్ ఫ్యాక్టరీ,సైనిక్ స్కూల్ నేషనల్ డిజైన్ సెంటర్,వరంగల్‌కరీంనగర్ స్మార్ట్‌సిటి వంటి అంశాలపై బిజెపి ఎనిమిది మంది ఎంపిలు మాతో కలిసి పార్లమెంట్‌లో పోరాడలని ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికోసం 2019నుంచి 2024 వరకు నీటిపారుదల సమస్యలు పెండిగ్‌లో ఉన్నాయి. సింగరేణిని బిజెపి నిర్వీర్యం చేయాలని చూస్తున్నది, హైదరాబాద్‌లోఐటిఐఆర్ కోసం 49వేల ఎకరాల భూమిని ఇస్తామని త ఎలిపారుఐఐహెట్ పోచంపల్లిలో ఏర్పాటు చేయాలని కోరారు ఐఐఎం కేంద్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదనచెందారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 2390 కోట్లు రావాల్సి ఉండగా అందులో సగం మాత్రమే వచ్చిందని ఆయన ఆరోపించారు. ఆర్ఆర్ఆర్ త్వరగా నిర్మిస్తే పారిశ్రామిక అభివృద్ధితోపాటు నిరుద్యోగులకు ఉపాధి పెరుగుతుందని ఆయన తెలిపారు. భువనగిరి చిట్యాల సంగారెడ్డి వయా షాద్‌నగర్ జాతీయ రహదారిగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతురుణమాఫీపై బురద చల్లడం మానుకోవాలని ఆయన కోరారు.



మంగళవారం ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

# రేపటి నుంచి డిఎస్సీ పరీక్షలు

## సిబిఆర్‌టి విధానంలో పరీక్షల నిర్వహణ

## ఇప్పటికే 2.40 లక్షల మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్

## 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

## 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ–2024 పరీక్షలు రేపటి(గురువారం జులై 18) నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకి సంబంధించిన హాల్‌టికెట్లు పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం వరకు సుమారు 2.40 లక్షల మంది అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ప్రతి రోజు రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ప్రతి సెషన్‌లో 13వేల మంది పరీక్షలను నిర్వ హించనున్నారు. ఒక రోజు రెండు సెషన్‌లలో మొత్తం 26వేల మందికి పరీక్షలను నిర్వహించనున్నారు.

డీఎస్సీ–2024 పరీక్షలను ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్సీ పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహిస్తుం డగా.. ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలను నిర్వహించ నున్నారు. ఈ నెల 18న మొదటి షిఫ్ట్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగు తాయి. 20న ఎస్‌జిటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు.. ఈ నెల 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్, 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ,మరాఠీ పరీక్షలు, ఈ నెల 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. డీఎస్సీ పరీక్షల కోసం 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# డ్రగ్స్ ముఠా కేసులో ఏడు పబ్‌ల యజమాని ధావన్ అరెస్టు

## ఎఫ్ఐఆర్‌లో 18 మంది పేర్లు

## ఎ6గా అమన్‌ప్రీత్ సింగ్

## నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలో పట్టుబడ్డ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా ఉదంతంలో సంచలన విషయాలు వెలుగుచూడసాగాయి. ఈ ఉదం తంలో మొత్తం 18 మందిపై ఎఫ్ఐఆర్ నమోదుకాగా ఇందులో సినీ నటీ రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్ ఎ6గా వున్నాడు. కాగా ఈ కేసులో నిందితు లపై సెక్షన్ 22 (సి), 27 (ఎ), 29 రెడ్‌విత్ 8సి, ఎన్‌డిపిసి యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు ఈ కేసులో అరెస్టయిన నిందితులను రాజేంద్రనగర్ పో లీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచి, చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఇదే కేసులో కొంతకాలంగా పరారీలో వున్న ఏడు పబ్‌ల యజమాని నిఖిల్ ధావన్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)తో పాటు సైబరాబాద్ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో నైజీరియాకు చెందిన ఒనుహువా బ్లెస్సింగ్స్ అలియాస్ జొవాన గోమ్స్ ఊరఫ్ జో అనే మహిళతో పాటు ఇదే దేశానికి చెందిన అజీజ్ నోహెం అదెషోలా, వైజాగ్‌కు చెందిన అల్లం సత్య వెంకట గౌతం, తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నివాసి సానబోయిన వరుణ్ కుమార్, రాజేంద్రనగర్‌లోని బండ్లగూడకు చెందిన మహమ్మద్ మహమూద్ షరీఫ్ పట్టుబడడం తెలిసిందే.

వీరి వద్ద నుంచి 199 గ్రాముల కొకైన్‌తో పాటు సెల్‌ఫోన్లు, పాస్‌పోర్టులు జప్తు చేయడం విదితమే. కాగా ఈ ముఠాలో నైజీరియాకు చెందిన మరో ఇద్దరు బడా నేరగాళ్లు డివైన్ ఎబుకా సుజీ, ఎజియోనిల్ ఫ్రాన్‌క్లీన్ ఉచెన్న ఊరఫ్ కాలేషిలు పారిపోగా వీరి ఆచూకి తెలిపిన వారికి రెండు లక్షల రూపాయల రివార్డును కూడా ప్రకటించారు, వీరిద్దరు భారత్ లోనే అక్రమంగా వున్నట్లు టి.నాబ్ పోలీసులు అనుమానిస్తున్నారు. వీరి కోసం దేశ వ్యాప్తంగా గాలింపు చేబట్టారు. ఈ కేసులో ఎ1గా ఒనుహువా బ్లెస్సింగ్స్ అలియాస్ జొవాన గోమ్స్ ఊరఫ్ జో, ఎ2గా అజీజ్ నోహెం అదెషోలా, ఎ3గా అల్లం సత్య వెంకట గౌతం, ఎ4గా సానబోయిన వరుణ్ కుమార్, ఎ5గా మహమ్మద్ మహమూ ద్ షరీఫ్ వుండగా ఎ6గా టాలీవుడ్ హీరోయిన్ రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్ వున్నాడు. వాస్తవానికి అమన్‌ప్రీత్ సింగ్ డ్రగ్స్ స్మగ్లర్ కాకున్నా వారి నుం చి మాదకద్రవ్యాలను కొని వాడేవాడు. దీంతో అతన్ని కూడా నేరగాళ్ల జాబితాలో చేర్చారు. ఇతనితో పాటు డ్రగ్స్ కొన్న కిషన్ రాథి, అనికేత్, యశ్వంత్, రోహిత్, శ్రీచరణ్, ప్రసాద్, హేమంత్, నిఖిల్, మధు, రఘు, కృష్ణంరాజు, వెంకట్‌లను కూడా నిందితుల జాబితాలో చేర్చారు. వీరిని రిమాండుకు తరలించారు. కాగా ఇదే కేసులో మంగళవారం నాడు కొంతకాలంగా పరారీలో వున్న ఏడు పబ్‌ల యజమాని నిఖిల్ ధావన్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

# త్యాగ నిరతికి,అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీక: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 16:** త్యాగ నిరతికి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని సంస్మరణగా మొహరం జరుపుకుంటారని అని తెలిపారు. తరతరాలుగా తెలంగాణ గ్రామాల్లో హిందూ ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో గంగా జమున తెహజీబ్‌కి గొప్ప నిదర్శనం పీర్ల ఊరేగింపు అని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య సఖ్యతకు,ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందని అన్నారు.

# నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పట్టివేత

## రాజస్థాన్ నుంచి దిగుమతి, పలువురికి నోటీసులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** పార్టీలో లిక్కర్ వినియోగానికి అనుమతి తీసుకుని తెలంగాణ మద్యం కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని వినియోగించడంపై శంషాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు. తీగ లాగితే డొంకంత కదిలిన చందంగా శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ బృందం భారీగా రాజస్థాన్‌కు చెందిన మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. అనిన్యా సంగి ఫామ్ హౌజ్‌లో జరిగే పార్టీలో వినియోగిస్తున్న మద్యాన్ని పరిశీలిస్తే తెలంగాణ మద్యానికి బదులు రాజస్థాన్ నుంచి తీసుకుని వచ్చిన లిక్కర్‌ను వినియోగిస్తున్నట్లు తేలింది. ఈ పార్టీలో 24 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ మద్యాన్ని రాజస్తాన్ నుంచి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. వారిచ్చిన సమాచారంతో రాజస్థాన్ నుంచి వస్తున్న బస్సుల్లో తనిఖీ చేయగా మరో 55 బాటిళ్ల మద్యం పట్టుబడినట్లు కృష్ణప్రియ తెలిపారు. శంషాబాద్ ఎక్సైజ్ పరిధిలో అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని వినియోగించిన మూడు ఫామ్ హౌజ్‌లపై కేసు నమోదు చేయడమే కాకుండా వారిని బ్లాక్ లిస్టులో పెట్టారు. అలాగే, చేవెళ్ల ప్రాంతంలో 185కు పైగా ఫామ్‌హౌజ్‌లు ఫంక్షన్ హాల్స్ ఉన్నాయనీ, వీటిలో ఎన్‌డిపిఎల్‌ను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేశారు. కాగా, ఈమధ్య కాలంలో ఎన్‌డిపిఎల్‌ను పలు ఫంక్షన్లలో వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందనీ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి తెలిపారు. ఎన్‌డిపిఎల్‌ను వినియోగిస్తే సంబంధిత ఫంక్షన్ హాల్ యజమానితోపాటు ఆ ఫంక్షన్ హాల్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడతామని ఈ సందర్భంగా కమలాసన్ రెడ్డి హెచ్చరించారు.

# జిఓ నం.567 రైతులను నమ్మించి గొంతు కోసేలా ఉంది

## కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్,నజులై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఏడు నెలలు కాలయాపన చేసి రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామి విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ జారీ చేసిన జిఓనెంబరు.567 రైతులను నమ్మించి గొంతు కోసే విధంగా ఉందని కిసాన్ మోరాచ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ విషయంలో జారీ చేసిన మార్గదర్శకాల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరించారు. అవి మార్గదర్శకాలు కావని దుర్మార్గ దర్శకాలు అని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్ పేరుతో మీరు రైతులకు ఇచ్చిన హామీలను తుక్కుగూడ బహిరంగసభలో మీ నాయకుడు రాహుల్‌గాంధీ చేసిన వాగ్దానాలు నుంచి పారిపోతున్నారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన జిఓకు మంత్రులు మాట్లాడేదానికి పొందన లేకుండా పోయిందన్నారు. ఆరోగ్య భద్రత కార్డు ప్రామాణికమి జిఓ చెబుతుంటే కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి రేషన్‌కార్డు అని మంత్రులు మాట్లాడుతున్నారు.

2018కి పూర్వం బకాయిలను పరిగణలోకి తీసుకోమని రీ షెడ్యూల్ రుణాలకు రుణమాఫీ వర్తించదని బంగారంతో తీసుకున్న వ్యవసాయ రుణాలకు మాఫీ చేయమని ఇలా అనేక రకాల ఆంక్షలు విధిస్తూ లబ్దిదారులను కదించే కుట్రలు రేవంత్‌సర్కారు చేస్తుందన్నారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒకే దఫాలో రుణమాఫీ చేయాలి

## మల్కాజిగిరి ఎంపి ఈటల

**హైదరాబాద్,నజులై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎటువంటి నిబంధనలు విధించకుండా ఒకేదఫాలో రైతులకు రుణమాఫీ చేయాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రెండు లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. దేశంలో నరేంద్రమోడి నాయకత్వంలో మొట్టమొదటి సారిగా కిసాన్ సనామ్మన్ నిధి అమలు చేస్తున్నారన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటలకు ఎంఎస్‌పి రెట్టింపు అయిందన్నారు. వరదలు, అకాల వర్షాలు, కీటకాలతో అనేక రకాలుగా పంట నష్టం జరుగుతున్నా భరిస్తూ రైతులు వ్యవసాయం చేస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులకు ఎటువంటి నిబంధనలు లేకుండా రూ.2లక్షల రుణామాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డదారులు తొక్కి అధికారంలోకి రావాలనుకుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 66 హామీలు, 420 రకాల పనుల గురించి అమలుకు నోచుకోని హామీలు ఇచ్చిందన్నారు.



మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన బహిరంగ సభల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జునఖర్గే వంటి నాయకులు రైతు పాలన, యువపాలసీ, విద్యార్థి పాలసీ, నిరుద్యోగ, యువత పాలసీ పేరుతో డిక్లరేషన్ ప్రకటించారన్నారు. రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ అమలుకు కాంగ్రెస్ సర్కార్ జారీ చేసిన నియమనిబంధనలే రైతులకు ఉరితాళ్లు అన్నారు. కాంగ్రెస్ సర్కారు నిబంధనల పేరుతో మరోసారి రైతులను వంచిస్తోందన్నారు. రైతు రుణామాఫీకి తెలంగాణ తెల్లరేషన్‌కార్డు అని ముఖ్యమంత్రి చెబుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు తెల్లరేసన్ కార్డులివ్వక పదేళ్ల అవుతుందని మీరే చెప్పారు, మరి రేషన్‌కార్డు లేనివారి పరిస్థితి ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కావాలంటే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎటువంటి నిబంధనలు పెట్టకుండా ఒకేదఫాలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# హుజురాబాద్‌లో ఘోర అగ్నిప్రమాదం

## బుగ్గిపాలైన 35షాపులు.. 50లక్షల ఆస్తినష్టం

## బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే కౌశిక్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున స్థానిక అంబేద్కర్ చౌక్‌కు 200గజాల దూరంలో ఉన్న చిరు వ్యాపారుల దు కాణాల సముదాయానికి సోమ వారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఒక్క సారిగా విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్లనో.. ఇతర ప్రమాదం వ ల్లనో.. ఒక్క సారిగా మంటలు చేలరేగడంతో పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, టైర్ల దుకాణాలు, విద్యుత్ మోటర్ రిపేర్ల దుకాణాలు, రెండు బట్టల దుకాణాలు, చిరుధాన్యాలు అమే ్మ దుకాణాలు 35కు పైగా కాలి బుగ్గిపోయాయి. ఫైరిం జన్ వచ్చే సరికే జరగాల్సి న నష్టం జరిగిపోయింది. ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంఘటన హుజురాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక ప్రాంతంలో దావనంలా వ్యాపించింది. జరిగిన సంఘటనపై మంగళవారం స్థా నిక ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, సిఐ రమేష్, ఆర్డీవో రమేష్, తహసిల్దార్ విజయ్‌కుమార్‌ల ఆధ్వ ర్యంలో విచారణ ప్రారంభించారు. ఉదయం హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాదిక శ్రీనివాస్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండి శ్రీనివాస్‌లు అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంలో నష్టపోయిన బాధితులను హక్కున చేర్చుకుని, వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరుపై అధికారులు న్యాయ విచారణ జరుపుతున్నారని, బాధితులను ఆదుకోవ డానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, నష్టపోయిన షాపుల యాజమాన్యాలకు ఒక్కొక్కరికి తన వంతుగా 10వేల రూ పాయల చొప్పున ఆర్థికంగా సహ కారం అందిస్తానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు. హుజు రాబాద్‌లో జరిగిన చిరు వ్యాపారుల దుకాణాల దగ్ధం సంఘటనలో 50లక్షల ఆస్తినష్టం జరిగినట్లు నష్టపోయిన బాధితులు, అంచనాలు వేస్తున్న అధికార యంత్రాంగం



బాధితులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

# బీమా పాలసీల పేరిట అమాయకులకు టోకరా

## సైబర్‌క్రైం పోలీసులకు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** దేశంలో వున్న బడా బీమా కంపెనీల పేరు చెబుతూ నకిలీ బీమా పాలసీలు అంటగొడుతూ అమాయకులను ముంచుతున్న ఓ నేరగాడిని సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి చెక్‌బుక్‌లతో పాటు సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరా లను సైబర్ క్రైం డిసిపి కవిత మంగళవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన తరుణ్ సచ్‌దేవ (51) ఢిల్లీలో వుంటూ మరికొందరు నేరగాళ్ల తో కలిసి నకిలీ బీమా పాలసీలను తయారు చేస్తూ అమాయకులను ముంచుతున్నారు. ఈ ముఠాలో సత్పాల్ సింగ్‌తో పాటు మరో ఇద్దరు నేరగాళ్లు వున్నారు. వీరం తా ఒక ముఠాగా ఏర్పడి దేశంలో వున్న బడా బీమా కంపెనీల వివరాలను తెలుసుకుని, వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను నకిలీ తయారు చేస్తారు. ఆ తరువాత దేశ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ ఇంజ నీర్లతో పాటు వైద్యులు, ఇతర ప్రముఖుల వివరాలను వెబ్‌సైట్ల నుంచి తీసుకుని అందులో బీమా పాలసీలు అవసరం వున్న వారికి ఒక టికి పదిమార్లు ఫోన్ చేసి వారిచేత బలవంతంగా ఏదో ఒక కంపెనీ పాలసీని అంటగడతారు. ఈ క్రమంలో ఢిల్లీలో ఈ ముఠా నేతృత్వంలో పనిచేసే కాల్ సెంటర్‌లో వుండే ఉద్యోగులు కీలకంగా వ్యవహరిస్తారు. ఈ ముఠా మాయలో పడిన హైదరాబాద్ కు చెందిన విశ్రాంత ఉద్యోగి షబ్నం బక్షీ (72)ను తెలివిగా మోసం చేసి భారతీ అక్కా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరిట 45 లక్షల 78 వేల 760 రూపాయలను ఇచ్చారు. ఈ క్రమంలో నేర గాళ్లు పంజాబ్ నేషనల్ బ్యాంకుకు చెందిన ఖాతాను వాడారు. అయితే నేరగాళ్ల మాటను నమ్మిన బక్షీ ఆ తరువాత తాను మోసపోయిన విషయం తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు రాజస్తాన్‌లో వున్న తరుణ్ సచ్‌దేవను అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు తర లించారు.


తెలంగాణ ప్రభుత్వం

**వికారాబాద్ మునిసిపల్ కౌన్సిల్, వికారాబాద్ జిల్లా**

ఇ-మెయిల్: vikarabadmunicipality@gmail.com, ఫ్యాక్స్: 08416253429, ఫోన్: 08416252128, 18416200079

Lr.No.E1/102/2024 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 16.07.2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై (3 పనులు) భూగర్భ మురికినీటి పారుదల, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నెలకొల్పుట, మరియు CC రోడ్ కొరకు, టెండర్‌లు కోరడమైనది. (వెబ్‌సైట్: tender.telangana.gov.in) టెండర్ యొక్క షెడ్యూల్: 1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 18.07.2024 సా.04.30 గం. 2) బిడ్ దాఖలు ముగింపు తేది: 25.07.2024 సా.04.00 గం. 3) బిడ్ తెరుచు తేది: 25.07.2024 సా.04.01 గం. వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ (వెబ్‌సైట్: tender.telangana.gov.in) సంప్రదించండి. సం/- మునిసిపల్ కమిషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ

DIPR.No.1831-PP/CL/Advt/1/2024-25, తేది: 16.07.2024



**ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, న్యూఢిల్లీ**

Adv.No.ICMR/DIR/01/2024-Pers.

**సైంటిఫిక్ స్థానాలకు నియామక ప్రకటన**

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య పరిశోధనా విభాగం అధీనంలోని స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ, ICMR **యొక్క వివిధ సంస్థలు/కేంద్రాల వద్ద ఈ క్రింద పేర్కొన్న ఆరు డైరెక్టర్‌ల ఖాళీల భర్తీ నిమిత్తం ఆన్‌లైన్ దరఖాస్తు(లు) 5వ ఆగస్టు, 2024 సా.5.30 గం. వరకు ఆహ్వానిస్తోంది.** ప్రత్యక్ష నియామకం క్రింద రెగ్యులర్ ప్రాతిపదికపై ఈ నియామకానికి, ICMR ఉద్యోగులకు సమకూర్చే విధంగా సాధారణ అలెవెన్స్‌లు మరియు లెవెల్-14 యొక్క పే మెట్రిక్స్‌లో (రూ.1,44,200-2,18,200) (7వ CPC స్కేల్) ఇవ్వబడతాయి.

| క్ర.సం. | ఉద్యోగాల పేర్లు | సంస్థలు/కేంద్రాలు |
|---|---|---|
| 1. | డైరెక్టర్ | ICMR- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ట్యుబర్క్యులోసిస్ (NIRT), చెన్నై |
| 2. | డైరెక్టర్ | ICMR- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్స్ (NIRBI), కోల్‌కతా |
| 3. | డైరెక్టర్ | ICMR- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛైల్డ్ హెల్త్ & డెవలప్‌మెంట్ రీసెర్చ్ (NICHDR), న్యూఢిల్లీ |
| 4. | డైరెక్టర్ | ICMR- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ డిజిటల్ హెల్త్ & డేటాసైన్స్ (NIRDHDS), న్యూఢిల్లీ |
| 5. | డైరెక్టర్ | ICMR- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (NIN), హైదరాబాద్ |
| 6. | డైరెక్టర్ | ICMR- రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (RMRC), గోరఖ్‌పూర్ |

సవివర ప్రకటనకు ICMR వెబ్‌సైట్ www.icmr.nic.in లేదా https://recruit.icmr.org.in వద్ద దయచేసి దర్శించండి

సంతకం చేసినవారు
జగ్‌దీష్ రాజేష్
తేది: 19.06.2024 19:54:15
అసిస్టెంట్ డైరెక్టర్-జనరల్ (అడ్మినిస్ట్రేషన్)

CBC 17152/11/0010/2425

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాధరింగ్

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. మంచేదో చెడేదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెరగాలి. సభ్యతా సంస్కారం వృద్ధి చెందాలి. కానీ దురదృష్టవశాత్తు ఇందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. జరిగిన జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళల రక్షణ కొరకు పాలకులెన్ని చట్టాలు చేసినా, మరెన్ని నిబంధనలు విధించినా ఎంతమంది అధికారులను నియమించినా, నేరస్తులపై చర్యలు తీసుకొని కోర్టుల ముందునిలబెట్టి రుజువులు చేసి శిక్షలు విధించినా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు చట్టమన్నా, అది అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకపోవడమే ఒక కారణం కాగా మద్యం మాదకద్రవ్యాలు కూడా మరొక కారణం. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. భార్యను మద్యంమత్తులో మట్టుపెట్టిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముక్కుపచ్చలారని పసికందులను కామంతో కళ్లుమూసుకుపోయి అత్యాచారానికి పాల్పడడం, హత్యచేయడం లాంటి పాశవిక చర్యలకు పాల్పడుతున్నారు. భార్యతోసహా ఇద్దరు పిల్లలను ఉన్నత విద్య అభ్యసించిన ఒక డాక్టరే ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టిన సంఘటన అందరిని కలచివేస్తున్నది. భార్యకు మత్తు ఇంజక్షన్ఇచ్చి ఆ తర్వాత కన్నబిడ్డలను ఇద్దరిని ముక్కు,నోరు మూసి ఊపిరాడకుండా చేసి హత్యచేసి ఆపై అది రోడ్డుప్రమాదంగా చిత్రీకరించేందుకు చేసిన ప్రయత్నం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు సంఘటన జరిగిన నలభై ఎనిమిది రోజుల తర్వాత ఈ దుర్మార్గం వెలుగు చూసింది. మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ ప్రబుద్ధుడు తన సౌఖ్యానికి భార్యాబిడ్డలు అడ్డువస్తున్నారని భావించి ఈ ఘోరానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డాక్టర్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అనస్తీషియ వైద్యుడిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఐదేళ్లలోపు ఉన్న ఇద్దరు ఆడపిల్లలున్నారు. తన ప్రియురాలి కోసం కుటుంబాన్ని మట్టుపెట్టాలని వ్యూహం పన్ని సొంత ఊరికి వెళ్లి తిరిగివస్తూ మార్గమధ్యంలో అధికమోతాదులో భార్యకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి మట్టుపెట్టాడు. ఆ తర్వాత ఇద్దరు పిల్లలకు ముక్కు,నోరు మూసిశ్వాస ఆడకుండా చేసి హత్యచేశాడు. కారును ఒకచెట్టుకు బలంగాగుద్ది యాక్సిడెంట్‌గా నమ్మించాడు. అయితే పిల్లలపై కానీ, భార్య శరీరంపై కానీ ఎలాంటి దెబ్బలు లేకపోవడంతో ఆమె తల్లిదండ్రులకు అనుమానాలు వ్యక్తం చేశారు. దర్యాప్తు అధికారులు పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురుచూశారు. దాదాపు నలభై ఎనిమిది రోజుల తర్వాత మత్తు ఇంజక్షన్ వల్లనే ఆమె మరణించిందని, పిల్లలు ఇద్దరు ఊపిరాడకపోవడం వల్ల అసువులు కోల్పోయారని నివేదిక రావడంతో డాక్టర్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి సంఘటనలు తరచూగా జరుగుతూనే ఉన్నాయి. ఇకహైదరాబాద్ నడిబొడ్డులో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఇంటికి వస్తున్న ఒక మహిళ సామూహిక అత్యాచారానికి గురైంది. బలవంతంగా కారులో ఎక్కించుకొని ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తెల్లవారుజామున వారి నుంచి తప్పించుకొని రోడ్డుపైకి వచ్చి కాపాడండి అంటూ కేకలు వేసింది. సమాచారం అందడంతో బాధితురాలిని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇలా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో ఎంతో కృషి జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఇప్పటికే సమాజంలో లక్షలాదిమంది బాలికలు, మహిళలు, రకరకాల హింసకు గురవుతున్నారు. ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనే. ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఇలాంటి నేరాలకు పాల్పడడం దురదృష్టకరం. కాలేజీల్లో, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేధింపులు అంతకంతకు పెరుగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షీ టీమ్స్ లాంటివి కొంతవరకు ఫలితాలు సాధిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. కొన్ని సందర్భాల్లో వేధింపులు భరించలేక, అటు పెద్దలకు చెప్పుకోలేక ఆత్మహత్యలకుపాల్పడిన సంఘటనలు ఎన్నోఉన్నాయి. గతవారంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రేమోన్మాది ఒకరు ప్రేమించిన యువతి తల్లిదండ్రులను దారుణంగా హతమార్చాడు. ఈ విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు ఈ సంఘటనలు అద్దం పడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఎందరో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో సైతం గుర్తింపు తెస్తున్నారు. తెలుగు రాష్ట్రాల గౌరవ ప్రతిష్టలను ప్రపంచ పటంలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాల మత్తులో తూగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుకుమిట్టాడుతున్నారు. ఆ సంఖ్యే అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. వీటిని నిరోధించడంలో పోలీసుశాఖ విఫలమవుతున్నదనే చెప్పొచ్చు. ఫలితంగా రకరకాల నేరాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేరు.



ఎమర్సన్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



## వ్యవసాయరంగానికి తోడ్పాటు ఇవ్వాలి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముక వంటిది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా ముందుకు సాగుతుంది. దేశజనాభాలో 45శాతం మందికి పైగా ప్రజానీకం నేటికి జీవనోపాధి కోసం వ్యవసాయం పైనే ఆధారపడుతున్నారు. అందుకు భిన్నంగా దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలోకూరుకుపోయింది. ఇందుకోసం దేశంలో రైతు రాజ్యం నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో కృషిజరగాలి. ఇందుకోసం అందుకుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయశాస్త్ర నిపుణులతో సమాలోచనలు చేసి, రైతు ప్రయోజనాలను పరిరక్షించే, వ్యవసాయాన్ని లాభసాటి చేసే నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించాలి. దాన్ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి జిల్లావారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నీటి పారుదల సౌకర్యాలు అందుబాటులోకితేవడం, నిరంతర విద్యుత్‌సరఫరా, ఎరువులు, పురుగు మందులు అందుబాటు ధరలకు లభ్యం కావాలి. కాంట్రీబ్యూటరీ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రమబద్ధీకరణ, గ్రామీణ గిడ్డంగులు, కొన్ని గ్రామాల సమూహంగా శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయడంవంటి చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## భాషపై పట్టు ఉండాలి

**కెజీ టు** పీజీ అనేది ప్రభుత్వాలు నిత్యం చెప్పే ప్రాస పదం. భారతదేశం అంతటా రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే కాన్వెంట్‌లు ఏమీలేవు. తల్లిదండ్రులు తమ పిల్లలు చిన్న వయసులో చక్కని ఇంగ్లీషు శబ్దాలు మాట్లాడాలని, కోరుకుంటారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బదులు ఎల్‌కెజి, యుకెజి వరకు ఐదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో కాన్వెంట్లను ప్రవేశపెట్టడం మంచిది. ఇంటర్మీడియేట్ విద్యను కార్పొరేట్, ప్రైవేట్ రంగాలనుండి కాపాడాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## పొరుగుదేశాలతో మైత్రి అవసరం

**పొరుగు** దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగు దేశాలతోశత్రుత్వంఎందుకు? మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది.

-ఎస్.ప్రకాశ్, సూర్యాపేట జిల్లా

## మీడియాపై విమర్శలు తగవు

**ప్రజాస్వామ్యంలో** నాలుగో స్తంభమైన మీడియాపై అర్థరహిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, మాజీ సలహాదారు జుపూడి ప్రభాకర్ ఆలోచించాలి. విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణల గురించి ప్రస్తావించకుండా దాన్ని టెలికాస్ట్ చేసిన ముగ్గురుమీడియా ప్రతినిధులపై ఏకపక్షంగా విమర్శ చేయడం సమంజసమా. మీడియా చేసే విశ్లేషణల్లో మీ వ్యక్తిత్వానికి నష్టం వాటిల్లితే పరువునష్టం దావా వేయండి లేదంటే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేసి న్యాయపరంగా వెళ్లండి. అంతేకానీ నేనంటో చూపిస్తా పలానా వ్యక్తిని సంవత్సరం కాలం ఎంతగానో వేధించా, నేనూ ఛానెల్ పెడుతా లాంటి మాటలు వాడారు. మీరు ఛానెల్ పెడితే ఆరోపణలు ఉన్న వార్తలు ప్రసారం చేయరా? అర్థరహిత వ్యాఖ్యలు, విమర్శలు చేసేవారిని ఖండిస్తూ వారికి తగిన రీతిలో సమాధానం ఇవ్వాల్సి ఉంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

## మొక్కలను నాటాలి

**వనమహోత్సవ** కార్యక్రమంలో ప్రజలు పౌరులు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి. వర్షాలు సరైనసమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని ఓజోన్ పొరను మనం కాపాడుకోవాలని, దీనికోసం మొక్కలపెంపకం చాలా కీలకమని, కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలా కీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని విద్యార్థులకు ప్రజలకు పౌరులను చైతన్యం చేయాలి. వారిని వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రతి పౌరుడు బాధ్యతగా పచ్చదనాన్నిపెంచాలి. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్‌జిల్లా

## కల్తీ మద్యం

**గత** రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన నాసిరకం మద్యంతో మద్యానికి బానిసలైన పేదవర్గాలవారు ప్రాణాలు పోగొట్టుకోవడం, తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం జరిగింది. అయిదు సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఆ మద్యం నాణ్యతా ప్రమాణాలు పరీక్షించిన దాఖలాలు లేవు. సరఫరాలో, అమ్మకాల్లో పారదర్శకత లేదు. ఆపైన మద్యం వ్యాపారానికి వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చారు. ఈ మద్యం వ్యాపారంలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సంపన్నుల సభలో సామాన్యుల కలలు నెరవేరుతాయా?

**పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

పద్దెనిమిదవ లోక్‌సభకు అధికార విపక్షాల మధ్య నువ్వానేనా అన్నట్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల సమరంలో నేడు దేశ పురోభివృద్ధికి అవరోధంగా మారిన పేదరికం, ధరల పెరుగుదల, నిరుద్యోగ, ఆకలి చావులు, విద్యార్థులు, రైతుల ఆత్మహత్యలు, ఉచిత విద్య, వైద్యం, ప్రైవేటీకరణ కబంధహస్తాల్లో చిక్కి అంతర్థానానికి అత్యంత చేరువవుతున్న ప్రభుత్వ రంగసంస్థ ఉనికి శరవేగంతో కొనసాగుతున్న పర్యావరణ విధ్వంసం, మానవాళికి ఊపిరాడకుండా చేస్తున్న కాలుష్యం, మహిళల హక్కుల, మానవ హక్కుల ఉల్లంఘనలు ప్రశ్నార్థకంగా మారుతున్న పత్రికా స్వేచ్ఛ ఇవేవీ రాజకీయ పార్టీల ఎన్నికల ఎజెండాలో కనపడకపోవడం గమనార్హం. సదరు ప్రాధాన్యతాంశాలను తోసిరాజని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ బొక్కసంపై పెనుభారం మోపే వేల కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన ఉచితాలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం తెలిసినదే. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని రాజకీయ పార్టీలు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడడం, మైనార్టీలు మెజార్టీ ప్రజల మంగళ సూత్రాలను సైతం దోచుకునే ప్రమాదం ముంచుకొస్తుందనీ, వారిసంపదను సైతం మైనార్టీ ప్రజలకే దోచిపెడతారనే ప్రచారం చేయడం బహిరంగ రహస్యమే. మరికొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని రద్దుచేస్తారనీ, రిజర్వేషన్లు ఆగిపోతాయనీ, మైనార్టీలతోపాటు వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకు రాజ్యాంగపరమైన రక్షణ, ఉద్యోగ అవకాశాలు లేకుండాపోతాయంటూ చేసిన ప్రచారం సైతం హోరెత్తింది. అయితే ఎన్నికల నియమావళిననుసరించి ఇలాంటి ఘటనలలో కొన్ని ఎన్నికల నియమాల ఉల్లంఘనల పరిధిలోకి వచ్చినా వాటిని నియంత్రించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత గల ఎన్నికల యంత్రాంగం ఎంత ప్రయత్నించినా ఆశించినస్థాయిలో వాటిని నియంత్రించి ఎన్నికలను సజావుగా నిర్వర్తించిందనే మెప్పును పొందలేకపోవడం బహిరంగ రహస్యమే. భారత ఎన్నికల కమిషన్ డేగ కళ్ల నుండి తప్పించుకుంటూ రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా మద్యం పంపిణీ, నగదు పంపిణీతోపాటు ఇతర విలువైన వస్తువులు పంపిణీ లాంటి రకరకాల ఎన్నికల ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టడం మామూలుగానే కొనసాగిందని ఎన్నికల పరిశీలకులూ బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం. అయినప్పటికీ ప్రజాస్వామ్య ప్రియులైన దేశ ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకుని అన్ని రాజకీయ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తూ ఆశ్చర్యకరమైన తీర్పునివ్వడం గమనార్హం. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ సంస్థ నివేదిక ప్రకారం అధికార, విపక్షమనే తేడా లేకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీల నుండి లోక్‌సభకు ఎన్నికైన వారిలో 93 శాతం మంది కోటీశ్వరులే ఉన్న నేపథ్యంలో సామాన్యుల సభ కాస్త ఆచరణలో సంపన్నుల సభగా మారిందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో చేతిలో పైసా లేకున్నా నిష్కల్మషమైన సేవా దృక్పథంతో ప్రజలసంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలనే ఆలోచన ఉన్న మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలు చట్టసభల్లోకి ప్రవేశించడందాదాపు అసాధ్యమనే సత్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు కరాకండీగా తేల్చి చెప్పినట్లయింది. పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కలిగిన 126ఎస్సీ, ఎస్టీ పార్లమెంట్ నియోజక వర్గాల్లో సైతం పార్టీలకతీతంగా 67శాతంమంది కోటీశ్వరులే గెలవడం, మిగతావారు కూడా లక్షాధికారులే కావడం మన దేశంలో చట్టసభల్లోకి సభ్యులుగా ఎన్నికవ్వడానికి డబ్బులు అవసరం ఎంతుందో చెప్పకనే చెప్తుండడంగమనార్హం. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలననుసరించి తొలి విభాగమైన



శాసనసభల కూర్పు సమగ్రంగా ఉన్నప్పుడే సదరు చట్టసభల్లో ప్రజల ప్రయోజనాల పరిరక్షణతోపాటు వారి సమగ్ర అభివృద్ధికవసరమైన చట్టాల రూపకల్పన జరుగుతుంది. నూట నలభై కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మనదేశంలో సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతున్న ఈ కోటీశ్వరులకు దేశ జనాభాలో సింహభాగంగా కొనసాగుతున్న మధ్యతరగతి, నిరుపేద ప్రజల సమస్యల రుచి ప్రత్యక్ష అనుభవరీత్యా తెలియక పోయినా వారి సమస్యల పరిష్కారం పట్ల ఏ రకమైన ఆసక్తిని ప్రదర్శిస్తారో, అందులో విజయం సాధించడం ద్వారా మెజార్టీ ప్రజల మనస్సులను ఏ మేరకు గెలుచుకుంటారోనంటూ సమాజం ఆతృతగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఐదుసంవత్సరాల కాలం లో అధికార, విపక్ష హోదాలో కొనసాగబోయే సదరు ప్రజాప్రతినిధులే తమపై వచ్చిన నేరారోపణలను పటాపంచలు చేస్తూ నూటనలభై కోట్ల మంది ఈ దేశ ప్రజలను, మరీ ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలనూ, మహిళలనూ అన్నిరకాల హింస నుండి కాపాడి వారు సురక్షితమైన ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన చట్టాల రూపకల్పనతోపాటు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని పౌర సమాజం ఆశిస్తోంది. మనదేశపు అత్యున్నత చట్టసభయైన లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసే అర్హత ప్రామాణికాల ప్రకారం కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, వివక్ష లేకుండా, అక్షరాస్యత, విద్యార్హతలతో నిమిత్తం లేకుండా ధనిక, పేద, బేధంలేకుండా, వయోజనులైన భారతీయులంతా అర్హులే అయినందునే పద్దెనిమిదవ లోక్‌సభకు 93శాతం మంది కోటీశ్వరులే ఎన్నికైనాఎలాంటి భేషజాలు లేకుండా ప్రజాస్వామ్య ప్రియులంతా దానిని స్వాగతించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో చట్టసభల్లో మెజార్టీ ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. మరీముఖ్యంగా బహుళజాతుల సమాహారమైన మనదేశంలో మెజార్టీకులాలకు చెందినవ్యక్తులతోపాటు దేశ జనాభాలో మెజార్టీగాఉంటూ దేశ సంపదను అనుభవించే వీల్లేక మధ్యతరగతి నిరుపేద జీవితాన్ని కొనసాగిస్తున్న ప్రజలకు సదరు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమే. ఎందుకంటే దశాబ్దాలుగా వారు సమకాలీన సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలను చట్టసభల్లో వారి ప్రతినిధులుంటేనే స్వానుభవంతో సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కారం పట్ల తగు చొరవతీసుకునే వీలుంటుందని పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. ఇందుకేవో అద్భుతాలు జరగాల్సిన పనిలేదు. చైతన్యవంతులైన ఓటర్లే ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా తమ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను తమప్రతినిధులుగా చట్టసభలకు పంపాలి. మరోవైపు దాదాపు సగంమంది పార్లమెంటు నేర చరిత్ర కలిగిన వారున్న నేపథ్యంలో అవిసదరు సభ్యులపై చట్టరీత్యానమోదైన ఆరోపణలు మాత్రమే అయినప్పటికీ అత్యున్నత చట్టసభలోకి ఎలాంటి మచ్చలేని సచ్చీలురైన వ్యక్తులు మాత్రమే ప్రవేశించే వెసులుబాటు ఉన్నప్పుడు సదరుచట్టసభనుఆదర్శ సభగామారి నేరరహిత సమాజ నిర్మాణంకోసం త్రికరణశుద్ధిగా కృషి చేయగలుగుతుంది. ఇది సాధ్యం కావాలంటే నేర చరిత్ర కలిగిన అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలి. ఎన్నికల నిర్వహణలో రాజకీయ జోక్యం తగ్గాలంటే గతంలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తిరిగి చేర్చాల్సిన అవసరమెంతైనా ఉంది. అదే విధంగా అవసరమైన ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంద్వారా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల ఫలితాలను ప్రకటించేంతవరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలి. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియన్ ఫోర్త్ ఎస్టేట్‌గా భావించే పత్రికలు, ప్రసార సాధనాలు అనుక్షణం డేగకళ్లతో పర్యవేక్షిస్తూ ప్రతి ఘటనను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచాలి. ఈనేపథ్యంలో పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ●

# దళితులకు భూపంపిణీ మాటల్లోనేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దళితుల జీవన స్థితిగతుల్లో మార్పు తేచ్చేందుకు మెరుగైన జీవనం సాగించేందుకు ప్రవేశపెట్టిన మూడు ఎకరాల భూ పంపిణీ పథకం ఏమైయిందన్నా ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఉపాధి లేక బతుకు బండిలాగుతున్న దళిత వర్గాలకు ఊతమిచ్చేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. భూమిని జాతీయ చేసినప్పుడే నవసమాజం ఆవిష్కరం అవుతుంది. అభివృద్ధి సాధిస్తారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో భాసించిన పాలకులు గమనంలోకి తీసుకున్న దాఖలాలు లేవు. మూడు ఎకరాల భూమి ఇచ్చి విద్యుత్, బోరు బావులు, ఏర్పాటు చేసి నిమ్నవర్గాల ఆత్మగౌరవాన్ని పెంచుతామని ప్రకటించిన పథకం అటకెక్కింది. మూడు ఎకరాల భూ పంపిణీపై ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ వైఖరిని ప్రకటించలేదు. తెలంగాణ 10 జిల్లాలు ప్రస్తుతం 33 జిల్లాల్లో మొత్తం దళితుల జనాభా 80లక్షలపైమాటే. ఎస్సీ జాబితాల్లో 59కులాలుండగా ఇటీవల బుద్ధిస్టులను కూడా జాబితాలో చేర్చడంతో 60కి జాబితా పెరిగింది. మొత్తం రాష్ట్ర జనాభాలో దళితుల జనాభా 23 శాతం. 60 కులాలకు 15 శాతం రిజర్వేషన్లు అమలు అవుతోంది. కొన్ని కులాల వారు అభివృద్ధిలో ఆర్థికప్రగతిలో ఇంకా వెనుకబడిఉన్నారు. గత ప్రభుత్వం సదుద్దేశంతో మూడు ఎకరాల భూపంపిణీకి అంకురార్పణ చేసినప్పటికీ పథకం అమలులో సంకల్పం లోపించిందన్న భావన దళితవర్గాల్లో వ్యక్తం అవుతుంది. 2014 ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టి, ఆగస్టు 15న నాటి ముఖ్యమంత్రి మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. మరో అడుగు ముందుకేసి 2015 మార్చి 17న అసెంబ్లీలో భూమి లేని




దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని గులాబి దళపతి ప్రకటించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వేల242 కుటుంబాలకు 15వేల 571 ఎకరాల భూమిని మాత్రమే పంపిణీ చేసినట్లు గణాంకాలను బట్టితెలుస్తోంది. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో సాగుకు యోగ్యమైన భూమి కొనుగోలు చేసిఇవ్వాలని ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా సగానికి పైగా సాగుకు అనుకూలంగా లేని రప్పలు, రాళ్లు, బీడు భూములు పంపిణీ చేశారు. సాగుకు అనుకూలంగా లేకపోవడం, పంటవేసుకోవడానికి పెట్టుబడి లేకపోవడంతో దళితులకు కేటాయించిన భూమిని సాగుచేసుకోలేని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల భూస్వాములకు చెందినభూమిని పంపిణీ చేయడంతో వివాదాస్పదంగా మారినఘటనలు కూడా లేకపోలేదు. శిఖం, రాళ్లు, రప్పలు ఉన్న భూములు ఇవ్వడంతో సాగుచేయలేమని దళితులు దిగ్భ్రాంతితో మునిగిపోయారు. విభజనతో 10జిల్లాలు కాస్త33జిల్లాలు ఏర్పాటు కావడంతో అమాంతం భూముల ధరలుఅనూహ్యంగా పెరిగినక్రమంలో దళితులకోసం భూములు కొనుగోలు చేయలేమని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ప్రకటించింది. అట్టహాసంగా ప్రారంభించిన దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ అర్థాంతరంగా ఆగిపోయింది. అసైన్డ్ భూములు అన్యాక్రాంతంకాగా, వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం లాకున్నట్లుఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు 1977చట్టం ప్రకారం భూములు అమ్మకంగాని, కొనుగోలు చేయడం గాని చెల్లదు. అయినప్పటికీ అసైన్డ్ భూములకు గతప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు దళిత వర్గాలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం విధాన ప్రకటన చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అభయహస్తం ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. ●

# అంతర్జాతీయ కోర్టు లక్ష్యం నెరవేరుతున్నదా?

రామ కిష్టయ్య సంగనభట్ల

ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది 'అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం' అని కూడా పిలువబడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జులై 17న జరుపుకుంటారు. యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ఆధ్వర్యంలో నవంబరు 1-16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటు చేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్యసమితి సాధారణసభలో గుర్తించారు. రెండోప్రపంచ యుద్ధం తరువాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు, న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి ఫెరెంజ్ ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు. 1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ – ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో 1989లో ఈ ఆలోచనకు రూపకల్పన చేసేందుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించబడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణజరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా, ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతార్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జులై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం రోమ్ శాసనం, 120–7 ఓట్ల



తేడాతో ఆమోదించబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జులై 1,2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు)కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమేవిచారణ జరిపేఅధికారాన్ని కల్పించారు. 18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండింటికి పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్‌లోని హేగ్ నగరంలో గల శాంతిసౌధంలో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన 'న్యాయపరవాదనలు' ఆలకించడం, తీర్పుచెప్పడం. అయితే దీని విచారణలు ఎక్కడైనా జరగవచ్చు. ఆగస్టు 2010నాటికి 113దేశాలు న్యాయస్థానంలో సభ్యదేశాలయ్యాయి. దాదాపుగా అన్ని ఐరోపా, దక్షిణఅమెరికా దేశాలు, ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి, ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరోవ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటిసారి. కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి. ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డార్ఫూర్ (సూడాన్) రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు. (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగిపోయారు. 2007అక్టోబరు 4 నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణకర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం అధికారపరిధికి వెలుపలఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్యదేశాల మద్దతు ఉంది. అమెరికా ఆంక్షలనీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు 'ఐసిసి' మీద కూడా పడడం సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు. ●

# అధ్యక్ష పదవికి ట్రంప్‌ను ఖరారు చేసిన రిపబ్లికన్ పార్టీ

## అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఓహాయో సెనేటర్ జెడివాన్స్ ఎంపిక

**మిల్వాకీ,(అమెరికా), జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరు అధికారికంగా ఖరారు చేసారు. మిల్వాకీలో జరిగిన పార్టీజాతీయ సదస్సులో ప్రతినిధులంతా ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడివాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జెడివాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థికపరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలివెళ్లిపోయారు. వాన్స్ తాతయ్యదగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయంనుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లాజర్నల్ సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన హిల్‌బిల్లీ ఎలెజీ పుస్తకం అత్యధికంగా అమ్ముడుకావడంతోపాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత ఆర్థికరంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలు విమర్శించిన ఆయన చివరకు విధేయుడిగా మారారు.

**వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి:** జెడివాన్స్ సతీమణి తెలుగు మూలాలున్న వ్యక్తి కావడం విశేషం. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. ఉషా చిలుకూరి యేల్ యూనివర్సిటీనుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేసారు. న్యాయసంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేసారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టిపెరిగారు. పటిష్టమైన విద్యానేపథ్యం ఉన్న ఆమె యేల్ యూనివర్సిటీలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్గాను, యేల్ లాజర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్గా పనిచేసారు. నాలుగేళ్లపాటు అదే యూనివర్సిటీలో ఆమె అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్‌వింగ్ లిబరల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేసారు. 2014లో ఆమె డెమ్రొక్రటిక్ పార్టీకార్యకర్తగా నమోదయ్యారు. యేల్ లా స్కూలులోనే ఉషా, జెడివాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకించి హిందూ సాంప్రదాయంలో కూడా పెళ్లిచేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలకపాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలిచారు. హిల్ బిల్లీ ఎలెజీ రచనలో ఆయనకు సాయంగా ఉన్నారు. ఒహాయో సెనేటర్గా పోటీచేస్తున్న సమయంలో ప్రచారంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను ధీటుగా తప్పికొట్టారు. గతనెల ఫాక్స్ అండ్‌ఫ్రెండ్స్‌తో జరిగిన ఇంటర్వ్యూలో భర్త ఉపాధ్యక్ష అభ్యర్థిత్వంపై సందిగ్ధత నెలకొన్నట్లు వెల్లడించారు. 2015నుంచి ఆమె న్యాయసంబంధిత వ్యవస్థలు సంస్థలు, ముంగర్, టోల్స్, ఓస్లాన్‌లో కార్పొరేట్ లిటిగేటర్గా కొనసాగుతున్నారు.



# చెవికి బ్యాండేజ్‌తోనే పార్టీ సదస్సుకు హాజరైన ట్రంప్

## ఘనస్వాగతం పలికిన సభ్యులు

**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ జాతీయ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం లభించింది. రెండో రోజుల క్రితం ట్రంప్ మృత్యువు నుంచి రెప్పపాటులో తప్పించుకున్న సంగతి తెలిసిందే. ప్రాణాపాయం నుంచి బయటపడిన ఆయన ఈ సమావేశంలో పాల్గొన్నారు. అప్పుడు ఆయన చెవికి బ్యాండేజ్‌తో కనిపించారు. సదస్సు జరుగుతోన్న గదిలోని స్క్రీన్‌పై ట్రంప్ కనిపించగానే సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు. ఆయన పేరుతో ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ అనుకూలంగా నినాదాదు చేశారు. ఆయన ఆ గదిలోకి ప్రవేశించగానే 'గాడ్ బ్లెస్ ద యూఎస్ఎ' అని గాయకుడు లీ గ్రీన్‌వుడ్ ఆలపించారు. ఆయన ఆ పాట వింటూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ఆయన తన ఆమోదాన్ని తెలుపుతూ ప్రసంగించనున్నారు. ఇదిలా ఉంటే తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియా సభలో కాల్పుల ఘటన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోవాల్సి వాడినే. ఇదొక చిత్రమైన పరిస్థితి అని వ్యాఖ్యానించారు. చెవిపై రక్తమోడుతూ పిడికిలి బిగించి నినదిస్తున్నట్లున్న తన ఫొటో గురించి ట్రంప్ మాట్లాడుతూ అది ఎన్నడూ చూడని అద్భుతమైన చిత్రమని అన్నారు. ప్రస్తుత తరుణంలో పార్టీ శ్రేణులు, ప్రజలు మరింత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిజమైన అమెరికా పౌరుల స్వభావాన్ని చాటుకునేలా బలంగా, కట్టుబాటుతో ఉండాలని, దుష్టశక్తులది పైచేయి కానివ్వకూడదని అన్నారు. ట్రంప్ ఏ మాత్రం స్థైర్యం కోల్పోలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.



# ట్రంప్ కోసం ప్రతినెలా రూ.376 కోట్లు

## టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భారీ సాయం!



**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు స్పేస్‌ఎక్స్, టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్. ఈ క్రమంలోనే ట్రంప్ కోసం భారీ ఎత్తున నిధులు సమకూర్చేందుకు ఆయన సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతినెలా దాదాపు 45 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు 376 కోట్లు) ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నానని మస్క్ చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. ఈ అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానీ తనవైపు నుంచి ఆర్థిక సహకారం ఉండబోదంటూ గతంలో మస్క్ ప్రకటించారు. అయితే, మనసు మార్చుకున్న టెస్లా అధినేత.. ఇప్పటికే మాజీ అధ్యక్షుడి తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళం అందించారు. అయితే, ఎంత ఇచ్చారన్నది ఇంకా వెల్లడి కాలేదు. తాజాగా ట్రంప్‌పై కాల్పుల ఘటనతో ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించిన మస్క్ ఇప్పుడు మరోసారి విరాళాలు అందించేందుకు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ట్రంప్‌నకు మద్దతుగా ఏర్పాటైన కొత్త సూపర్ పొలిటికల్ యాక్షన్ కమిటీకి (సూపర్ ప్యాక్) జులై మొదలుకొని ప్రతినెలా 45 మిలియన్ డాలర్లు ఇవ్వాలని యోచిస్తున్నట్లు సదరు కథనం పేర్కొంది. అదే నిజమైతే ట్రంప్‌నకు దక్కే అతిపెద్ద విరాళం మస్క్‌దే కానుంది. ఇప్పటివరకు ఈ సూపర్ ప్యాక్‌కు ప్రముఖ బ్యాంకర్ థామస్ మెలాన్ మునిమనవడు అత్యధికంగా 50మిలియన్ డాలర్ల విరాళం అందించారు. అటు మస్క్ స్నేహితులు కూడా నిధులు సమకూరుస్తున్నారు. ఆ వివరాలన్నీ త్వరలోనే వెల్లడికానున్నాయి. గతవారం ప్రచార ర్యాలీలో మాట్లాడుతుండగా ఓ దుండగుడు ట్రంప్‌పై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మాజీ అధ్యక్షుడు ప్రాణాలతో బయటపడగా చెవికి గాయమైంది. ఈ ఘటనపై మస్క్ స్పందిస్తూ.. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా గత ఎన్నికల సమయంలో ట్రంప్ ట్విటర్‌ఖాతాను బ్యాన్ చేయ గా ట్విటల్ (ఎక్స్)ను కొనుగోలు చేసిన వెంటనే ఆ ఖాతాను పునరుద్ధరించడం గమనార్హం.

## సరిహద్దుల్లో 'ఉగ్ర' కలవరం

# నాలుగు నెలల్లో 22 మంది మృతి

**శ్రీనగర్, జులై 16:** జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా కథువా, దోడావంటి సరిహద్దు జిల్లాలు వరుస దాడులతో ఉలిక్కిపడుతున్నాయి. గడిచిన 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. నాలుగు నెలల్లోనే అయిదు భారీ ఉగ్రదాడులు జరగ్గా ఆర్మీ కెప్టెన్‌తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామాన్యులు చనిపోగా 55 మంది గాయపడ్డారు. సరి హద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్‌లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉగ్రదాడులను పరిశీలిస్తే.. ఏప్రిల్ 22న రాజౌరీ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపూర్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపూర్ జిల్లాలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో గ్రామ రక్షక సిబ్బందిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మే 4న పూంఛ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ఒక వాయుసేన సిబ్బంది చనిపోగా, మరో అయిదుగురు గాయపడ్డారు. జూన్ 9న రియాసి జిల్లాలో ఓ పర్యాటక వాహనంపై జరిగిన ఉగ్రదాడుల్లో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. 42 మందికి గాయాలయ్యాయి. జూన్ 11,12 తేదీల్లో కథువా జిల్లా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులతో పాటు ఓ సిఆర్‌పిఎఫ్ జవాన్ చనిపోయారు. అదేరోజు దోడా జిల్లాలో ఉగ్రదాడిలో ముగ్గురు ఉగ్రవా దులు హతమయ్యారు. జులై 7వ తేదీన రాజౌరీ జిల్లాలోని ఓ సెక్యూరిటీ పోస్టుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఓ సైనిక జవాను తీవ్రంగా గాయపడ్డారు. జులై 8న కథువా జిల్లాలో జరిగిన దాడిలో అయిదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. జులై 16న దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వీరిలో ఒక ఉన్నతాధికారి ఉన్నారు.



# మా ఉద్యమం ఆగదు.. ఢిల్లీకి మళ్లీ ర్యాలీ చేపడతాం: బికెయు

**న్యూఢిల్లీ, జులై16:** దేశరాజధాని ఢిల్లీ సరిహద్దులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభూ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించగానే ఢిల్లీకి ర్యాలీ చేపట్టే యోచనలో ఉన్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ నేతలు చెబుతున్నారు. జంతర్‌మంతర్‌లో గానీ, రామ్‌లీలా మైదానంలో గానీ శాంతియుత నిరసనకు దిగుతామన్నారు. ఈ సారి తమను అడ్డుకున్నా, రహదారిపై బారికేట్లు ఏర్పాటు చేసినా హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాలని బికెయు స్పష్టం చేసింది. పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం తో పాటు వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రైతులు గత కొన్నాళ్లుగా నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. ఉద్యమంలో భాగంగా ఫిబ్రవరిలో రైతులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో ఘర్షణ తలెత్తింది. అప్పటి నుంచి హర్యానా సరిహద్దులోనే శిబిరాలను ఏర్పాటు చేసుకుని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణల నేపథ్యంలో శింబు సరిహద్దు వద్ద అధికారులు రోడ్డును మూసివేసి, రాకపోకలు నిలిపివేశారు. దీనిపై విచారణ చేపట్టిన పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రయాణికుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని రహదారిపై ఏర్పాటుచేసిన అడ్డంకుల్ని తొల గించాలని ఆదేశించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం జాతీయ రహదారుల్ని దిగ్బంధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ అడ్డంకుల్ని తొలగిం చడం అనివా ర్యమైంది. ఈ క్రమంలో ఢిల్లీకి మరోసారి ర్యాలీ చేపట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మరోవైపు మార్చిలో ఆందోళనలు నిర్వహించిన సమయంలో అరెస్టయిన నవ్‌దీప్‌సింగ్‌కు సంఘీభావంగా బుధ, గురువారం అంబాలాలో శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ ప్రకటించింది. ఫిబ్రవరిలో రైతులు, భద్రతా బలగాల మధ్య తలెత్తిన ఘర్షణల్లో శుభ్‌కరణ్‌సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకవేళ రైతులు మళ్లీ చలో ఢిల్లీకి పిలుపునిస్తే పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.



## పాకిస్థాన్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి..

# ఎనిమిది మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, జులై 16:** పాక్‌లో బన్నూ కంటోన్మెంట్ పై భారీ ఉగ్ర దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి నేడు పాక్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం మీడియాకు దీని సమాచారం తెలియచేసింది. బన్నూ కంటోన్మెంట్‌పై 10 మంది ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో గోడను కూల్చివేశారు. ఈ క్రమంలో ఎనిమిది మంది సైనికులు మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో పాక్ సైన్యం కూడా ఎదురుదాడి చేయడంతో దాదాపు 10 మంది ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉగ్రదాడి జరిగిన దాదాపు 24 గంటల తర్వాత పాక్ సైన్యం ప్రకటించడం గమనార్హం. దాడి జరిగిన ప్రదేశానికి దగ్గర్లోనే సైన్యానికి చెందిన కీలక సప్లై డిపో ఉంది. తొలుత ఇద్దరు ఆత్మాహుతి దళ సభ్యులు దాడి చేశారని వారి వెనక మరో 8 మంది వచ్చారని అధికారులుచెబుతున్నారు. ఇక్కడ ఉగ్రదాడి పేలుళ్లు 15 కిలోమీటర్ల దూరంలోని డొమెల్ టౌన్‌లోకి స్పష్టంగా వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. కంటోన్మెంట్ ప్రాంతం మొత్తం నల్లటి పొగతో నిండిపోయినట్లు వారు చెబుతున్నారు. బాంబు పేలుళ్ల తీవ్రతకు చుట్టుపక్కల ఇళ్ల గోడలు బీటలు వారినట్లు పేర్కొన్నారు. అఫ్గాన్ సరిహద్దుల్లో పాక్ దళాలు తీవ్రస్థాయిలో ముప్పును ఎదుర్కొంటున్నాయి. మరోవైపు అఫ్గాన్‌లోని తాలిబన్లు డ్యూరాండ్ రేఖను అంగీకరించడం లేదు. ఈ ప్రాంతంలో టిటిపి గ్రూపు చాలా చురుగ్గా ఉంది. ఈ గ్రూప్ అఫ్గానిస్థాన్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలను నిర్వహిస్తోంది. డిసెంబర్ 2023లో డేరా ఇస్మాయిల్ ప్రాంతంలో సైన్యంపై ఉగ్రవాదులు దాడి చేశారు. నాడు మొత్తం 23 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదం గణనీయంగా పెరిగిపోయింది.

# 18న మళ్లీ తెరవనున్న పూరీ 'రత్నభాండార్'



**భువనేశ్వర్, జులై 16:** పూరి జగన్నాథ ఆలయంలోని రత్నభండార్‌ను రానున్న గురువారం మళ్లీ తెరిచేందుకు నిర్ణయించారుర. రత్నభండార్‌లోని లోపలి గదిని తెరవనున్నట్లు జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఎస్జేటిఏ వెల్లడించింది లోపలి గదిలో ఉన్న ఆభరణాలను తాత్కాలిక గదికి తరలించేందుకు గురువారం భాండార్‌ను మళ్లీ తెరుస్తామని ప్రకటించారు. ఆదివారం రత్నభాండార్‌ను 46 ఏళ్ల తర్వాత తెరిచిన సంగతి తెలిసిందే. ఎస్జేటిఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పదే,జస్టిస్ బిష్వంత్ రాత్, పూరి కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వెయిన్‌తోపాటు ఇతర అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 18వ తేదీన ఉదయం 9.51 నిమిషాలనుంచి 12.15 నిమిషాలమధ్య కాలంలో రత్నభాండార్ తాళాలను ఓపెన్ చేస్తామని, అక్కడ ఉన్న విలువైన వస్తువులను తాత్కాలిక రూమ్‌కు తరలిస్తా మని పురావస్తుశాఖ అధికారులు తమకు సహకరిస్తారని ఈ ఈవెంట్‌ను మొత్తం విడియోగ్రఫీ చేస్తామని జస్టిస్ రాథ్ తెలిపారు. ఆభరణాలను నిక్షిప్తంచేసే తాత్కాలిక వేదికవద్ద సిసిటివిలు అమరుస్తామన్నారు. అగ్నిరోణ చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. జులై 18వ తేదీ ఆలయ నిర్వాహకులు విధించే నిబంధనలకు కట్టుబడి భక్తులు ఉండాలనిఎస్జేటిఏ తన అప్పీల్‌లో కోరింది. లోపలి గదిలో బాక్సులు,అ ల్మారాలను బృందం వీక్షించిందని, అయితే బహుదాయాత్ర, సునాబేషా కార్యక్రమాలు న్నందున బంగారు ఆభరణాలనుస్ట్రాంగ్‌రూమ్‌కు తరలించేందుకు నిరాకరించినట్లు జస్టిస్ రాథ్ తెలిపారు. బయట గదిలో ఉన్న విలువైన వస్తువులను చాంగ్‌డా మేకప్ స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. లోపలి గదికి చెందిన తాళం చెవులను ఆర్కియాలజీకి ఇవ్వబోమని నియమావళి ప్రకారమే తాళాలు తీస్తామని ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబంద్ పథే తెలిపారు.

# అధికార బంగ్లాలను ఖాళీ చేయండి

## 200 మందిపైగా మాజీ ఎంపిలకు నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. లోక్‌సభలో సభ్యులు ప్రమాణం సైతం పూర్తయింది. అయితే తాజా ఎంపిలకు అధికారిక బంగ్లాలను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. ఆ క్రమంలో మాజీలుగా మారిన ఎంపిలు.. తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో లుటియన్స్‌లో కేటాయించిన అధికారిక బంగ్లాలు వెంటనే ఖాళీ చేయాలని దాదాపు 200 మందిపైగా మాజీ ఎంపిలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. మరి కొంత మందికి నోటీసులు జారీ చేయాల్సి ఉందని పేర్కొంది. తమకు కేటాయించిన అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సిందేనని మాజీ ఎంపిలకు ఈ సందర్భంగా సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఒకవేళ ఖాళీచేయకుంటే వారిని బలవంతంగానైనా ఖాళీ చేయిస్తామని హెచ్చరించింది. అయిలు అయితే లోక్‌సభ రద్ద యిన నెల రోజులలోపు ఎంపిలంతా తమ కేటా యించిన బంగ్లాలను ఖాళీ చేయాల్సి ఉందని పేర్కొంది. లోక్‌సభలో ఎంపిలతోపాటు కేంద్ర మంత్రులకు సైతం అధికారిక బంగ్లాలు కేటా యించాల్సిన బాధ్యత కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖదేనని స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోపు మాజీ ఎంపిలు, కేంద్రమంత్రులు తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాలని లేకుంటే.. తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. మరోవైపు ఏ కేంద్ర మాజీ మంత్రికి బంగ్లా ఖాళీ చేయాలని తాము నోటీసులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అయితే కేంద్ర మాజీమంత్రి స్మృతిఇరానీ.. అమేధి ఎంపిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. దీంతో ఆమె ఇటీవల తన అధికారిక బంగ్లాను సైతం ఖాళీచేశారని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది.

# చాందిపుర వైరస్‌తో ఆరుగురు చిన్నారులు మృతి

**సబర్‌కాంత(గుజరాత్), జులై 16:** గుజరాత్‌లో అనుమానాస్పద వైరస్ కలకలం రేపుతోంది. దీనివల్ల జులై 10నుంచి ఇప్పటివరకూ ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా వైరస్ సోకిన వారి సంఖ్య 12కు చేరిందని ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్‌పటేల్ వెల్లడించారు. బాధితులు సబర్‌కాంత, ఆరావళి, మహిసాగర్, ఖేడా జిల్లాలకు చెందినవారని మంత్రి తెలిపారు. వారిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు చెందినవారు కూడా ఉన్నారని అందరికీ గుజరాత్‌లోనే చికిత్స అందుతున్నదని చెప్పారు. అనుమానిత చాందీపుర వైరస్ వల్లే ఆరుమరణాలు సంభవించాయని ప్రాతమికంగా తెలుస్తోంది. పూర్తిస్థాయి ధృవీకరణ నిమిత్తం నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, ఫ్లూ, మెదడు వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దోమలు ఇతర కీటకాలద్వారా వ్యాప్తిచెందు తుంది. ఈ వైరస్ అంటువ్యాధికాదని, ఈ వైరస్‌ను అదుపులో ఉంచేందుకు ప్రభావిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 18,646 మందిని పరీక్షించినట్లు మంత్రి వివరించారు.

# దోడా ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం

**దోడా(శ్రీనగర్), జులై 16:** జమ్ముకాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతోజరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారిసహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. దోడా జిల్లాలోని దెసా అటవీప్రాంతంలో ఉగ్రవాదులున్నారనే సమాచారంతో భారత సైన్యం స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్త ఆపరేషన్‌చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రిస్టులు భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరోముగ్గురు జవాన్లు మరణించినట్లు అధికారులు తెలిపారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభం అయిందని, భారీకాల్పులు జరిగాయని ఇండియన్ ఆర్మీ సోషల్ మీడియాలో ప్రకటించింది. 20నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని వెల్లడించింది. గాయపడినవారిలో పలువరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది. వారం రోజుల్లో జమ్మురీ జియన్‌లో ఇది రెండో పెద్ద ఎన్‌కౌంటర్.

## మరాఠా కవి ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

# గొప్పకవి అని గుర్తించిన దొంగ తిరిగి ఇచ్చేసిన వైనం

**ముంబయి, జులై 16:** ప్రముఖ మరాఠా కవి నారాయణ సర్వే ఇంట్లో వస్తువులు వివిధ ఉత్పత్తులు చోరీచేసిన దొంగ చివరకు పశ్చాత్తాపంతో ఆ వస్తువులను ఆ కవి ఇంటికి స్వయంగా తీసుకెళ్లి అప్పగించినట్లు తెలుస్తోంది. పట్టణప్రాంత ఉద్యోగుల సమస్యలను తన పద్యాల్లో చూపించిన ప్రముఖ కవిగా నారాయణ్‌సర్వేకు పేరుంది. అలాంటిప్రముఖ కవి ఇంట్లో తాను దొంగతనం చేసి తప్పుచేసానని ఎంతో మనస్తాపానికి గురయిన ఆ దొంగ ఆ విలువైన వస్తువులన్నింటినీ తిరిగి ఆయన ఇంటికి తీసుకెళ్లి ఇచ్చేసాడు. ఒక లెడ్ టివిమాత్రం రాయ్‌గడ్‌జిల్లాలోని నేరల్‌ప్రాంతంలోఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ దొంగచేసిన మంచిపని ఏంటంటే పోలీసుల సమక్షంలోనే ఆ విలువైన వస్తువులన్నింటినీ ఇచ్చినట్లు తేలింది. 84 ఏళ్ల వయసులో సర్వే 2010 సంవత్సరం ఆగస్టు 16వ తేదీ చనిపోయారు. ముంబయిలోనే జనికనమంచిన ఆయన అర్బన్ వర్కింగ్‌క్లాస్ ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్లు తన పద్యాల్లో చూపించేవారు. సర్వే కుమార్తె సుజాతా, ఆమె భర్త గణేశ్ ఘారేలు ఇపుడూ ఇంట్లో నివసిస్తున్నారు. పదిరోజులపాటు వారు తన కుమారుని వద్దకు విరార్ వెళ్లారు. ఆసమయంలో డోర్ లాక్ ఉండటంతో దొంగ గమనించి ఇంట్లో దొంగనానికి పాల్పడ్డాడు. ఇంట్లో కొన్ని విలువైన వస్తువులతోపాటు ఒక ఎల్ఇడి టివిని కూడా తీసుకుపోయాడు. మరుసటిరోజు మరికొన్ని వస్తువులు తీసుకెళ్లేందుకు వచ్చిన ఆ దొంగ నారయణ్‌సర్వే ఫోటో, కొన్ని స్మృతిచిహ్నాలను గుర్తించాడు. అన్నింటినీ చదివిన దొంగత తాను ఎంతో తప్పుచేసానని భావించి మొత్తం అన్ని వస్తువులను వెనక్కి తెచ్చేసాడు. అంతేకాకుండా ఒక చిన్న నోట్‌ను కూడా గోడపై అంటించాడు. ఒక గొప్ప రచయిత కవి ఇంట్లో దొంగతనంచేసి వాటిని దొంగిలించినందుకు క్షమాపణలు చెపుతున్నట్లు చెప్పాడు. ఆదివారం విరార్ నుంచి వచ్చిన సర్వే కుమార్తె అల్లుడు గోడపై ఉన్న ఆ నోట్ చదివి ఆశ్చర్యపోయారని నేరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివాజీ ధవ్లే చెప్పారు.కవిగా మారేముందు నారాయణ్‌సర్వే ఒక అనాధగా ముంబయి వీధుల్లో పెరిగారు. ఒక ఇంటిపనివాడిగాను, హోటల్‌లో గిన్నెలు శుభ్రం చేసేవాడిగాను, పెంపుడు జాగిలానికి కేర్‌టేకర్గాను పనిచేసారు. అలాగే పాల డెలివరీబాయ్‌గాను,పోర్టర్గా కూడా పనిచేసారు. మరాఠి సాహిత్యంలో సర్వే పట్టణప్రాంతాల్లోని ఉద్యోగుల జీవనసమస్యలపై ఆయన రాసిన పద్యాలు, కవితలు ఎంతోప్రాచుర్యం పొందాయి.



# భద్రతా లోపాలకు ప్రభుత్వానిదే బాధ్యత: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జులై16 :** జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రదాడిపై ప్రతిపక్ష నేత నేత రాహుల్‌గాంధీ ఎక్స్‌వేదికగా స్పందించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం నిలవాలని పిలుపు నిచ్చారు. గత కొన్ని నెలలుగా భారత సైన్యంపై ఉగ్రదాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.'నేడు జమ్మూకశ్మీర్‌లో అమరులైన సైనికులకు నివాళి. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఒక దాని తర్వాత మరొకటి ఉగ్రదాడులు జరగడం ఆందోళనకరం. ఈ వరుసదాడులు అక్కడి పరిస్థితులను తెలియజేస్తున్నాయి. బీజేపీ తప్పుడు రాజకీయాల ఫలితాలను సైనికులు, వారి కుటుం బాలు అనుభవిస్తు న్నాయి. ఈ భద్రతా వైఫల్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. దేశ సైనికులకు హాని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతి రేకంగా నిలబడాలి' అని రాహుల్ తన ట్విటర్ ఖాతాలో పేర్కొన్నారు.



## గాంధీభవన్‌లో బోనాల సంబురాలు

### రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు హాజరు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** బోనాల పండుగతో గాంధీభవన్‌లో మహిళ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆషాఢబోనాల కోసం చేతికి గోరింటాకు పెట్టుకొని రంగురంగుల పట్టుచీరలతో మహిళా కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్రం నలుమూల మంగళవారం గాంధీభవన్‌కు చేరుకొని పవిత్రయుత తయారు చేసుకొని బోనం ఎత్తారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు నాయకత్వంలో కమనీయంగా రమణీయంగా ఆషాఢబోనాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో పొయ్యివెలిగించి బోనం తయారు చేసి గాంధీభవన్ నుంచి భూలక్ష్మీ ఆలయం వరకు డప్పు వాయిద్యాల మధ్య శివసత్తుల పూనకాల మధ్య పోతరాజు కొరడా ఝళిపించడం మధ్య బోనం సమర్పణకు బయలు దేరారు. పడి బియ్యం పోశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అష్టఐశ్వర్యాలతో తులతూగాలని రాబోయే రోజుల్లో మహిళలకు సమ ప్రాతినిధ్యం పాలనలో కల్పించే దిశగా నిర్ణయాలు చేయాలని దేవుడిని వేడుకుంటామని సునీతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, కల్వకుంట్ల సుజాత, భవానిరెడ్డి, ఇందిరారావు, నీలం పద్మ, సరాలక్ష్మి, ఆర్ లక్ష్మీ, జయమ్మ, అనూరాధ, పెంట రజిత, వనిత ఎం.లక్ష్మీ, రజిత పుప్పరెడ్డి సుభాషిని,శైలజ, కృపారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి ప్రజల జీవితాల్లో సకల శుభాలు కలిగించాలి

### దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తొలి ఏకాదశి శుభా కాంక్షలు తెలిపారు. బుధవారం తొలి ఏకాదశితో ప్రారంభమయ్యే ఆధ్యాత్మిక సంరంభం యేడాది పొడవునా సాగుతుందని అన్నారు. ఆషాఢ మాసంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో శరీరంలో కలిగే మార్పులను దృష్టిలో పెట్టుకుని ఈరోజున ఉపవాసం పాటించి భగవంతునికి నివేదన చేయమనే ఆచారం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఉపవాసం ఆరోగ్యాన్ని ఇంద్రియ నిగ్రహాన్ని అలవర్చుతుందని, తొలిఏకాదశి ప్రజల జీవితాల్లో సుఖసంతో షాలు, సకల శుభాలు కలిగించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

**హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీక మొహర్రం**

మొహర్రం ధర్మ పరిరక్షణకు, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ పండుగ హిందూ,ముస్లింలు కలిసి జరుపుకునే పీర్ల పండుగగా శతాబ్దాలుగా ఐక్యతను చాటుతోందన్నారు. ప్రభుత్వం మొహర్రం పండుగ సందర్భంగా బీబీ కా ఆలం సామూహిక ఊరేగింపు కోసం కర్ణాటక ప్రభుత్వంతో కలిసి ఏనుగును రాష్ట్రానికి తరలించిందన్నా రు. మొహర్రం మాసంతో ఆరంభమయ్యే ఇస్లాం నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## మల్లన్న హుండీ లెక్కింపులో చోరీకి యత్నం

**కొమురవెల్లి, జులై 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి హుండీ లెక్కింపు సందర్భంగా బంగారం చోరీ చేసేందుకు యత్నించిన సంఘటన మంగళవారం జరిగింది. ఆలయంలోని 24 హుండీలను తెరిచి లెక్కింపులు జరిపేందుకు ఆలయ ఈ.ఓ.బాలాజీ అన్ని ఏర్పాట్లు చేసి లెక్కింపును ప్రారంభించారు. ఈ సమయంలో 3 మూడున్నర తులాల బంగారు గొలుసు, మరో తులం ఉంగరం లభ్యం కావడం తో వాటిని ఆలయ అధికారులు ట్రేలలో భద్రపరిచారు. అలయ ఇఓ భోజనానికి వెళ్లివచ్చేసరికి బంగారు గొలుసు, ఉంగరం కన్పించలేదు. ఇఓ విద్యుత్ విభాగంలోని ఒ ఉద్యోగిని గట్టిగా మందలించి చదంతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కొమురవెల్లి ఎస్సై రాజగౌడ్ హుండీ లెక్కింపు వద్దకు చేరుకొని అనుమానితులను తనిఖీ చేసినా ఏమి లభించలేదు. చెత్త బుట్టలను పరిశీలించగా బంగారు గొలుసు లభ్యం కాగా ఉంగరం మాత్రం లభించలేదు.



చెత్త డబ్బాల్లో లభించిన బంగారు గొలుసు

## బకాయిలు చెల్లించాలంటూ నిమ్స్‌లో ఆందోళన

### బిల్లులు చెల్లించకపోతే సరఫరా కష్టం: సరఫరాదారులు

**హైదరాబాద్ (పంజాగుట్ట), జులై 16, ప్రభాతవార్త:** ఫార్మా, సర్జికల్ సప్లయి దార్లకు గత ఆరు నెలల నుండి బకాయిలు చెల్లించలేదని మంగళవారం నిమ్స్‌లో ఆందోళనకు దిగినట్టు విశ్వసనీయ సమాచారం. నిమ్స్ ఆసుపత్రికి వివిధ రకాల సంస్థలు, కంపెనీలు మందులను, సర్జికల్ ఐటమ్స్‌ను సరఫరా చేస్తుంటారు. వారు సకాలంలో మందులను సరఫరా చేయాల్సి ఉంటుంది. నిత్యం వందలాది రోగులకు ఇక్కడ శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. రోగుల చికిత్సలకు, సర్జరీలకు వీరు సరఫరా చేసే మందులే మూలాధారం. ప్రతి ఇక్కడ అవసరమే. ఏదిఏమైనా రోగి సకాలంలో కోలుకోవడం కష్టంగా మారు తుంది. కంపెనీలకు నిమ్స్ యాజమాన్యానికి సరైన అవగాహన ఉన్నప్పటికీ ఇవన్నీ సాధ్యమవుతాయి. ఆపరేషన్ల సమయంలో వైద్యులు మందులు ఉంటే వెంటనే వారికి ఉపయోగించి రోగికి చికిత్సలు చేస్తుంటారు. మందులు కానీ, సర్జికల్ ఐటమ్స్ కానీ లేకుంటే శస్త్రచికిత్సలు వాయిదా వేస్తుంటారని అక్కడ పనిచేసే కిందిస్థాయి సిబ్బంది వ్యాఖ్యానించారు. ఆరు నెలల నుండి పేరుకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించాలని లేకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు,

# ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం

## పర్యాటక, సాంస్కృతిక రంగాల్లో పారిశ్రామికవేత్తలకు భాగస్వామ్యం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నలుమూలలా ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సహజ జల వన రులు, నల్లమల అడవులవంటి ప్రకృతి రమణీ యతను ఆస్వాదించే విధంగా అభివృద్ధి చేయ నుంది. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక, అతిథ్య రంగాల అభివృద్ధికి విధివిధా నాలను రూపొందిస్తోంది. ప్రధానంగా బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్‌లు ఎన్నో ఉన్నప్పటికీ మ్యారేజ్ సీజన్‌లో హైదరాబాద్, దాని చుట్టుపక్కల ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు రిసార్టులు కిక్కిరిసి పోతున్నాయి. ఇవన్నీ ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉండటంతో ఈ ఆదాయం అంతా వారికే చెందుతోంది. ప్రతీ వివాహ సీజన్‌లోనూ రూ.కోట్లలో ఆదాయం ప్రైవేటు ఫంక్షన్ హాల్స్, రిసార్ట్ ఓనర్లు, కన్వెన్షన్ సెంటర్ల యజమానులు పొందుతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ నడుం బిగించింది. తెలంగాణ నలుమూలలా ఉన్న పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఇందుకోసం తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీని భాగస్వామిని చేయనుంది. తెలంగాణలో బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్లు, పర్యాటక, సాంస్కృతిక, వారసత్వ, చారిత్రక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయడంలో పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేయడం ద్వారా వివాహాలు, ఫంక్షన్ల సీజన్‌లో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వమే పొందవచ్చని భావిస్తోంది. తెలంగాణలో సముద్ర తీర ప్రాంతం లేనప్పటికీ శ్రీశైలం వయా సోమశిల, నాగార్జునసాగర్ వరకు ఉన్న 160 కి.మీ.ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నదీ తీరాన ఉన్న దట్టమైన అడవులు, వన్య ప్రాణులు, జలపాతాలను వెడ్డింగ్ డెస్టినేషన్లుగా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఆసక్తి కలిగిన దేశ విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలను పర్యాటక శాఖ అధికారులు వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించనున్నారు.

# పదవీవిరమణ పొందే అంగన్‌వాడీ టీచర్లకు రెండు లక్షలు

## సహాయకులకు రూ.1లక్ష చొప్పున రిటైర్‌మెంటు ప్రయోజనాలు

## రెండు, మూడు రోజుల్లో జిఓ: మంత్రి సీతక్క



**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జులై 16, ప్రభాతవార్త :** అంగన్‌వాడి కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ ప్రయోజ నాలను అందజేస్తామన్నారు. ఈమేరకు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. అమ్మ మాట.. అంగన్‌వాడి బాటలో భాగంగా జూబ్లిహిల్స్ నియో జక వర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో జరిగిన కార్యక్ర మంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అంగన్‌వాడి టీచర్లకు రూ. 2లక్షలు,, హెల్పర్లకు రూ.1లక్ష రిటైర్‌మెంటు బెనిఫిట్స్ అందజేస్తామ న్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం రెండు, మూడు రోజుల్లో జీవో విడుదల చేస్తుందని వెల్లడించారు.

రాష్ట్రంలోని అంగన్‌వాడి కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది.అదేవిధంగా రెండేళ్ళకు పైబడిన విద్యార్థినీ విద్యార్థులను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరుతూ ర్యాలి నిర్వహించారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ళ పైబడిన చిన్నారులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అంగన్ వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు. విద్యా ర్థులకు యూనిఫామ్, పౌష్టిక ఆహారం అంది స్తామని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం అందుబాటులో ఉంటుం దని గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిత్యం అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు అంగన్‌వాడి టీచర్ ఆయాల సంరక్షణలో చిన్నారులు క్షేమంగా ఉంటారన్నారు.

# కామన్ పిజి ప్రవేశపరీక్షలకు 88.31 శాతం హాజరు

## 6 నుంచి 16 వరకు కొనసాగిన పరీక్షలు

## కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సు లను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలకి 88.31 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నెల 6 నుంచి 16 వరకు పరీక్షలు జరిగాయి. 45 పీజీ సబ్జెక్టులలో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకు 73,342 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 64,765 మంది పరీక్షలకు హాజర య్యారు.

పరీక్షలకు దరఖాస్తులు చేసిన వారిలో 88.31 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీపీజీఈటీ- 2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వ హిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వాటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎం సీజీ, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, రెండో సెషన్ మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు.. మూడో సెషన్ సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు మూడు సెషన్‌లలో నిర్వహించారు.

# కెసిఆర్ పదేళ్లలో రూ.80వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు

## విద్యుత్ ఒప్పందాల పేరుతో రూ.133 కోట్లు కమీషన్ పొందిన కెటిఆర్, హరీశ్

## గ్రీన్‌ఛాలెంజ్‌లో సంతోష్ భార్య పేరిట నర్సరీల రూపేణా

## కోట్లు దోచుకున్నారు: టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, జులై 16, ప్రభావార్త :** కెసిఆర్ పదేళ్లలో రూ.80వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు సాంకేతిక కారణాలతో విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై కొత్త జడ్జితో విచారణ చేయమన్నదని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం తప్పుచేయనప్పుడు ఎందుకు కలవర పడుతోంది విచారణ కమిషన్ ముందు హాజరు కావొచ్చు కదా అని ప్రశ్నించారు. జడ్జిమెంట్‌ను పూర్తిగా తెలుసుకోండి పింకి తమ్ముళ్ళు సంబర పడకండి అని యాష్కీ సలహా ఇచ్చారు. విద్యుత్ కొనుగోళ్ళలో అవనీతి జరిగిందని నేనే చెప్పాను విద్యుత్ ఒప్పందం పేరిట 133 కోట్ల కమీషన్ కెటిఆర్ హరీష్‌రావులు దండుకున్నారని ఆయన ఆరోపించారు.

ఈ విషయం ఒక వ్యాపారవేత్త నాకు స్వయాన గోవాలో జరిగిన సమావేశంలో తెలిపారని మధుయాష్కీ వివరించారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని జగదీశ్వర్‌రెడ్డి, హరీష్‌రావు అసెంబ్లీలో సవాల్ విసిరి కాలు దువ్వింది నిజంకాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు విచారణ చేపడుతుంటే కోర్టులను అశ్రయించి అడ్డుకట్ట వెయ్యాలన్న విషయంతోనే మీ దుర్నీతీ బయటపడుతుంది అన్నారు. కెసిఆర్ అవినీతిచేయలేదని సుప్రీం కోర్టు ఏమీ చెప్పలేదు. కొత్త జడ్జి వచ్చిన అవినీతి బయటకు తీస్తాడు కెటిఆర్ హరీష్ రావుఅవినీతికి పాల్పడలేదనిఎక్కడ చెప్పలేదు అని అన్నారు. తెలంగాణ రాక ముందు మీ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కెసిఆర్ మాజీ ముఖ్యమంత్రి హోదాలో విచారణ ఆపుమని చెప్పుతున్నాడు అనియాష్కీ అన్నారు. తెలంగాణ బిడ్డలనుంచి మీరుదోచుకుందికక్కించాల్సి నబాధ్యత మా రేవంత్ సర్కార్‌మీద ఉందని ఆయన అన్నారు. గ్రీన్‌చాలెంజ్ పేరుతో హడావిడిచేసిన సంతోష్‌రావు వాళ్ళఅవిడ పేరుతో నర్సరీలు పెట్టి కోట్ల రూపాయల అవినీతి చేశాడని దానిపై కూడా విచారణచేయాలని డిమాండ్ చేశారు. గ్రీనరీ గ్రీనరీ అంటూ కీసరలో దురాక్రమణభూమిలో ఫాం హౌజ్ రహదారి కోసం అడ్డదిడ్డంగా వేల చెట్లను నరికేసిన ఘనత వీరిదని ఆయన అన్నారు.

# బోనాల చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రభస



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సికిందరాబాద్), జులై 16, ప్రభాతవార్త:** అందరు కలిసి మెలిసి జరుపుకునే బోనాల పండగలో ప్రోటోకాల్ సమస్య రాకుండా అందరికి తగిన గౌరవమిస్తామని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో మంగలవారం బోనాల ఉత్సవాల కోసం అమ్మవారి ఆలయాలకు సంబంధించిన చెక్కులను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రా బాద్ నియోజకవర్గంకు చెందిన 205 ఆలయా లకు రూ. కోటీ6లక్షల రూపాయాల విలువచేసే చెక్కులను పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి విశ్వాసాలను గౌరవిస్తూ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**ప్రోటోకాల్ పాటించలేదని..**

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ రబస జరిగింది. చెక్కుల పొంపిణీ కార్యక్రమం జరిగే స్టేజీపై కాంగ్రెస్ నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గం శాశనసభ్యుడు పద్మారావుగౌడ్ ఫొటో లేకపోవడంతో ప్రొటోకాల్ పాటించలేదని బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దీంతో చెక్కుల పంపిణీ కార్యాక్రమం ఉద్రిక్తంగా మారింది. కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ నేతలు పెద్దయెత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ నేతలు ఒకవైపు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు గంట పాటు కార్యక్రమంలో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్తితి నెల కొంది. చిలకలగూడ డివిజన్ ఏసీపీ వి.జయపాల్‌రెడ్డి, చిలకలగూడ సీఐ అనుదీప్‌లతో పాటు చిలకలగూడ డివిజన్‌కు చెందిన అందరు సీఐలు, డీఐలు, ఎస్సైలు, ఇతర సిబ్బంది సరి ద్దచెప్పారు. పరిస్థితి సద్దుమనిగిన తరువాత కార్య క్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, ప్రసన్న లక్ష్మి, నేతలు అదం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వండి

## పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలకు డిజిపి జితేందర్ ఆదేశం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కారానికి పోలీసులు ప్రాధాన్యత ఇవ్వాలని డిజిపి జితేందర్ కోరారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఆయన ఆదేశించారు. డిజిపి కార్యాలయంలో పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలతో మంగళవారం నాడు ఆయన భేటీ అయ్యారు. సిఎంతో జరిగిన సమావేశం తరువాత పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలు నేరుగా డిజిపి కార్యాలయానికి రాగా అక్కడ వారిని ఉద్దేశించి డిజిపి మాట్లాడా రు. ప్రజావాణిలో భాగంగా అందే దరఖాస్తుల్లో జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు అందే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని డిజిపి ఆదేశించారు. పోలీసు శాఖ ను ంచి ప్రజలు ఆశించే పనిని చట్టపరంగా వెంటనే చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. పోలీసు స్టేషన్లకు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, గౌరవంగా మెలగాలని ఆయన కోరారు. జిల్లాల ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లు తప్పకుండా పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, దీనివల్ల అ క్కడ జరుగుతున్న పనితీరును తెలుసుకునే అవకాశం వుంటుందని డిజిపి తెలిపారు. త్వరలోనే తాను కూడా జిల్లాల పర్యటనలకు వస్తానని, తనతో పాటు ఇతర ఉ న్నతాధికారులు కూడా ఆకస్మిక పర్యటనలకు వస్తారని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాలలో వున్న నేరగాళ్లపై నమోదైన హిస్టరీ షీట్లను సమీక్షించాలని, ఆయుధ లై సెన్స్‌ల జారీపై జాగ్రత్తలు వహించాలని డిజిపి ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణలో రాజీపడరాదని, మహిళలు, ఎస్‌సి, ఎస్‌టీలకు సంబంధించిన కేసుల పరిషా ్కరినికి వెంటనే చర్యలు చేబట్టాలని ఆయన కోరారు. సిసి కెమెరాలు పనిచేసేలా చూడాలని డిజిపి కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని. పోలీసు స్టే షన్‌లలో వుండే అధికారుల పనితీరును తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని డిజిపి కోరారు. సిఎం ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో డ్రగ్స్ కట్ట డికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఇందుకోసం పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డిజిపి కోరారు. ఈ సమావేశంలో టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిలా ్య, సిటీ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సిఐడి చీఫ్ శిఖా గోయల్, శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్, అదనపు డిజిపిలు అభిలాష్ బిస్త్, స్టీఫె న్ రవీంద్ర, విజయ్ కుమార్, సైబ రాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు అవినాష్ మొహంతి, సుధీర్‌బాబు, ఐజిలు సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పథకంపై తెలంగాణలో ఎపిఎస్‌ఆర్టీసీ అధికారుల పర్యటన

## పథకం అమలవుతున్న తీరుపై పరిశీలన

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణలో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతోంది. అధికారంలోకి వస్తే ఏపీలోనూ ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు హామీ ఇచ్చారు. ఈమేరకు ఆ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో ఉచిత బస్సు ప్రయాణం అక్కడి అధికారులు ఈ పథకం అమలుపై కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో పర్యటించి పథకం అమలు తీరు తెన్నులు పరిశీలించిన అధికారులు తాజాగా తెలంగాణలోనూ అధ్యయనం చేశారు. టీజీఎస్ఆర్టీసీ అధికారులతో సమావేశమై ప్రధానంగా జీరో టికెట్ విధానంపై రెండు రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్లు సమాచారం.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో 11వ స్థానంలో తెలంగాణ

## నాణ్యమైన విద్యుత్‌లో 100 శాతం మార్కులు

## లక్ష్య సూచికలు విడుదల చేసిన నీతి ఆయోగ్

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** సుస్థిరాభివృద్ధి లక్ష్య సూచి 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో ఎడిషన్‌లో తెలంగాణ రాష్ట్రం 74 మార్కులతో దేశంలనే 11వ స్థానంలో నిలిచింది. 79 మార్కులతో ఉత్తరాఖండ్ తొలి స్థానంలో నిలిచింది. 2020-21లోనూ 69 మార్కులతో రాష్ట్రం 11వ స్థానంలో ఉంది. 2017-18లో 61 మార్కులతో 9వ స్థానంలోను, 2019-20లో 67 మార్కులతో 5వ స్థానంలోను తెలంగాణ మ మెరుగైన ఫలితాల్లో ఉంది. అలాగే నాణ్యమైన విద్యుత్ అందించడంలో మాత్రం రాష్ట్రం 100 శాతం మార్కులు సాధించిది. ఈ మేరకు దీనికి సంబంధించి నీతి ఆయోగ్ లక్ష్య సూచికలను తాజాగా విడుదల చేసింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన పేదరికాన్ని నిర్మూలించడం, ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధిని సాధించడం, వాతావరణ మార్పులపై చర్యలు తదితర వాటిల్లో గణనీయ పురోగతిని సాధించిందని పేర్కొంది. అలాగే లింగ సమానత్వంలో రాష్ట్రం అత్యంత వెనుకబడి ఉంది. జీరో హంగర్, నాణ్యమైన విద్య, వాతావరణ పరిరక్షణ, ఇండస్ట్రీ, ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగల్లోనూ ఎల్లో జోన్‌లో ఉంది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ ఈను అందిస్తున్నా ఈ విషయంలో 90 మార్కులతో 14 స్థానానికే పరిమితమైంది.



ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తులు అందజేస్తున్న అర్జీదారులు

# ప్రజావాణిలో అందిన దరఖాస్తులు 535

## వందకుపైగా రెవెన్యూ సమస్యలే..

**హైదరాబాద్ (బేగంపేట), జులై 16, ప్రభాతవార్త :** గడచిన రెండు రోజులుగా రాష్ట్రంలో వర్షం కురుస్తున్నా తమ సమస్యలు చెప్పుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు జంటనగరాల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అధికారులకు లిఖిత పూర్వకంగా అందజేసేందుకు మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌కు తరలి వచ్చారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 535 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియ జేసారు. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 88, విద్యుత్ శాఖకు సంబంధించి 62, హౌసింగ్‌కు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 176 దరఖా స్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# యువతిపై కండక్టర్ అసభ్య ప్రవర్తన

## ఆరోపణపై విచారణకు ఆదేశించిన టిజిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** ఫరూక్‌నగర్ డిపోనకు చెందిన ఒక కండక్టర్ ప్రయాణ సమయంలో తనతో ప్రవర్తించిన తీరు సరిగా లేదని ఒక యువతి సోషల్ మీడియా ద్వారా టీజీఎస్ఆర్టీసి దృష్టికి తీసుకురావడంతో సంస్థ యాజమాన్యం విచారణకు ఆదేశించింది. మంగళవారం ఈమేరకు ఆ యువతి సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేసింది. దీంతో ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించడం జరిగింది. విచారణ నివేదిక ఆధా రంగా బాధ్యులపై శాఖాపరమైన చర్యలను తీసుకుంటుందని సంస్థ పేర్కొంది. టీజీఎస్ఆర్టీసీ మహిళా భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడటం లేదనీ, ప్రతీరోజూ సగటున 35 లక్షల మందికిపైగా మహిళలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

# రుణమాఫీ పథకం నిబంధనలు సవరించాలి

## ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, జులై 16, ప్రభావార్త :** రైతులకు రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిన జీవో నంబర్ 567లోని నిబంధలను అమలు చేస్తే పెద్ద సంఖ్యలో పేదరైతులకు రుణమాఫీ వర్తించదని.. అత్యధికమంది రైతులకి రుణమాఫీ అమలు జరిగేలా జీవోను సవరించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రుణమాఫీ ప్రధానంగా రేషన్‌కార్డు ఆధారంగా అమలు చేయాలని నిర్ణయిం చారని.. ఉమ్మడి కుటుంబం నుండి విడిపడిన 10 లక్షల కుటుంబాలు ఇప్పటికే రేషన్ కార్డుల కోసం గత 10 సంవత్స రాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు ప్రకటించిన రుణమాఫీకి వారందరూ అర్హులు కాలేరని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్, పాస్‌బుక్, రేషన్ కార్డుల డేటా సమన్వయం మేరకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు.

పాస్‌బుక్‌లేని వారు లక్షల్లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని.. ధరణి లోపాలవల్ల పాస్ బుక్స్ ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇలాంటి నిబంధనల వల్ల చాలా మంది పేదరైతులు రుణమాఫీ నుంచి మినహాయించ బడతారని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, జాయింట్ లయబిలిటీ గ్రూపులు, రైతుమిత్ర, కౌలు గుర్తింపు కార్డు లు ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని నిబంధనల్లో పేర్కొన్నారని అన్నారు. దానివల్ల కౌలు రైతులు, పేదరైతులు నష్ట పోతారని గ్రామీణ ప్రాంతాల్లో సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల్లో ఉన్న మహిళలు తమ రుణాలను వ్యవసాయానికే ఖర్చు చేస్తారని.. ఈ గ్రూపు ల్లో దళిత, గిరిజన, బీసీ రైతులు ఎక్కువగా ఉంటారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా రీషెడ్యూల్డ్ చేసిన రునాలకు మాఫీ వర్తించదని జీవోలో పేర్కొనడం సరైంది కాదని తమ్మినేని మండిపడ్డారు. రెన్యువల్ చేసిన రుణాలు లేదా వసూలు చేసిన రుణాలకు రుణమాఫీ వర్తింప చేయాలని.. రూ. 2 లక్షలకి పైగా రుణం ఉన్నట్టయితే ఆ అప్పు చెల్లిస్తేనే రుణమాఫీ వరిస్తుందని విధించిన నిబంధనలవల్ల మధ్యతరగతి రైతులు నష్టపోతారని వీరభద్రం అన్నారు.

# జిల్లాకో ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం ఉండాలి

## కల్తీ పురుగుమందులు, ఎరువులు, విత్తనాలపై కఠిన చర్యలు

## డీఅడిక్షన్ సెంటర్ కోసం చర్లపల్లి జైలును వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 16:** ఆయా జిల్లాల్లో ఉన్న వనరులు,ప్రాంత పరిస్థితుల ఆదారంగా ప్రతి కలెక్టర్ ఒక్కో ఫ్లాగ్‌షిప్ కార్యక్రమానికి రూపకల్పన చేసి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఆయా కార్యక్రమాలపై కలెక్టర్ల ముద్ర స్పష్టంగా ఉండాలన్నారు. కలెక్టర్లు, ఎస్పీలతో జరిగిన సదస్సులో భోజన విరామం తర్వాత పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి మార్గనిర్దేశనం చేశారు. ఆరు గ్యారంటీల అమలును కలెక్టర్లు,సీరియస్‌గా తీసుకోవాలని,సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జాతీయ రహదారులకు భూ సేకరణలో జాప్యం జరుగుతుండటంతో వ్యయం పెరుగుతుందని, సంక్షేమంతో పాటు అభివృద్ధిపైనా దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా మంత్రులు, ఇన్‌చార్జి మంత్రుల కార్యక్రమాలకు సరైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అటవీ భూముల్లో పండ్ల మొక్కలు నాటడం వల్ల ఓవైపు గిరిజనులకు ఆదాయం,మరోవైపు పచ్చదనం పెంపొందుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గిరిజనులకు ఆదాయం లేకనే పోడు వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, వారికి పట్టాలు ఇచ్చిన భూముల్లో మామిడి,సీతాఫలం,జామ వంటి పండ్ల మొక్కలు నాటిస్తే సీజన్లవారిగా పండ్ల ద్వారా ఆ కుటుంబాలకు ఆదాయం వస్తుందన్నారు. పలు అటవీ ప్రాంతాల్లో ఎకరాల కొద్ది ఖాళీ ఉందని డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేయించాలని సిఎం సూచించారు. అనంతరం అక్కడ భూసార పరీక్షలు చేయించి ఆ నేలల్లో పెరిగే పండ్ల మొక్కలు నాటించాలని ఆదేశించారు. తద్వారా కోతుల సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుందని సిఎం అన్నారు. వికారాబాద్ హవా-టీబీకా దవా అనే నానుడి ఉందని,కానీ ఇప్పుడు వికారాబాద్ అటవీ ప్రాంతం చాలా వరకు ఖాళీగా ఉందన్నారు. అక్కడ గతంలోలా ఔషద మొక్కలు నాటించాలన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడొద్దని పోలీసు అధికారులకు సిఎం రేవంత్ ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ బాధితులతోనే కానీ నేరస్తులతో కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పబ్బులు విషయంలో టైమింగ్ పెట్టొచ్చని,ఆంక్షల పేరుతో రాత్రి వేళల్లో స్ట్రీట్ ఫుడ్ పెట్టుకునేవారిని ఇబ్బంది పెట్టొద్దని హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ కమిషనర్లకు సిఎం సూచించారు. ఐటీ రంగంలో వారు రాత్రి వేళల్లో పని చేయాల్సి ఉంటుందనే విషయం గుర్తించుకోవాలన్నారు. పోలీసులు రహదారులపై కనిపించాలని,పీరియాడికల్ క్రైమ్ రివ్యూ చేయాలని, కమిషనర్లు, ఎస్పీలు మొదలు ఎస్‌హెచ్‌వోల వరకు క్షేత్ర స్థాయి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. గత ఏడాది కన్నా నేరాలు తగ్గాయని పోలీసు అధికారులు వివరించారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను సిఎం రేవంత్ ఆదేశించారు. డ్రగ్స్ కేసుల్లో విదేశీయులు పట్టుబడుతున్నారని, వారు ఏ పని మీద రాష్ట్రానికి వస్తున్నారు. ఏం చేస్తున్నారనే దానిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని డీఅడిక్షన్ సెంటర్‌లో ఉంచాలని, ఇందుకోసం చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైలులో కొంత భాగాన్ని వినియోగించుకోవాలన్నారు.



శివలింగంకు చుట్టుకున్న నాగదేవత

## శివలింగంపై నాగుపాము

**శ్రీశైలంప్రాజెక్టు,జులై16,ప్రభాతవార్త:** ఇల కైలాసంగా పేరొందిన శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో శివుని లింగంపై నాగదేవత ప్రత్యక్ష దర్శనంతో శ్రీశైల మల్లన్న భక్తులు ఆద్యాత్మికతతో మురిసారు. ఈ అరుదైన చిత్రం శ్రీశైలంలో పాతళగంగవెళ్లే రోడ్డు మార్గంలోని వజ్రాల గంగమ్మ ఆలయం వెనుక గల చంద్రలింగేశ్వర స్వామి ఆలయంలో చోటు చేసుకుంది. ఈ ఆలయంలో ప్రతిరోజు భక్తులు పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలోనే భక్తుల ఆలయంలోని స్వామివారి దర్శనంకు వెళ్లినప్పుడు చంద్రలింగానికి చుట్టుకోని నాగదేవత భక్తులకు దర్శనమిచ్చింది. ఈ దృశ్యాన్ని వీక్షించిన భక్తులు మల్లికారు ్జనుని వద్దకు వాసుకి స్వయంగా వచ్చిందని పులకించారు. ఆ పరమ దేవదేవుని చెంతకు వస్తే తమకు ఇంతటి మహాభాగ్యం దక్కడం ఎంతో అదృష్టంగా భక్తులు భావించి తమ చరవాణిల్లో బంధించుకున్నారు. ఈ నేపథ్యంలోనే విడియే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నాగ దేవత చాల రోజుల నుండి ఇలా అదే శివలింగానికి చుట్టుకోని పలుమార్లు భక్తులకు దర్శనం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

# మాటలు, మూటలు, ముఠాలతోనే కాంగ్రెస్ పాలన

## ప్రజాపాలన గాలికి.. కొత్త రేషన్‌కార్డులు జారీ ఎప్పుడు?

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్,నజులై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనను గాలికి వదిలేసి, కేవలం మాటలు, మూటలు, ముఠాలతోనే కాలం వెల్లదీస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, రైతులకు అనేక రకాల హామిలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం వెనకడుగు వేస్తోందన్నారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న మద్యతరహా పరిశ్రమల వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న రూ.3300కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న కూడా రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్యారెంటీ పథకాలను రేషన్‌కార్డు ఉన్న వారికే ఇస్తామని చెప్పడంతో కార్డులు లేని వాళ్లు ఆ పథకాలను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ప్రాజెక్టులో స్కాం, సెక్రటేరియట్ నిర్మాణంలో అత్యధిక వ్యయానికి సంబంధించిన అంశాలపై విచారణ జరపడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడంతోపాటు ప్రజలు పక్షాన బిజెపి పోరాటం చేస్తుందన్నారు

>> ప్రాధాన్యతలతో పాటు ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్లకు సిఎం దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు,తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క,కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సదస్సును ప్రారంభించగా,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల కార్యదర్శులు,అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లా కలెక్టర్లతో ఇది

# 'కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి'

రెండో సమావేశమని, ప్రభుత్వానికి కళ్లు,చెవులు మీరేనని సిఎం గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి వారధులు,సారధులు మీరేనని అన్నారు. ఇటీవలే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమర్థులైన యువ కలెక్టర్లను నియమించామని,రాజకీయ ఒత్తిళ్లు,ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామన్నారు.

ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్లర్‌గా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని సిఎం అన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాలను చివరి లబ్దిదారుల వరకు చేరవేసే కీలక బాధ్యత కలెక్టర్లేదనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం టీచర్లకు ప్రమోషన్లతో పాటు బదిలీలు చేసిందని, కొన్ని చోట్ల టీచర్లు బదిలీపై వెళుతుంటే విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారు. వాళ్లకు అడ్డుపడి కన్నీళ్లు పెట్టుకున్న సంఘటనలు మీడియాలో చూసినట్లు సిఎం చెప్పారు. జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితీరు ఉండాలని అభిప్రాయపడ్డారు. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని, కేవలం ఏసీ గదులకే పరిమితమైతే ఎలాంటి సంతృప్తి ఉండదని అన్నారు. జిల్లా కలెక్టర్లు అందరూ క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాలలు, హస్టళ్లు, ఆసుపత్రుల ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వ ప్రాధాన్యమిస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పేద విద్యార్థిపై ప్రభుత్వం ప్రతి నెలా రూ.85వేలు ఖర్చు పెడుతుందని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంతో పాటు పిల్లల భవిష్యత్తును నిర్దేశించే విద్యా వ్యవస్థను సమర్థంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.

అందుకే ప్రభుత్వ స్కూళ్లు,ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ల అధికారాలు,బాధ్యతల్లో తేడా ఏమీ లేదు. అప్పుడు పది మంది చేసిన పనిని ఇప్పుడు 33 మంది కలెక్టర్లు కలిసి కట్టుగా ఎందుకు చేయలేరు? ఎవరికివారుగా మీ ఆలోచనలు, మీ పనితీరును సమర్థతను చాటుకోవాలి. ఇది ప్రజా ప్రభుత్వం,ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు,కార్యక్రమాలతో ప్రజలకు విశ్వాసం కల్పించే బాధ్యత మీదే' అని సిఎం కలెక్టర్లకు మార్గదర్శన్నం చేశారు.

# సుద్దాల హనుమంతు చరిత్రను నేటితరం తెలుసుకోవాలి

### సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 16, ప్రభాతవార్త:** భూ వికేంద్రీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని, సుద్దాల హనుమంతు పెన్నుగన్ను పట్టి ప్రజలను చైతన్యపరిచారని సిపిఐ పూర్వ




ప్రసంగిస్తున్న సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి

జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్‌వికె, ప్రజానాట్యమండలి, టిపిఎస్‌కె, అరసం, తెలంగాణ సాహితి, సుద్దాల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రజాకవి సుద్దాల హనుమంతు సమగ్ర సాహిత్య-జీవితం' పుస్తకావిష్కరణ సభ తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందా చారి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సురవరం సుధాకర్‌రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటం మహత్తరమైన పోరాటం అని, దీనిపై అనేక వివాదాలు సృష్టించారన్నారు. సుద్దాల హనుమంతు పాటలు రాయడమే కాకుండా స్వయంగా పోరాటంలో పాల్గొన్నారన్నారు. సుద్దాల హనుమంతు లక్షలాది ప్రజలను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారన్నారు.సుద్దాల హనుమంతు లాంటి వారు చరిత్రను నేటి తరం తెలుసుకోవాలన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేటి సాంబశివరావు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు, జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ, ప్రముఖ సినీనటులు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుడిపై గుహలు!

## గుర్తించిన ఇటలీ శాస్త్రసవేత్తలు

**కేప్ కెనర్వాల్, జులై 16:** చంద్రుడిపై ఒక గుహ ఉందని ఇటలీ శాస్త్రవేత్తల బృందం నిర్ధారించింది. భవిష్యత్తులో ఉపగ్రహంపైకి పంపే వ్యోమగాములకు దీనిని షెల్టర్‌గా వాడవచ్చని వెల్లడించింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా 1969లోప్రయోగించిన అపోలో 11 చంద్రుడిపై దిగిన ప్రదేశానికి సమీపంలోనే ఈ గుహ ఉందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. చంద్రుడిపై సీ ఆఫ్ ట్రాంక్విలిటీ అనే ప్రదేశానికి 400 కిలోమీటర్ల దూరంలో గొయ్యిమాదిరి ఒక గుహ ఉందని, భవిష్యత్తులో అక్కడికి వెళ్లే వందలాదిమంది వ్యోమగాములు అందులో ఆశ్రయం పొందవచ్చని సైంటిస్టులు విశ్వసిస్తున్నారు. లావా ట్యూబ్స్‌తో 200కిపైగా గెయ్యిమాదిరి ఉండే గుహలు ఏర్పడ్డాయని గుర్తించారు. చంద్రుడిపై నాసా లూనార్ ఆర్బిటర్ రాడార్ డేటాను విశ్లేషించిన సైంటిస్టులుభూమిపై ఏర్పడ్డ లావా ట్యూబ్స్‌తో వాటిని సరిపోల్చారు. నేలమాళిగలోని ఒక గుహకు సంబంధించిన



కొంత సమాచారం ఈ రాడార్ డేటా వెల్లడిస్తోంది ఆ ఆకృతి వెడల్పు 130 అడుగుల పొడవు పదుల మీటర్లలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఇలాంటి ప్రదేశాలు వ్యోమగాములకు సహజసిద్ధ షెల్టర్లుగా అక్కర కొస్తాయని శాస్త్రవేత్తలు చెపుతు న్నారు. విశ్వంనుంచి వచ్చే ప్రమా దకరమైన కాస్మిక్ కిరణాలు, సౌరరేడియోధార్మికత చిన్నపాటి ఉల్కలనుంచి ఇవి రక్షిస్తాయని తెలిపారు. చంద మామపై పునాదుల స్థాయినుంచి ఆవాసాన్ని నిర్మించడానికి చాలా సమయం పడుతుందని పైగా అది సవాళ్లతోకూడుకున్న వ్యవహారమని వివరించారు. అక్కడి గుహల్లోని శిలలు ఇతర పదార్థాలు లక్షల ఏళ్లుగా వెలుపలి కఠిన వాతావరణపరిస్థితులకు గురై ఉండవని అన్నారు. అందువల్ల వాటిని పరిశోధించడం ద్వారా చంద్రడి ఆవిర్బావంగురించి మరింత లో తైన వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా అక్కడి అగ్నిపర్వతాల చర్యపై అవగాహన పెంచుకోవచ్చున్నారు.

# సచివాలయంలో నిలిచిన ఇంటర్నెట్ సేవలు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గుండెకాయి లాంటి సచివాలయంలో కీలకమైన ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదపు రెండు గంటలకుపైగా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. దీంతో అన్ని శాఖల్లోను పాలనాపరమైన కార్యకలాపాలకు బ్రేక్ పడింది. కాగా పెండింగ్ బిల్లులు ఉన్న నేపథ్యంలో నెట్ సేవలను కాంట్రాక్ట్ సంస్థ నిలిపివేసింది. ఇంటర్నెట్ సేవలు అందించే నెట్ వర్క్ సంస్థకు కోట్ల రూపాయల్లో బకాయిలు ఉన్నట్లు తెలియవచ్చింది. కొన్ని రోజులుగా బకాయిలు చెల్లించాలని సదరు సంస్థ విజ్ఞప్తి చేస్తున్నా అధికారులు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని సమాచారం. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లేందుకు గాను కలెక్టర్ల సమావేశం జరుగుతున్న సమయంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు తెలుస్తోంది.

# బంధువుల దుష్ప్రచారంతో నవ దంపతుల ఆత్మహత్య

## నిజామాబాద్ జిల్లా పోతంగల్‌లో విషాదం



**నిజామాబాద్, జులై 16, ప్రభాతవార్త :** బంధువుల తమ పట్ల చేస్తున్న ప్రచారంలో మనస్తాపం చెందిన నవ దంపతులు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా పొతంగల్‌లో జరిగింది. వీరిద్దరూ ఆత్మహత్యకు ముందు ఒక సెల్ఫీ వీడియో తీసి పోలీసులకు పంపించారు. తమ సూసైడ్‌కు కారణాలను ఈ వీడియోలో వివరించారు. తమ మృతికి అత్తమామలకు ఏమాత్రం సంబంధం లేదని కేవలం బంధువులు చేస్తున్న ప్రచారమే కారణమని స్పష్టం చేశారు. వీడియోలో భార్య మాట్లాడుతుండగా భర్త వెనుక నిలబడి ఉన్నాడు. వీడియో అందిన వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి బయలుదేరినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హెగ్డోలీకి చెందిన అనిల్, శైలజల వివాహం ఏడాది క్రితం జరిగింది. కుటుంబంతో కలిసి హెగ్డోలీలోనే కాపురం ఉంటు న్నారు. వీడియోలో శైలజ మాట్లాడుతూ సంవత్సరం క్రితం తాను ఒక తప్పు చేశానని, అయితే ఈ విషయంపై తన భర్త కాని, అత్తమామలు కానీ ఏనాడూ ఎవరితోనూ ఈ విషయం గురించి చెప్పలేదని శైలజ వివరించింది. తప్పును వారు క్షమించారని చెప్పింది. అయితే తన పిన్ని మాత్రం పదేపదే ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ బంధువులకు చెబుతోందని వివరించింది. అలా ఎవరికీ చెప్పవద్దని ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కనిపించలేదని ఆమె చెప్పింది. రెండు వారాల క్రితం తన భర్త అనిల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. తమపై నానాటికీ దుష్ప్రచారం పెరుగుతూ వచ్చిందని ఆమె విచారం వ్యక్తం చేసింది. దీనితో తాము చనిపోవాలని నిర్ణయించుకున్నామని పేర్కొంది. ఈ వీడియోను కోటగిరి ఎస్ఐ సందీప్‌కు పంపించింది. వెంటనే స్పందించిన సందీప్ వీడియోతో పాటు ఆమె సెల్‌నెంబరును నవీపేట ఎస్ఐకి పంపించారు. దంపతులు గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చారన్న సమాచారంతో స్థానిక పోలీసులు బాసర వంతెన వద్దకు వెళ్లి గాలించారు. అక్కడ వారు కనిపించకపోవడంతో ఫోన్ నెంబరును ట్రాక్ చేశారు. దీనితో వారిద్దరూ ఫకీరాబాద్ - మిట్టాపూర్‌ల మధ్య ఉన్నట్లు గుర్తించారు. హుటాహుటిన అక్కడికి వెళ్లి గాలించగా అప్పటికే ఇద్దరూ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. వారిద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించి కేసు నమోదు చేశారు.

# వినియోగదారుల సమన్వయానికి ప్రత్యేక సెల్

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** సింగరేణిలో బొగ్గు వినియోగదారులతో సమన్వయానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. వినియోగదారులను తమ సంస్థ భాగస్వాములుగా గుర్తిస్తోందన్నారు. హైదరాబాద్ సింగరేణి ప్రధాన కార్యలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ వేలం సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సమాచార లోపం లేకుండా ఉండేందుకు గాను ఈ ప్రత్యేక సెల్ పనిచేస్తుందని వివరించారు. ఈ సెల్ ద్వారా ప్రతీ సమస్యను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దేశంలోని ఏ బొగ్గు సంస్థలో లేని విధ:గా సింగరేణిలో ఈ వేలం వినియోగదారులకు అనేక వెసులుబాట్లు కల్పించామన్నారు. కోల్ ఇండియాలో ఈ వేలం సేల్ ఆర్డర్ కాలపరిమితి కేవలం 45 రోజులే ఉండగా, సింగరేణిలో ఇది 90 రోజులుగా ఉందని పేర్కొన్నారు. ఏ వినియోగదారులైనా ఈ కాల పరిమితిని మరింత పెంచాలని కోరితే, అందుకు సహేతుకమైన కారణం చూపించినట్లయితే వారికి మరో 90 రోజుల పాటు సేల్ ఆర్డర్ పెంచే వెసులు బాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. సేల్ ఆర్డర్ రద్దు చేసుకోవాలన్నా డిపాజిట్ వెనక్కి చెల్లించడం జరుగుతుందని చెప్పారు. తమ సంస్థ ఏటా ఉత్పత్తి చేస్తున్న 700 లక్షల టన్నుల బొగ్గులో ఎక్కువ శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని వివరించారు. ఇటీవల కాలంలో ఈ వేలం ద్వారా ఏడాదికి సగటున 25 లక్షల టన్నుల బొగ్గును విక్రయించినట్లు తెలియచేవారు.

# ఆ 10మందిపై చర్యలు తీసుకోండి

>> కాల్ ఉల్లంఘనలపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నాయకత్వంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పిటీషన్లు సమర్పించారు. బిఆర్‌ఎస్ బి ఫాంపై గెలుపొంది పార్టీ ఫిరాయింపులకు పల్పడిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీలో స్పీకర్‌ను కలిశారు. అదే విధంగా బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాలలో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన వారికి ప్రాధాన్యత ఇస్తూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. వీటిన్నంటిపై దష్టి సారించి, పరిష్కరించాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. స్పీకర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు,కెటిఆర్,సబితా ఇంద్రారెడ్డి,సునీత లక్ష్మారెడ్డి, పద్మారావుగౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు,రాజశేఖర్‌రెడ్డి,కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్, మాగంటి గోపినాథ్, కల్వకుంట్ల సంజయ్, కేపి వివేకానందగౌడ్ ఉన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను కలిసిన అనంతరం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరిన 10 మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు,ఆరుగురు ఎమ్మెల్సీలు,ఒక రాజ్యసభ సభ్యుడు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను కూడా స్పీకర్‌కు అందించామన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారి విషయంలో మూడు నెలల్లోనే చర్యలు తీసుకోవాలని 2020,జనవరిలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పును స్పీకర్‌కు అందించామన్నారు. ఆ తీర్పును అనుసరించి మణిపూర్‌లో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్‌పై అక్కడి స్పీకర్ అతని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేశారని తెలిపారు. తెలంగాణలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల విషయంలో ఇదే పద్ధతిని అనుసరించాలని సూచించామని, లేదంటే స్పీకర్ పదవికి అగౌరవం వచ్చే పరిస్థితి ఉందని చెప్పామని కెటిఆర్ తెలిపారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను కూడా చదవి స్పీకర్‌కు వినిపించామని, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్ ఉందని సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఐదేండ్ల కాలపరిమితిలో ఉండే ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే మూడు నెలల్లోపే నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 18న దానం నాగేందర్‌పై పిటీషన్ ఇచ్చామని, మంగళవారంనాడు 9 మందిపై పటీషన్లు స్పీకర్ చేతికి అందించామని, 10 మంది ఎమ్మెల్యేలపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరామన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చే పరిస్థితి తీసుకురావద్దని స్పీకర్‌కు చెప్పామని కెటిఆర్ పేర్కొన్నారు.

# ఉత్తరాది వరదలు రాష్ట్రానికి ఓ హెచ్చరిక

## నదీ పరీవాహకాలలో భారీగా కబ్జాలు

## హైదరాబాద్‌లో కనుమరుగవుతున్న మూసీ

## మెరుపు వరదలు వస్తే భారీమూల్యం తప్పదంటూ నిపుణుల హెచ్చరిక

**హైదరాబాద్,నజులై 16, ప్రభాతవార్త:** ఉత్తరాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సంభవించిన వరదలు తెలంగాణకు హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరఖండ్, ఢిల్లీ, అస్సాంతో పాటు ముంబాయి మహా నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడ్డ వరదల వల్ల నదీ తీర ప్రాంతాలలో భవనాలతో పాటు అనేక ఇళ్లు కొట్టుకుని పోవడం, లక్షల సంఖ్యలో ఇళ్లు వరద నీటిలో చిక్కుకుని పోవడం తెలిసిందే. రాష్ట్రంలో అంతటి వరదలు వచ్చే అవకాశాలు లేకున్నా భారీ వరదలు వస్తే ఇక్కడ కూడా కృష్ణా, గోదావరి సహా పలు నదీ తీరాల్లో వున్న భవనాలకు, ఇళ్లకు ముప్పువాటి ల్లడం ఖాయంగా నిపుణులు పేర్కొంటున్నారు. హైదరాబాద్ వరకే వస్తే మూసీ నది నానాటికీ కుంచించుకు పోతూ కనుమరుగవుతున్న విషయాన్ని వారు ఉదహరిం చారు. రెండేళ్ల క్రితం జంట నగరాలలో మూడు రోజుల పాటు మూసీ నది ఉగ్రరూపం దాల్చిన విషయాన్ని వారు ఎత్తిచూపారు. రెండు వేల సంవత్సరంలో హైదరా బాద్‌లో సంభవించినట్లుగా భారీ వరదలు తలెత్తితే పరిస్థితులు భయంకరంగా వుంటాయని వారు హెచ్చరించసాగారు.

రాష్ట్రంలో గడచిన ఐదేళ్లుగా జూన్, జులై నెలల నుంచి అక్టోబర్ మధ్యన వరుసగా భారీ వర్షాలు కురుస్తుండడం తెలిసిందే. అయితే ఈసారి జూలై మూడవ వారం ప్రారంభమైనా ఇప్పటి వరకు భారీ వర్షాలు కురవక పోవడం విదితమే. అయితే ఉత్తరాది రాష్ట్రాలను వారం రోజులుగా వణికిస్తున్న భారీ వరదలు రాబోయే రోజుల్లో తెలంగాణను కూడా ఇబ్బందిపెట్టే అవకాశాలు లేకపోలేదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో నైరుతీ రుతుపవనాలు పది రోజుల్లో మరింత విస్త రించే వీలుందని వారంటున్నారు. ఇదే సమయంలో బంగాళాఖాతంలో వాయుగుండాలు ఏర్పడే వీలుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో దాని ప్రభావం వల్ల రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని అధికారులంటున్నారు. ఇక రాష్ట్రంలో వానా కాలంలో వరదలు తలెత్తితే తట్టుకునేందుకు పౌర విభాగాలు సిద్దంగానే వున్నాయని సర్కారు చెబుతోంది. అంతవరకు భాగానే వున్నా ఉత్తరాదిలో సంభవించిన ఆకస్మిక వరదల తరహాలో రాష్ట్రంలో నదీ పరివాహక ప్రాంతాలలో తలెత్తితే పరిస్థితి భిన్నంగా వుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో వున్నట్లుగానే రాష్ట్రంలో కూడా కృష్ణా, గోదావరి సహా అన్ని నదుల పరివాహక ప్రా ంతాలు, తీర ప్రాంతాలలో భారీగా ఆక్రమణలు జరిగిన విషయాన్ని నిపుణులు ఉదహరిస్తున్నారు. దీనివల్ల భారీ వరదలు సంభవిస్తే ఈ ప్రాంతాలన్నీ ముంపుబారిన పడే ప్రమాదం వుందని వారంటున్నారు. కొన్నిసార్లు ఆకస్మికంగా రాత్రివేళల్లో వరదలు సంభవిస్తే ప్రాణ నష్టం కూడా వుండే వీలుంటుందని వారంటున్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల విషయం ఎలావున్నా హైదరాబాద్ మధ్య నుంచి వెళుతున్న మూసీ నది పరివాహక ప్రాంతం, తీర ప్రాంతం గురించి పరిశీలిస్తే ఈ నదికి రెండు వైపులా అంతటా కబ్జాలే కనిపిస్తున్న విషయాన్ని నిపుణులు ఉదహరించారు. మూసీ నదికి రెండు వైపుల కబ్జాలు అందరికి తెలిసిన విషయమే అయినా ఈ కబ్జాలు ఇ ప్పటికీ అప్రతిహతంగా కొనసాగుతూనే వుండడం మరో విశేషం. గండీపేట్, హిమాయత్‌సాగర్ మొదలుకొని హయత్‌నగర్ దాటే వరకు ఈ కబ్జాలు బహిరంగ రహస్యమే అయినా వీటిని ఎవరూ ఆపకపోవడం మరో విశేషం. గడచిన మూడేళ్లుగా వర్షాకాలంలో జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, గండీపేట్‌కు భారీ వరదలు సంభవి ంచి వరద నీటిని దిగువకు వదిలినపుడు మూసీ నది మూడు రోజుల పాటు ఉగ్రరూపం దాల్చి ఈ నదిలో వున్న కబ్జాలన్నీ కొట్టుకుపోయాయి. చాదర్‌ఘాట్ క్యాజ్‌వే తో పాటు మలక్‌పేట్, మూసారాం బాగ్ బ్రిడ్జి చాలావరకు ధ్వంసమయ్యింది. దీంతో పాటు ఇతరచోట్ల మూసీ నదికి రెండు వైపులను కలిపి నిర్మించిన చిన్నపాటి వం తెనలు కొట్టుకుపోయాయి. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. మూసీ నదికి గడచిన కొన్నేళ్లుగా ప్రతీ ఏడాది వరదలు రావడం తెలిసిందే. ఈ సందర్భంగా నదిలోని ఆక్రమణలో కొట్టుకుపోతుండడం విదితమే. అయితే వరదలు తగ్గిన తరువాత ఈ ఆక్రమణలు మళ్లీ ఏర్పాటవుతున్నా అధికారులు చోద్యం చూడసాగారు. గడచిన వారం రోజులుగా జంట నగరాలలో కురుస్తున్న వర్షాలకే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

**రెండు వేల తరహాలో వరదలు వస్తే భారీ మూల్యం తప్పదంటున్న నిపుణులు**

ఇదిలావుండగా ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలలో వచ్చినట్లుగా లేదా రెండు వేల సంవత్సరం తరహాలో భారీ వరదలు సంభవించినట్లుగా హైదరాబాద్‌ను భారీ వర్షాలు ముంచెత్తి తే భారీ మూల్యం తప్పదని నిపుణులు హెచ్చరించసాగారు. ముఖ్యంగా రెండు వేల సంవత్సరంలో కురిసిన భారీ వర్షం వల్ల ట్యాంక్‌బండ్ ఉప్పొంగడంతో దాని దిగు వన వున్న అశోక్‌నగర్ నాలా ఒక్కసారిగా పొంగి అనేక బస్తీలు దాదాపు వారం రోజుల పాటు నీట మునిగాయి. అప్పటి పరిస్థితి ఆ తరువాత నగరంలో పెద్దగా తలెత్తలే దని చెప్పుకోవాలి. అయితే టోలిచౌకితో పాటు శివార్లలోని మీర్‌పేట్, జల్‌పల్లి, సూరారం సహా అనేక చోట్ల వర్షాకాలంలో చెరువులు పొంగి దిగువన వున్న బస్తీల ను ముంచుతుండడం పరిపాటిగా మారింది. ఇవన్నీ ఓ మోస్తరు వర్షాలకే జరుగుతున్నాయి. ఒకవేళ రెండు వేల సంవత్సరం తరహాలో లేదా ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల మాదిరిగా హైదరాబాద్‌లో వానలు పడితే పరిస్థితి ఏమిటనే దానికి అధికారులే సమాధానం చెప్పాలి.

# తెలంగాణ సిఎంతో హీరో సాయి దుర్గ తేజ్ భేటీ!



తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డితో, మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గా తేజ్ భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మీటింగ్‌లో మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ ఎంపీ చామాల కిరణ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి ఉన్నారు. కాగా మొదట్నుంచీ సామాజిక స్పృహ ఉన్న హీరోల్లో సాయి దుర్గా తేజ్ ముందు వరుసలో ఉంటారు. ఇటీవల 'సత్య' అనే సామాజిక సందేశం ఉన్న సినిమాతో దేశ సైనికుల త్యాగాలు, వారి కుటుంబ త్యాగాలు అందరికి తెలిసేలా చేసిన సాయి దుర్గా తేజ్, ప్రభుత్వం తరపున చేపట్టే రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్య క్రమాల్లో కూడా పాల్గొనేవారు. తాజాగా తండ్రి, కూతురి మధ్య ఉన్న అనుబంధానికి మచ్చ తెచ్చేలా యూట్యూబ్‌లో ఓ విడియోను కామెంట్ చేసిన వ్యవహారంలో యూట్యూబర్ ప్రనీత్ హనుమంతు నీచ బుద్ధిని సాయి దుర్గ తేజ్ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం దృష్టికి తెచ్చిన విషయం విదితమే. కుటుంబ విలువలకు మచ్చ తెచ్చేలా ఫన్ పేరుతో చిన్న పిల్లలను ట్రోల్ చేస్తున్న ప్రణీత్ హనుమంతు లాంటి వారిని కఠినంగా శిక్షించాలని ట్వీట్ చేశారు సులు అరెస్ట్ చేసిన సంగతి విదితమే. అయితే ముఖ్య మంత్రితో పాటు తెలంగాణ ప్రభుత్వం సకాలంలో తన ట్విట్‌కు స్పందిం చిన తీరుకు కృత జ్ఞతగా సాయి దుర్గ తేజ్ ముఖ్య మంత్రిని కలిసి తన అభినం దనలు తెలియ చేశారు. సాయి దుర్గ తేజ్. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సిఎం భట్టి స్పందించగా, ప్రణీత్‌తో పాటు మరో ముగ్గురిని పోలీ

# 'డార్లింగ్' పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది

**నేచురల్ స్టార్ నాని**

ప్రియదర్శి, నభానటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మిం చిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వ హించింది. నేచురల్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అంద రికీ నమస్కారం. నెక్స్ట్‌మంత్ సరిపోదా శనివారం ప్రమోషన్స్ స్టార్ట్ అవుతాయి. దర్శి వలన కొంచెం ముందుగానే స్టార్ట్ అయినయ్. ఈ ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా వుంది. డార్లింగ్ టీజర్ ట్రైలర్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సిని మాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టోరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టోరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టోరీ, కామెడీ కలిపి డార్లింగ్‌తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ ఎమోషన్ లవ్ యాక్షన్.. ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శిలాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. డైరెక్టర్ అశ్విన్‌గారి ఆల్ ది వెరీ బెస్ట్, ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్‌లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. జులై 19న సినిమా రిలీజ్ అవుతుంది, ఖచ్చితంగా చూస్తాను. ఈ శుభ సందర్భంలో మీతో ఒక విషయం చెప్పాలి. నా వాల్ పోస్టర్ బ్యానర్ నెక్స్ట్ సినిమాలో దర్శినే హీరో. జగదీశ్ ఈ మూవీకి డైరెక్టర్. జానర్ మిగతా వివరాలు త్వరలో చెప్తాం. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చిన్నప్పు డు చిరంజీవిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్‌కి నాని అన్న ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దరిలో వెళ్లే అర్జునుడిలా, నాని అన్నని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్యూ. ఈ వేడుకకు గెస్ట్‌గా వచ్చిన శివలెంక కృష్ణప్రసాద్‌తో పాటు అందరికీ థాంక్యూ. ఒక మంచి సినిమా మీకు మళ్లీ తిరిగివ్వాలి. మీకు మాకిస్తున్న ప్రేమని రెండింతలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను. జులై 19న మీతో కమ్యూనికేట్ చేస్తా, మిమ్మల్ని ఎంగేజ్ చేస్తా. మీరు థియేటర్‌కి వస్తే మా టీం తరఫున మీరు అనుకున్నదాని కంటే ఎక్కువ ప్రేమ ఇస్తా.. ఐలవ్‌యూ అల్ అన్నారు. డైరెక్టర్ అశ్విన్‌రామ్ మాట్లాడుతూ, నాని ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా వుంది. కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్ఫూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరోనాని. డార్లింగ్ టీం అందరికీ పేరు పేరు నా థాంక్ యూ. మా ప్రొడ్యూసర్స్ నిరంజన్, చైతన్య కంటెంట్‌ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. జులై 19న సినిమా వస్తుంది. తప్పకుండా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ, నానికి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయన ఈ ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా వుంది. డార్లింగ్ సినిమా నాకు ఓ ఎమోషన్. ఇందులో నా డ్రీం రోల్ చేశాను. అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. ఇంకా గొప్పగా తీశారు. జులై19 డార్లింగ్ మ్యాజిక్ చూస్తారు. దర్శితో నటించడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.



# 'ఆల్ఫా'కి శార్వరి రెడీ..

రెయిజింగ్ స్టార్ శార్వరి తన కెరీర్ బెస్ట్ మూవీ ఆల్ఫా షూటింగ్‌కి సిద్ధమవుతున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ సినిమాగా తెరకెక్కుతోంది ఆల్ఫా. ఆలియా భట్ ఈ సినిమా సెట్స్‌లో ఆల్రెడీ జాయిన్ అయ్యారు. ఇప్పుడు శార్వరి వంతు వచ్చింది. శార్వరి సోషల్ మీడియాలో హాట్ మండే మోటివేషన్‌ని పోస్ట్ చేశారు. తాను



చేస్తున్న వర్కవుట్స్ గురించి చెప్పడమే కాదు, తన ఫ్యాన్స్‌ని, జనాలను కూడా మోటివేట్ చేసేలా ఉంది శార్వరి పోస్ట్. వర్కవుట్స్‌ని అస్సలు మిస్ కావద్దంటూ ఆమె పెట్టిన పోస్టుకు లైకుల పరంపర కొనసాగుతోంది. అంతే కాకుండా ప్రతి రోజూ వర్కవుట్ చేస్తే ఎంత ఫిట్‌గా ఉంటారో ఆమె పోస్ట్ చేసిన ఫిక్స్ చెప్పకనే చెబుతున్నాయి. శార్వరి ప్రస్తు తం నిఖిల్ అద్వానీ వేదాలో నటిస్తున్నారు. ది రైల్వే మెన్ ఫేమ్ శివ్ రవైల్ దర్శకత్వంలో యాష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఆల్ఫాలో కెరీర్ బెస్ట్ రోల్ చేస్తు న్నారు.

# జులై 19న 'పేక మేడలు'



క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వ్యవహరించి హీరోగా చేసిన సినిమా 'ఎవరికీ చెప్పొద్దు' థియేటర్, ఓటిటిలో మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు అదే ప్రొడక్షన్ హౌస్ నుంచి రెండవ సినిమాగా పేక మేడలు రాబోతోంది. ఈ సినిమాతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్‌కిషన్ గతంలో 'నాపేరు శివ','అంధగారం', 'గాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్‌కి మంచి స్పందన లభించింది. కామెడీతోపాటు మధ్యతరగతి ఫ్యామిలీ ఎమోషన్స్‌ని చాలా బాగా చూపించారు. ఉమెన్ ఎంటర్‌టైన్మెంట్‌ని బేస్ చేసుకున్న సినిమాఇది. ఇంతకుముందు వినూత్న రీతిలో క్యూఆర్‌స్కాన్‌తో, బంతితో హీరోచేసిన ప్రమోషన్స్ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. ఇక ఇప్పుడు అదే తరహాలో ప్రమోషన్ చేస్తూ పెయిడ్ ప్రీమియర్స్ టికెట్ రేట్ 50 రూపాయలకే పెట్టి వైజాగ్, విజయవాడ, హైదరాబాద్‌లో పలు ప్రదేశాల్లో ప్రత్యేక షోలు వేస్తున్నారు. కొత్తగా చేస్తున్న ఈ ప్రమోషన్స్ చూసి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్స్ ముందుకు వచ్చి సినిమాని విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. ఈ నెల 19న పేకమేడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, సినిమా ట్రైలర్‌కి చాలా మంచి స్పందన లభిస్తుంది. ప్రొడ్యూసర్ రాకేష్‌వర్రే చాలా సపోర్ట్ చేశారు. సినిమాల్లో నటించిన నటీనటులందరూ బాగా సహకరించారు. ప్రేక్షకులు కూడా మేము ఏ ప్రమోషన్స్ చేస్తున్నా ఆదరిస్తూ సపోర్ట్ చేస్తున్నారు. ఈ నెల 19న సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాం. కంటెంట్ ఉన్న సినిమాలు తెలుగు ప్రేక్షకులు ఎలా ఆదరిస్తున్నారో మా సినిమా కూడా అలాగే ఆదరిస్తారని ఆశిస్తున్నాము. కచ్చితంగా ఈ సినిమా అందరికి నచ్చుతుంది అని నమ్మకంతో ఉన్నాను అన్నారు. నటీనటులు: వినోద్‌కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్‌యోగిరాజ్, అనూషనూతల, గణేష్‌తిప్పరాజు, నరేన్ యాదవ్. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఓపి: హరిచరణ్ కె., ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శ కుడు: స్మరణ్‌సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా.

# 'మనోరథంగల్' ట్రైలర్



భారత దేశంలోని అతి పెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, మలయాళ చిత్రసీమలో కొత్త శకానికి నాంది పలికే సరికొత్త వెబ్‌సిరీస్'మనోరథంగల్'ను ప్రారంభించారు. ఈ వెబ్ సిరీస్ తొమ్మిది కథలకూ ఓ కనెక్షన్ ఉంటుంది. 9మంది సూపర్‌స్టార్‌లు, 8మంది లెజండరీ దర్శకులతో ఈ వెబ్ సిరీస్ జీ5లో రాబోతుంది. తొమ్మిదికథలకు ఎనిమిది మంది టాప్ డైరెక్టర్లు దర్శకత్వం వహించారు. మమ్ముట్టి, మోహన్‌లాల్, ఫహదా ఫాసిల్, జరీనా, బిజు మీనన్, కైలాష్, ఇంద్రన్స్, నేదుమడి వేణు, ఎంజీ పనికర్, సురభి లక్ష్మి ఇంద్రజిత్, అపర్ణబాలమురళి, శాంతి కృష్ణ, జాయ్ మాథ్యూ, పార్వతి తిరువోతు, హరీష్ ఉత్తమన్, మధు, ఆసిఫ్ అలీ వంటివారు ఈ తొమ్మిది కథల్లో నటించారు వీటికి ప్రియదర్శన్, రంజిత్, శ్యామ్‌ప్రసాద్, జయరాజన్ నాయర్, సంతోష్ శివన్, రతీష్, అంబట్, అశ్వతి నాయర్ వంటి వారు దర్శకత్వం వహించారు.జీ5 ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మనీస్ కల్రా మాట్లాడుతూ, జీ5లో రానున్న మనోరథంగల్'తో మాలీవుడ్ టాలెంట్ అంతా ఒకే చోటకు రానుంది. ఇది ఎమ్‌టి వాసుదేవన్‌కు నాయర్‌కు నివాళిలా ఉంది అని అన్నారు. వీక్షలకు తమ స్థానిక భాషలో చూసేందుకు వలుగా 'మనోరతంగల్'ని హిందీ, తమిళం, కన్నడ, తెలుగు భాషల్లో డబ్బింగ్ చేస్తున్నామని అన్నారు. దర్శకుడు ప్రియదర్శన్ మాట్లాడుతూ, కలలు కనడం జీవితంలో ఒకభాగమని నేను సినిమా తీయాలని కలలు కన్నాను. వాసుదేవన్ నాయర్‌తో సినమా చేయడంతో నా కల నిజమైంది. ఈ కలను నిజం చేసిన దేవుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఇంద్రజిత్ మాట్లాడుతూ, ఎమ్‌టి వాసుదేవన్ నాయర్ స్క్రిప్ట్‌లో హీరోగా నటించే అవకాశం మళ్లీ వచ్చింది.ఎంటిగారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. బిజు మీనన్ మాట్లాడుతూ, ఎం.టి.వాసుదేవన్ నాయర్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఎప్పటి నుంచో నటించాలని అనుకుంటున్న అదృష్టవశాత్తు కలనేరవేరింది.మమ్ముట్టి మాట్లాడుతూ, ఈ సాయంత్ర మలయాళ సినిమాలకు ప్రత్యేకమైనది మన పరిశ్రమలో ఇలాంటి వెబ్‌సిరస్‌లు రావడం చాలా అరుదు. నాకు ఎం.టి.వాసు దేవన్‌నాయర్‌తో సన్నిహిత సంబంధముంది. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు.





# 'రోటి కపడా రొమాన్స్' సాంగ్ విడుదల





'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోపాల్.. సృజన్‌కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్' హర్ష నర్రీ, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నర్వేక్ష, మేఘలేక, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని గలీజ్ సాంగ్ ఆవిష్కరణ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మాట్లాడుతూ ఇటీవల ప్రివ్యూ వేశాం. సినిమా అందరికీ బాగానచ్చింది. సినిమాలో ఈ గలీజ్ సాంగ్‌ను చూసిన వాళ్లంతా ఈ సాంగ్‌ను విడుదల చేయమని కోరారు. అందరి కోరిక మేరకు ఈరోజు విశ్వక్‌సేన్ చేతుల మీదుగా ఈ సాంగ్‌ను విడుదల చేశాం. తప్పకుండా చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ విశ్వక్ మాకు ఎప్పుడూ సపోర్ట్‌గా వుంటాడు. కొత్తవాళ్లకు చాలా మందికి విశ్వక్ ఎంతో హెల్ప్ చేస్తున్నాడు. ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. దర్శకుడు విక్రమ్ రెడ్డి ఎంతో ప్రతిభావంతంగా చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇటీవల యూత్ పీపుల్‌కు షో వేశాం. వాళ్ల ఫీడ్‌బ్యాక్‌తో మాలో మరింత కాన్ఫిడెంట్ వచ్చింది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. రాహుల్ ఈ గలీజ్ సాంగ్‌ను ఎంతో బాగా పాడాడు. విశ్వక్ ఈ కార్యక్రమానికి వచ్చి సపోర్ట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నానని అన్నారు. దర్శకుడు విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా విజయంపై చాలా విశ్వాసంతో వున్నాం. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే మనసు వుంది. అందుకు అతను ఈ రోజు మంచి స్థాయిలో వున్నాడు. ఈ సినిమా లాంగ్ జర్నీ. సినిమా గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి. విశ్వక్ మాట్లాడుతూ, నిర్మాత బెక్కం వేణుగోపాల్‌కు మంచి టేస్టు వుంది. లవ్‌స్టోరీస్ మీద మంచి జడ్జిమెంట్ వుంది. ప్రతి సినిమాను ఎంతో ఫ్యాషన్‌తో నిర్మిస్తాడు. ఈ సినిమా టీమ్‌ను, హీరోలను చూస్తుంటే నాకు ఈ నగరానికి ఏమైంది రోజులు గుర్తొస్తున్నాయి. హీరోలు, హీరోయిన్స్ చక్కగా వున్నారు. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి పేరు తీసుకురావాలి. ఈ సినిమాను థియేటర్‌లో అందరూ చూడాలి. నిర్మాతలకు మంచి వసూళ్లు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షనర్రీ, సందీప్‌సరోజ్, తరుణ్, సుప్రజ్‌రంగా, సోనూఠాకూర్, మేఘలేఖ, తదితరులు పాల్గొన్నారు. హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: జేపీ మాస్టర్ కాస్ట్యూమ్ డిజైనర్: అశ్వంత్ భైరి, ప్రతిభారెడ్డి, అసోసియేట్ ప్రొడ్యూసర్ : నాగార్జున వడ్డె, డీవోపీ: సంతోష్‌రెడ్డి, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, ఆర్ ఆర్ ధ్రువన్, వసంత్.జి, పాటలు: కృష్ణకాంత్, కాసర్ల శ్యామ్, రఘురామ్,ఎడిటర్: విజయ్‌వర్ధన్, నిర్మాతలు: బెక్కం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జం, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: విక్రమ్ రెడ్డి తదితరులు.

# 'రేవు' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

ఆగస్టు రెండో వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ రేవు. వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్‌పై నిర్మాత డా.మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాణ సూపర్ విజన్ జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తున్న రేవు సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ, రేవు సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేయడం హ్యాపీగా ఉంది. సినిమా ప్రమోషన్‌లో జర్నలిస్ట్‌లు ఎంత ఇపార్టెంట్ అనేది మనకు తెలుసు. ప్రభు నాకు చాలా కాలంగా పరిచయం అన్నారు. నిర్మాత పర్యవేక్షణ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, రేవు సినిమాను యంగ్ టీమ్ అంతా కలిసి ప్యాషనేట్‌గా రూపొందించారు. ఈ మూవీ కంటెంట్ చూశాకా చాలా ఇంప్రెస్ అయ్యాను. నా మిత్రుడు సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేనేని రాంబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా డా.మురళీ గింజుపల్లి నిర్మాణంలో రేవు సినిమాను మీ ముందుకు తీసుకువస్తుండడం సంతోషంగా ఉంది అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ మా రేవు సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ గారికి థాంక్స్. రేవు సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషనల్ కలిసి మంచి కథతో మీ ముందుకు రాబోతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు హరినాథ్‌పులి మాట్లాడుతూ రేవుచిత్రాన్ని ఇంతవరకు తీసుకువచ్చిన నిర్మాణ పర్యవేక్షణ జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత పర్వతనేని రాంబాబు, నిర్మాతలకు మా చిత్ర బృందానికి నాకు అన్నివిధాలా సహకరించినందుకు కృతజ్ఞతలు అన్నారు.



# విటమిన్ లోపం కోసం..



**గుదిబండలా మారిన సిలబస్, ఇండోర్ గేమ్స్ వంటివి పిల్లలను ఎండకు దూరం చేస్తున్నాయి దీనివల్ల కలుగుతున్న విటమిన్** లోపాన్ని సప్లిమెంట్ల ద్వారా సరిచేయడం మంచిది కాదంటోంది లండన్‌లోని క్వీన్‌మేరీ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం. ఆ వివరాలేంటంటే.. విటమిన్ డి లోపంతో బాధపడే 13 ఏళ్లలోపు పాఠశాల విద్యార్థులను ఈ అధ్యయనం కోసం ఎంచుకున్నారు. మూడేళ్లపాటు ఆ పిల్లలకు వారానికొకసారి ఈ సప్లిమెంట్ అందించి పరిశీలించగా దానివల్ల ప్రయోజనం ఏమీ కనిపించలేదట. అలాగే ఎముకలూ బలహీనంగానే ఉండటం గుర్తించారు. అధ్యయనం ద్వారా సహజసిద్ధంగా అందే డి విటమిన్ మాత్రమే కాల్షియం పోషణకు ఉపయోగపడుతుందని, అలాకాకుండా దాన్ని సప్లిమెంట్లు అందిస్తే అనుకున్న ప్రయోజనం దక్కదని తేలింది. రోజూ ఉదయపుటెండలో వ్యాయామ లేదా పరుగు, జింపింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలు ఆడించాలి. అలాగే సైకిల్ తొక్కడంవల్ల కూడా 'డి ' విటమిన్ వారికి సహజసిద్ధంగా అందుతుంది. రోజూ ఉదయం అరగటం సేపు పిల్లలను ఆరుబట ఉండేలా చేస్తే ఎముకలు బలోపేతమవుతాయి. కండరాలు శక్తిమంతంగా మారతాయి.

**ఆహారంలో మారునపలిలా...** రోజూ ఆహారంలో డి విటమిన్ పుష్కలంగా ఉండే ఫ్యాటీఫిష్, లివర్ ఆయిల్,గుడ్లు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, ఆకుకూర, తాజా కూరగాయలు, పండ్లు వంటివి ఉండేలా చూడాలి. దీంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచాలి. రాత్రి నిర్ణీత సమయానికి నిద్ర, ఉదయం లేవడం, అలాగే శరీరానికి కావాల్సినంత నీటిని తీసుకోవడం నేర్పాలి. ఎముకల బలాన్ని హరించే చక్కెర ఎక్కువగా ఉండే శీతల ప్రానీయాలు, మైదాతో చేసే స్నాక్స్ వల్ల కలిగే అనారోగ్యాలు గురించి అవగాహన పెంచితే చాలు. పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. ❐

# పండుగలకు స్వాగతం పలికే ఏకాదశి



మన భారతదేశ సంప్రదాయంలో పండుగలకు ఉండే ప్రాధాన్యత అంతా కాదు. ప్రతి పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉంది. ఊరు వాడందరూ ఒకటిగా చేరి వసుధైన కుటుంబంలోని వ్యక్తులులాగా ఎంతో సంబరంగా జరుపుకుంటాం. వాతావరనంలో కలిగే మార్పులను ఆస్వాదిస్తూ, దైవాన్ని ఆరాధిస్తూ పండుగలను ఆహ్వానిస్తాం. ఆ రోజులను పర్వదినాలుగా ఎంతో వైభవంగా జరుపుకుంటాం. చైత్రమాసం వసంతాన్ని ఆహ్వానిస్తే, ఆషాడం తొలకిరి చినుకులతో పాటు తొలిఏకాదశి పండుగని కూడా తన వెంట తీసుకువచ్చి తెలుగు లోగిళ్లలో సరికొత్త అందాలని విరబూయిస్తుంది. ఈ రోజు పలకరింపులకు పుడమి తల్లి పులకరించిపోయే రోజు. ఇది ముఖ్యంగా రైతన్నల పండుగ. పలుగు, పారా, నాగలి పట్టి అన్నదాత ఏరువాక సాగే రోజు. ఈ పనిముట్లకు పూజలు చేస్తారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఎలాంటి చీడపీడలు తెగులు సోకకూడదని, ఎటువంటి సమస్యలు ఎదురు కాకూడదని దేవుడిని పూజిస్తారు. అలాగే కొత్త ఒప్పందాలకు మార్పులకు చేర్పులకు ఈ రోజు మంచిదని పెద్దలు చెబుతారు. ఏ మంచి పని ప్రారంభించిన ఈ తొలి ఏకాదశి కోసం ఎదురుచూడడం మన తెలుగువారి సంప్రదాయం. తెలుగు పండుగలకు ఆహ్వానం పలికే రోజు ఆషాడ శుద్ధ ఏకాదశి రోజు ఈ పండుగను జరుపు కుంటారు. ఆషాడంలోనే తొలకరి వస్తుంది కాబట్టి ఈ ఏకాదశితొలి ఏకాదశి అని పేరు వచ్చింది. ఇంకా దీనినే విష్ణుశయిన ఏకాదశి అని, చైత్ర ఏకాదశి అని హరివాసరం అని పేలాల పండుగ అని కూడా పిలుస్తారు. తిథులలో ఏకాదశి తిథులలో ఏకాదశి తిథి చాలా మంచిది అందునా తొలి ఏకాదశి మరింత పవిత్రమైనది, అందుకే ఈ రోజున గొప్ప పర్వదినంలా జరుపుకుంటారు. అలాగే ప్రతి నెలలోనూ కృష్ణపక్షంలో ఒకటి శుక్లపక్షంలో మరొకటి ఇలారెండు ఏకాదశులు వస్తాయి. సంవత్సరం మొత్తం మీద 24 ఏకాదశులు ఉన్నాయి. 24 ఏకాదశులకు ఏదో ఒక ప్రాధాన్యత ఉంది. ఈ పండుగకు ఎందుకు ప్రత్యేకత ఉంది అంటే ఏకాదశి అంటేనే 11 అని అర్థం. మనకి ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేసేటువంటి అంతరేంద్రియమైనటువంటి మనసు మొత్తం కలిపితే 11. ఈ 11 ఏఖోన్ముఖంగా పనిచేసేటువంటి సమయం ఏకాదశి. ఈ రోజు సూర్యుడు, చంద్రుడు భూమి లంబకోణంలో ఉంటారు. ఈ రోజు చేసేటువంటి సాధన ఏదైనా చక్కని ఫలితాన్ని ఇస్తుంది. 24 ఏకాదశులలో ఏదో ఒక రకంగా సాధన చేసేనత మనం పురోభివృద్ధి చెందడానికి సానుకూలంగా ఉంటాయి. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పముపె నాలుగు తలల పాటు శయనిస్తారు. తిరిగి మళ్లీ కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి రోజున మేటుకొంటారు. ఈ నాలుగు నెలలు కూడా దాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామి వారు పాతాళాలోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి తిరిగి వస్తారు. ఆషాడమాసం శుక్లపక్షం ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాల కడలిపై యోగ నిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా చెప్పవచ్చు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీసక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలి ఏకాదశికి సంబంధించినటువంట పురాణా కాలానికి సంబంధించి మరో కథ కూడా ఉంది. కృతయుగంలో మురాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలను రాక్షసులను, ఋషులను చిత్రహింసలకు గురి చేసేవాడు. ఆ రాక్షసుడితో శ్రీ మహావిష్ణువు వెయ్యేళ్ల పోరాడి, పోరాడి అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుండి ఓ కన్య ఆవిర్భవించి ఆ రాక్షసుడిని అంతం చేసిందని పురాణాలు చెబుతున్నాయి. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకునే విధంగా వరం అడిగింది. ఆనాటి నుండి ఆ కన్య ఏకాదశి తిథిగా ప్రచుర్యం పొందింది. అప్పటి నుండి సాధువులు, భక్తులు కూడా ఏకాదశి వ్రతం ఆచరించి విష్ణు సాన్నిధ్యాన్ని పొందారు. మరో కథ కూడా ఉంది. సూర్యవంశంలో ప్రఖ్యాత రాజు మాందా. అతడు ధర్మం తప్పుడు, సత్యసందుడు. అతని రాజ్యంలో త్రీవమైన కరువు కాటకాలు వచ్చాయి. దానితో ప్రజలు అనేక ఇబ్బందులకు



గురవుతుంటే అంగీరసుడు సూచనపై ఏకాదశి వ్రతాన్ని భక్తితో ఆచరిస్తాడు.దాంతో వర్షం వచ్చి కరువు కాటకాలు సమస్య పోయి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని పురాణ గాథ. ఇప్పటివరకు ఉత్తర దిక్కున ప్రయాణించిన సూర్యుడు ఈ రోజు నుండి దక్షిణం దిక్కుకు వస్తాడు. దీనినే సాధారణ పరిభాషలో నిద్రపోవడం అంటారు. స్వామివారు నిద్రపోతుంటే ఎవరికీ పూజ చేయాలి అనే సందేహం కలగవచ్చు. స్వామివారు నిద్రపోతున్నట్లు ఉంటారే కానీ అదృశ్యరూపంలో విశ్వమంతా సంచరిస్తూ భక్తులను కంటికి రెప్పలా కాపాడుతుంటారు. తొలకరి జల్లులు కురుస్తున్న ఆనందంలో ప్రతి ఒక్కరు తడుస్తుంటే తెలుగింటి మహిళలందరూ తొలి ఏకాదశి రోజు పరవశించిపోతూ భక్తి ప్రపత్తులతో పూజలు ఉపవాసాలతో నిమగ్నమై ఉంటారు. ఈ రోజు ఉపవాసం ఉండాలనుకునేవా దశమిరోజు రాత్రి అల్పాహారం తీసుకోవాలి. ఇలా చేస్తే మన జీర్ణ వ్యవస్థ ఏకాదశి ఉపవాసానికి సిద్ధం చేయమే ఏకాదశి రోజు సూర్యోదయానికి ముందే లేచి ఇల్లు, వాకిళ్లు శుభ్రం చేసుకుని తల స్నానం చేయాలి. ఆ రోజంతా నిష్టగా ఉపవాసం ఉండటమే కాకుండా విష్ణుమూర్తిని ఆరాధించాలి. తలసి దళాలలతో స్వామిని పూజించి విష్ణు సహస్రనామం, నారాయణ కవచం వంటి స్తోత్రాలతో ఆరాధించాలి. ఉపవాసం ఉంటే మనసు నిశ్చలంగా మారిపోతుంది. ఇలా స్థిరంగా ఉన్న మనసుని మరింత జాగృతం చేసేందుకు ఈ రోజు రాత్రి జాగారం చేస్తే మంచిది. భగవన్నామస్మరణలో ఈ ఉపవాస జాగారణ పూర్తయ్యాక మరుసటి రోజు ఉదయాన్నే తలస్నానం చేసి దగ్గర్లోని విష్ణువు ఆలయాన్ని కానీ వెంటటేశ్వర స్వామి ఆలయాన్ని కానీ దర్శించుకోవాలి. ఆ తర్వాత పిండి వంటలతో షడ్రసోపేత భోజనం తయారు చేయాలి. పూజా మందిరం ముందు పసుపుగుడ్డ పరచి కూర్చోవాలి. స్వామివారి పటానికి పూలు, పసుపు, కుంకుమ, గంధంతో అలంకరించి పూజించాలి. మొదట పసుపు గణపతిని పూజించాలి. తులసి దళాలతో పూజ చేయాలి. ఆపై దూప, దీపం నైవేద్యాలు స్వామికి సమర్పించాలి. నైవేద్యంతోపాటు బెల్లం కలిపిన పేలాల పిండిని స్వామివారికి సమర్పించాలి. పేలాల పిండితో ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయి. తింటే ఎంతో మంచిది. విష్ణు సహస్రనామం, అష్టోత్తర శతనామాలు చదువుతూ పూజ చేయాలి. నివేదన అనతరం భోజనం చేస్తే ఉపవాస దీక్ష పూర్తయి చక్కని సత్ఫలితాలు చేకూరతాయి. ఈ తొలి ఏకాదశి రోజు ప్రతి ఒక్కరికి సకల శుభాలు కలగాలని కోరుకూంటూ అందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు జేజేజే వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# బరువు పెరిగినా, తగ్గినా.. జాగ్రత్త

**కొంతమంది ఉన్నట్లుండి బరువు పెరిగిపోతుంటారు. ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆందోళన పడుతూ, బరువు తగ్గడానికి రకరకాలుగా ప్రయత్నాలు కూడా చేస్తుంటారు. అయితే బరువు పెరగడమే కాదు. ఉన్నట్లుండి బరువు తీగ్గినా కూడా ఇబ్బందే. ప్రత్యేకించి ఎలాంటి ప్రయత్నం చేయకుండా ఇలా ఉన్నట్లుండి బరువు పెరిగిన తగ్గినా వెంటనె అలర్ట్ కావాలంటున్నారు నిపుణులు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలే ఇందుకు కారణం కావచ్చని వారు సూచిస్తున్నారు. ఈ క్రమంలో సడన్‌గా బరువు పెరగడానికి తగ్గడానికి దారితేసే కొన్ని కారణాలేంటో తెలుసుకుందాం..**



**ఎందుకు పెరుగుతామంటే.. .....**

★ శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో మార్పుల కారణంగా జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది ఒక్కసారిగా బరువు పెరిగేఉకు దోహద చేస్తుంది. అలాగే ఈ హార్మోన్ల అసమతుల్యత పిసిఓఎస్‌కూ దారితీస్తుంది. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

★ ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ.. వంటి మానసిక సమస్యల బారిన పడినప్పుడు శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తవుతుంది. ఒక్కోసారి దీనిల్ల కూడా పొట్టభాగలో బరువు పెరుగుతుందంటున్నారు నిపుణులు.

★ డీహైడ్రేషన్ సమస్య తలెత్తినప్పుడు అలసట ఆవహిస్తుంది. దానినన గ్రహించకలేక మన శరీరం ఆకలి అని పొరబడుతుందట! ఫలితం ఏది పడితే అది తినడం వల్ల కూడా ఎక్కువగా బరువు పెరిగిపోతామంటున్నారు నిపుణులు. కాబట్టి శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా జాగ్రత్తపడడం మంచిదంటున్నారు.



★ ఒత్తిడి తగ్గించే మందులు, గర్భ నిరోధక మాత్రలు.. వంటి ముందులు కూడా కొంతమందిలో శరీర బరువు పెరగడానికి దోహదం చేస్తాయట.

★ నెలసరి వల్ల కూడా కొంతమంది బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు రుతుక్రమం సమయంలో శరీరం నీరు నలుపుకోవడం ఓ కారణమైతే, ఈస్ట్రోజెన్ ప్రొజెస్టరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు మరో కారణమంటున్నారు.

**ఎందుకు తగ్గచ్చు..** 1. థైరాయిడ్ గ్రంథి చురుగ్గా ఉండే మొత్తంలో థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేసే దశను హైపర్ థైరాయిడిజంగా పేర్కొంటారు. ఈ క్రమంలో శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా కరిగిపోతాయి. ఫలితంగా బరువు కూడా అధికంగానే తగ్గే అవకాశం ఉంటుంది.

2. డిప్రెషన్ మెదడులోని కొన్ని భాగాలపై ప్రతికూల ప్రభావం చూపి ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుందుంటు న్నారు. నిపుణులు. అయితే ఈ సమస్య అందరిలో ఒకేలా ప్రభావం చూపచ్చు.. చూపకపోవచ్చుంటు న్నారు.

★ రుమటాయిడ్ అర్థ్రైటిస్ అనేది ఒక ఆటో ఇమ్యూన్ సమస్య అంటే. మన రోగనిరోధక వ్యవస్థ మన శరీర అవయవాల పైనే దాడి చేయడమన్నమాట ఈ క్రమంలో ఆకలి మందటించడం పొట్టలో వాపు.. వంటి దుష్ప్రభావాల వల్ల శరీరాలనికి తగిన పోషకాలు అందవు. ఇది కూడా అగ్గేందుకు దారి తీస్తుందట,

★ మధుమేహం ఉన్న వారిలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాక. శరీరం శక్తి కోసం కొవ్వులు, కండరాల మీద ఆధారపడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుందట. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పాటు హార్మోన్లలో, మన జీవనశైలిలో మార్పుల కారణంగా శరీర బరువులో హెచ్చుతగ్గులనేవి సహజం అంటున్నారు నిపుణులు. అయతే మీ అలవాట్లలో మార్పు లేకపోయనా, ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ అనుసరిస్తోన్న, వెంటవెంటనే బరువులో హెచ్చుతగ్గులు గమనిస్తే మాత్రం ఒసారి డాక్టర్‌ను సంప్రదించి తగిన చికిత్స, సలహాలు తీసుకోవడం మంచిదంటున్నారు. అఆగే శరీరాకృతి తో లేకుండా మనల్ని మన స్వీకరించడం, అంగీకరించడం అనిననంటి కన్నా ముఖ్యం! ❐

# ఐస్‌క్రీమ్ పౌడర్ ఇంట్లోనే..



**మధు మేహం, సైనస్ లాంటి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్‌క్రీమ్** తినని వాళ్లు దాదాపుగా ఉండరు. పిల్లలకీ పెద్దలకీ కూడా అంతిష్టం మరి. ఇది సాధారణంగా కొనుక్కుని తింటాం. ఒకవేళ ఇంట్లోచేసినా. ఐస్‌క్రీమన పౌడర్ తెచ్చుకుంటాం. కానీ ఆ పౌడర్ కూడా ఇంట్లోనే చేయొచ్చు. అందుకు ఐదు పదార్థాలు అవసర మౌతాయి. అవేమంటే. 200 గ్రాములు మిల్క్ పౌడర్ తీసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10ఎం. ఎల్ వెనీలా లేదా స్ట్రాబెర్రీ వంటి ఫుడ్ ఎసెన్స్, 10 గ్రాముల బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబైసల్ఫేట్.. అంటే నిలవుండేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక.. పంచదారను మెత్తగా పొడి చేసి.. ఒక పాత్రలో వేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబసల్ఫేట్, వెనీలా లేదా మరేదైనా ఫుడ్ ఎసెన్స్. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. అంతే ఐస్‌క్రీమ్ పౌడర్ తయారైనట్లే! దీన్ని తడిలేని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది. టేస్టీ టేస్టీ ఐస్‌క్రీమ్ ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంతంగా చేశామన్న తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ లేదా తక్కువ పరిమాణంలోనూ చేయొచ్చు. ❐

# ఇది దివ్య ఔషధం



వేడికి విరుగుడు అనగానే ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అంతేనా నీరసం, నిస్సత్తువ, తలనొప్పి, వికారం, వేడిచేయడం, అరికాళ్ల మంటలు. . ఇలా ఎన్నిటికో దివ్య ఔషదం కొబ్బరిబోండం. కొబ్బరి నీళ్లలో ప్రొటీన్లు, పీచు, చక్కెర, కాల్షియం, పొటాసియం, మెగ్నీసియం, సోడియం, భాస్వరం ఉన్నందున శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల వెంటనే శక్తి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మూత్రపిండాల్లో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది. కొబ్బరి నీళ్ల ఉండే ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల పనితీరు మెరుగవుతుంది. ❐

# వార్తాపత్రిక చదువుతున్నారా.. !

**అమ్మాయిలూ.. మీలో న్యూస్‌పేపర్ చదివే అలవాటు ఎంతమందికి ఉంది?** ఆ.. అంత తీరిక మాకెక్కడిదీ? ఫోనే అంతా అంటారా? కానీ, పేపర్ చదవడం వల్ల ఎన్ని లాభాలున్నాయో తెలుసా? ఉదయాన్నే చల్లగాలికి వేడివేడి టీ లేదా కాఫీ తాగుతూ కుర్చీలో కూర్చొని, పేపర్ చదువుతోంటే ఆ ఫీలింగే వేరుకదా! ఒక్కో పేజీ తెరుస్తూ ఆ బ్రాడ్‌షీట్ లే అవుట్, అందులో ఉండే ఫొటోలూ, పదాలూ, హెడ్‌లైన్లూ చూస్తూ ఉంటే ఆ అనుభూతి వేరు. తరవాతి పేజీలో ఏముంటుందో అనే సస్పెన్స్.. మనలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. ఉదయాన్నే మనం పేపర్ చదువుతున్నప్పుడు దాన్నుంచి వచ్చే చప్పుడు పక్షి రెక్కలతో చేసే శబ్దంలానూ అనిపిస్తుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే ప్రశాంతంగా కూర్చుని సామచారాన్నీ, విజ్ఞానాన్నీ తెలుసుకునే ప్రక్రియే ఈ పేపర్ రీడింగ్. ఈ భావనలన్నీ మామూలుగా మొబైల్‌లో న్యూస్‌ను స్క్రోల్ చేసుకుంటూ వెళ్తే రావు కదా! ప్రతి పేజీలో వ్యక్తుల విజయగాథలూ, స్థానికంగా జరిగే కార్యక్రమాల నుంచి జాతీయ, అంతర్జాతీయ వార్తలూ, క్రీడావిజయాలూ.. ఇలా ఎన్నో రకాల అంశాల కలబోతే పత్రిక. పైగా దీనికి నో ఛార్జింగ్.. నో బఫరింగ్.. అన్నమాట కేవలం మనం మనముందున్న సామచారాన్ని హాయిగా, అలా చదువుకుంటూ వెళ్లడమే? ఇదొక రకమైన విలాసం సరి.. ఆలోచించండి.! ❐



# నిమ్మ కుండీలోను..



నిగనిగలాడే పచ్చటి ఆకులు, చక్కటి సువాసనతో విచ్చుకునే పువ్వులు... నిండుగాకాసే పండ్లు.. నిమ్మ మొక్క సొంతం. అయ్యో మాకు పెద్ద పెరడులేదే నాటుకోవడానికి అనుకోనక్కర్లేదు. కుండీల్లో పెరిగే డ్వార్ఫ్ నిమ్మ రకాలెన్నో వచ్చేశాయి. కూరలు, పచ్చళ్లు, జ్యూస్.. ఇలా వేర్వేరు అవసరాలకోసం నిమ్మను మనం విరివిగా వాడేస్తుంటాం.

నిమ్మ శాస్త్రీయ నామం సిట్రస్ లిమోన్. ప్రాంతాన్ని బట్టి దీనికి ఎన్నో పేర్లూ ఉన్నాయి. మేయర్ ఇంప్రూవ్డ్, లిస్బన్, పొండెరోసా, యురేకా.. వంటి డ్వార్ఫ్ వెరైటీలు కంటైనర్లలో బాగా పెరుగుతాయి.

**ఎలా పెంచాలి:** సాధారణంగా నిమ్మ మొక్క కాపు రావడానికి కనీసం ఐదేళ్ల సమయం పడుతుంది. బదులుగా మూడేళ్ల వయసున్న ఆరోగ్యకరమైన మొక్కను నర్సరీ నుంచి తెచ్చుకుని నాటుకుంటే త్వరగా కాపు వస్తుంది. నిమ్మ మొక్క పెంపకానికి పెద్ద కంటైనర్ అవసరం. దాని అడుగున పళ్లెం పెట్టి పెబల్స్ వేస్తే మొక్క చుట్టు తేమ నిలకడగా ఉంటుంది. కుండీల్లో నింపే మట్టిలో కాస్త ఇసుక, కంపోస్ట్ కలపాలి. కనీసం ఎనిమిది గంటల ఎండతగిఏలా



చూసుకోవాలి. రోజు తప్పక నీళ్లు పోయాలి. ఈ కంటైనర్‌ని గాలి ధారాళంగా వచ్చే టెర్రస్, బాల్కనీల్లో ఉంచితే మేలు. 15 రోజులకోసారి ఎన్‌పికె ఎరువుని 12-6-6 నిష్పత్తిలో వేస్తే ఆరోగ్యంగా ఎదుగుతుంది. పూలు వచ్చేటప్పుడు పొటాషియం ఎక్కువగా నైట్రోజన్ తక్కువగా అందించాలి. లేందంటే పూత తగ్గిపోతుంది. మృదువైన బ్రష్‌తో పూలపూ రుద్దితే పాలినేషన్ జరిగి ఎక్కువ పూలు, పండ్లూ వస్తాయి. ఎండిన,జబ్బు పడిని కొమ్మల్ని ఎప్పటికప్పుడు తీసేయాలి. ❐

# బాధ్యత తెలుసుకుని నడిస్తేనే..

**జీవితాంతం ఒకరికొకరు తోడూనీడగా సాగాల్సిన కొందరు భార్యాభర్తలు..చిన్న విషయాలకే ఒకరినొకరు తూలనాడటం,** నిందించుకోవడం చేస్తుంటారు. ఈ అలవాటు మీ బంధాన్నీ బీటలు వారుస్తుంది. అలాకాకూడదంటే!



❖ ఏ సంసారంలో అయినా సమస్యలు సహజం. వాటిని చూసి ఒకరినొకరు నిందించుకోవద్దు. ఇలాంటప్పుడే ఇరువురికీ తోడు అవసరం. కలిసికట్టుగా దాటడానికి ఓదార్పుముఖ్యం. అలా చేయగలిగితే.. ఎంతటి కష్టమైనా చిన్న అనిపిస్తుంది. ఓ సారి ప్రయత్నించి చూడండి.

❖ నిత్యం ఏదో ఒక పనిలో తప్పొప్పులు జరుగుతూనే ఉంటాయి. అయినంత మాత్రాన నా మాట వినలేదు కాబట్టే ఇది జరిగింది. నీకేం తెలియదు అంటూ నిందించేయకండి. బదులుగా దాన్ని సరిదిద్దడానికి సాయం చేయండి. బయటపడే మార్గాన్ని చూపించి ధైర్యం చెప్పండి. అవతలివారికి తాము చేసిన తప్పు అర్థం కావడమే కాదు.. మీపై నమ్మకమూ పెరుగుతుంది. ఇది అనుబంధాన్ని మరింత దృఢ పరుస్తుంది.

❖. ఏదైనా మంచి జరిగితే అదంతా తన గొప్పతనం అనుకుంటారు కొందరు. చెడు జరిగిన వెంటనే దాన్ని ఎదుటివారి మీదకు నెట్టేస్తుంటారు. దాన్ని ఒకరి మీదే నెట్టేసి, నిందించడం ఎంతవరకు సబబో తెలుసుకోవాలి. కుటుంబాన్ని నెట్టుకురావడంలో, పిల్లల్ని పెంచడంలో ఇద్దరికీ బాధ్యత ఉంటుదని మరిచిపోకూడదు. ❐

# ఆరోగ్యానికి పండ్ల రసాలు



**ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే పడుతుందంటారు.** అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసం పరిశోధకులు 14 వేల మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసనరికి ఊబకాయం బారిన పడానడరట. కెలొరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! ❐

# ఢిల్లీ క్యాపిటల్స్‌లో పడుతున్న వికెట్లు

## ఇప్పటికే కోచ్ రికీ పాంటింగ్ ఔట్
## తాజాగా కెప్టెన్ రిషబ్ పంత్ వంతు
## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వచ్చే అవకాశం



**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 ప్రపంచ కప్ ముగిసి ఇండియా ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు ఒకటిన్నర నెలల పాటు ఈ వరల్డ్ కప్ టోర్నీ గురించి నిరంతర చర్చ తర్వాత ఇప్పుడు దృష్టి మళ్లీ రాబోయే సిరీస్‌లు, టోర్నమెంట్ల వైపు మళ్లింది. ద్వైపాక్షిక సిరీస్‌లే కాకుండా, ఇండియన్ ప్రీమియరల్ లీగ్ రాబోయే సీజను గురించి అకస్మాత్తుగా ఉత్కంఠ పెరగడం ప్రారంభమైంది. రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజనుకు ముందు ఆటగాళ్ల మెగా వేలం నిర్వహించాల్సి ఉంది. దీనికి గాను ప్రతీ ఫ్రాంచైజీ జట్టులో భారీ మార్పులు జరగడం సర్వసాధారణం. ఈ సమయంలో కొన్ని జట్లలో కెప్టెన్సీలో మార్పులు కూడా ఉండే అవకాశం ఉంటుంది. గత ఐపిఎల్ సీజనులో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై చర్చ నడవగా, ఇప్పుడు ఒక్కసారిగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ వ్యవహారం ముందుకొచ్చింది. మరోసారి టైటిల్‌ను కోల్పోయిన ఢిల్లీ క్యాపిటల్ జట్టులో ప్రక్షాళన మొదలు పెట్టింది. దీంతో గత 7 సీజన్లలో ఢిల్లీకి కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్‌ను తొలగిస్తున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించి షాక్ ఇచ్చింది. ఇప్పుడు జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కూడా ఫ్రాంచైజీని విడిచి పెడుతున్నట్లు చర్చ జరుగుతోంది. ౦ ోడ్డు ప్రమాదం కారణంగా ఏడాది పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 నుంచే తిరిగి మైదానంలోకి వచ్చాడు. వచ్చిన వెంటనే ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి శుభారంభం అందించాడు. అయితే ఢిల్లీ మరోసారి ప్లే ఆఫ్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. ఈ క్రమంలో పాంటింగ్ మొదటి బాధితుడిగా మారాడు. అతను జట్టుకు రాజీనామా చేయాల్సి వచ్చింది. పాంటింగ్ నిష్క్రమణను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ప్రకటించిన తదుపరి, తాజాగా రిషబ్ పంత్ వ్యవహారంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తదుపరి మెగా వేలానికి ముందు పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను విడిచి పెడతారని, ఇటువంటి పరిస్థితుల్లో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరమవుతారనే ప్రచారం నడుస్తోంది. ఇది మాత్రమే కాకుండా ఎమ్ఎస్ ధోని స్థానంలో రిషబ్ చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వస్తాడని చెబుతున్నారు.

మరోపక్క ఢిల్లీ క్యాపిటల్స్ చాలా మంది మంచి ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, ఆపై వారిని విడుదల చేసిన సుదీర్ఘ చరిత్రను కలిగి ఉంది. ఆండ్రీ రస్సెల్, ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్, సంజూ శాంసన్ వంటి పేర్లు చాలా ఏళ్లుగా చర్చనీయాంశమైతే, పంత్ కంటే ముందు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ కూడా ఇందులో ఒక పావుగానే ఉన్నాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిషబ్‌పై పెద్ద పందెం వేసి అతనికి కెప్టెన్సీ అప్పగించి విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో ఫ్రాంచైజీ అతనికి మరో అవకాశం ఇస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకమవుతోంది.



ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో..

# సాత్విక్-చిరాగ్ జోడీ, సింధు, ప్రణయ్‌కు ఈజీ డ్రా

## కోర్టు తీర్పుతో డబుల్స్ 17వ జంటగా కార్వీ-లబార్ జోడీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024 మెడల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనున్న బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టికి ఈజీ డ్రా లభించింది. గ్రూప్-సీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగనున్న ఈ భారత్ జంటకు ప్రపంచ ఆరో ర్యాంకుజోడీ ఇండోనేషియాకు చెందిన ఫజార్- రియాన్ నుండి మాత్రమే గట్టి పోటీ ఎదురు కానుంది. ఇక ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ 31వ ర్యాంక్ క్వారీ-లబార్, జర్మనీకి చెందిన 43వ ర్యాంకర్ లాంఫస్-సీడెల్ జోడీలు కూడా ఈ గ్రూప్‌లోనేఉన్నాయి. పారిస ్ ఒలింపిక్స్‌లోని బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్ డ్రాలను ఇప్పటికే ప్రకటించారు. కాగా డబుల్స్ జోడీల విషయంలో క్రీడల ఆర్బిట్రేషన్‌లో కేసు నడుస్తుండటంతో ఈ ఈవెంట్ డ్రా వాయిదా పడింది. ముందుగా డబుల్స్‌లో 16 జోడీలే ఒలింపిక్స్‌కు అర్హతసాధించగా, తాజా కోర్టు తీర్పుతో 17వ జంటగా కార్వీ-లబార్ జోడీని డ్రాలో చేర్చారు. దాంతో తాజాగా డబుల్స్ డ్రాలను ప్రకటించారు. ఇక బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత్ షట్లర్లు పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్‌లకు కూడా సులువైన డ్రా లభించింది. గ్రూప్ దశను వీరిద్దరూ అధిగమించడం దాదాపు ఖాయమే. పారిస్ ఒలింపిక్స్‌లో పద సీడ్‌గా బరిలోకి దిగుతున్న సింధు గ్రూప్-ఎమ్‌లో రెండు మ్యాచ్‌లు ఆడ నుంది.

ప్రపంచ 75వ ర్యాంకర్, ఎస్తోనియాకు చెందిన క్రిస్టిన్ కుబాతో, ప్రపంచ 111వ ర్యాంకర్ మాల్దీవులకు చెందిన ఫాతిమాత్ సభాతో పివి సింధు తలపడనుంది. ఈ ప్రత్యర్థులు కంటే బల మైన సింధు గ్రూప్ దశను సునాయాసంగా దాటే అవకాశం ఉంది. అయితే ఫ్రీక్వార్టర్స్‌లో సింధు 9-11తో కాస్త వెనుకంజలో ఉన్నా గెలిచే అవకా శాలు ఉన్నాయి. ఫ్రీకార్టర్స్‌లో సింధు గెలిస్తే, క్వార్టర్స్‌లో ప్రపంచ 2వ ర్యాంకర్ చైనా క్రీడాకారిణి చెన్ యుఫైతో పోటీ పడాల్సి ఉంటుంది. ముఖాముఖీ రికార్డుల్లో ఇద్దరూ 6-6తో సమంగా ఉన్నారు. చక్కని ప్రదర్శన చేస్తే సింధు సెమీ ఫైనల్‌కు చేరుకోవడం ఖాయమవుతుంది. అయితే సెమీస్‌లో కఠిన ప్రత్యర్థి, స్పెయిన్‌కు చెందిన రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్‌తో సింధు తలపడాల్సి ఉంటుంది.

# దులీప్ ట్రోఫీ ఆడండి

## టెస్ట్ స్పెషలిస్ట్‌లకు బిసిసిఐ ఆదేశం

**న్యూఢిల్లీ:** స్వదేశంలో సెప్టెంబరు నెలలో ప్రారంభ మయ్యే టెస్ట్ సీజన్‌కు ముందు భారత్ టెస్ట్ స్పెషలిస్ట్‌లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. టెస్ట్ జట్టు రెగ్యులర్ సభ్యులందరూ ఆగస్ట్ నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనాలని మంగళవారం స్పష్టం చేసింది. ప్రతీ ఆటగాడు కనీసం ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడేలా ప్లాన్ చేసుకోవాలని ఆదేశించింది. ఈ విషయంలో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మినహాయింపు ఉన్నట్లు తెలుస్తోంది. కీలక ఆటగాళ్లయిన ఈ ముగ్గురు గాయాల బారిన పడకుండా ఉండేందుకే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిసింది. కాగా భారత్ టెస్ట్ సీజన్ సెప్టెంబరులో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌తో మొదల వుతుంది. అనంతరం భారత్ స్వదేశంలోనే న్యూజి లాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. నవంబరు 22 తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ మధ్యలో భారత్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళుతుంది.

# వార్నర్‌కు ఆస్ట్రేలియా షాక్

## పాక్ ఛాంపియన్ ట్రోఫీకి నో



**న్యూఢిల్లీ:** తన రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్న ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. అతడిని పాకిస్థాన్ వేదికగా జరిగిఏ ఛాంపియన్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తరపున ఆడే జట్టులోకి తీసుకులేమని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా సెలక్టర్ జార్జ్ బెయిలీ తేల్చేశారు. వన్డే ప్రపంచ కప్-2023 విజయంతో 50 ఓవర్ల ఫార్మాట్‌కు టి20 ప్రపంచ కప్-2024తో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్, ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. మూడు ఫార్మాట్ల నుండి తప్పుకున్న అతను ప్రపంచ వ్యాప్తంగా జరిగే టి 20 లీగ్స్ మాత్రమే ఆడతానని తెలిపాడు అయితే ఇటీవల తన రిటైర్మెంట్‌పై వార్నర్ మనసు మార్చుకున్నాడు. ఆస్ట్రేలియా తరపున మరోసారి బరిలోకి దిగాలని ఉందని ప్రకటించాడు. సెలక్టర్లు అవకాశం కల్పిస్తే పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడుతానని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. అయితే దానిపై స్పందిస్తూ డేవిడ్ వార్నర్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి పరిగణలోకి తీసుకోబోమని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ నుండి తప్పుకున్నాడని తెలిపింది. అతను ఆస్ట్రేలియా తరపున మూడు ఫార్మాట్లలో అద్భుతంగా ఆడాడని, అందుకు వార్నర్‌ను అభినందించాలి కానీ పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి అతడిని తాము జట్టులోకి తీసుకోవట్లేదని పేర్కొంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు వేర్వేరు ఆటగాళ్లలతో ముందుకెళ్తోందని వెల్లడించింది. కాగా 2000లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన 37 ఏళ్ల వార్నర్ సుమారు 15 ఏళ్ల పాటు ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. వార్నర్ 112 టెస్టులు, 161 వన్డేలు, 110 టీ 20లు ఆడాడు. టెస్టుల్లో 8,786 పరుగులు, వన్డేల్లో 6,932 పరుగులు, పొట్టి ఫార్మాట్‌లో 3,277 పరుగులు సాధించాడు.

# లంక పర్యటనకు స్టార్ ప్లేయర్ దూరం!

**న్యూఢిల్లీ:** శ్రీలంకపర్యటనకు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారత్ స్టార్ ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్య వ్యక్తిగత కారణాలతో లంక వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. ఇప్పటికే ఈ విష యాన్ని భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)కి హార్థిక్ తెలియచేసినట్లు తెలియవచ్చింది. ఇందుకు భారత్ క్రికెట్ నియంత్రన మండలి కూడా అనుమతిని ఇచ్చినట్లు తెలుస్తోంది. వన్డే సిరీస్‌కు దూరమైన శ్రీలంకతో టి 20 సిరీస్‌కు హార్థిక్ పాండ్య అందుబాటులో ఉండే అవకాశాలూ ఉన్నట్లు బోర్డు వర్గాలు చెబుతు న్నాయి. మరోవైపు ఈ పర్యటనకు విరాట్ కోహ్లీతో పాటు, రోహిత్‌శర్మకూడా దూరంగా ఉండే అవకాశాలున్నాయి. దాంతో శ్రీలంకతో ఆడే టీమిండియా జట్టును కెఎల్ రాహుల్ నడిపించే ఛాన్స్ ఉంది. గౌతమ్ గంభీర్ ఈపర్యటనతోనే టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. అయితే రోహిత్‌తో పాటు,కోహ్లీ,బుమ్రా, హార్థిక్ పాండ్యలను శ్రీలంక పర్యటనకు ఎంపిక చేయాలని భారత్ క్రికెట్ బోర్డును గౌతమ్ కోరినట్లు తెలియవచ్చింది.

# వాణిజ్యం

# బడ్జెట్లో 'తుక్కు'కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి: సియామ్

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వివిధ రంగాలు తమ విజ్ఞప్తుల చిట్టాను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింతగా పెరిగేందుకు రాబోయే బడ్జెట్లో తగు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆటోమొబైల్ పరిశ్రమ సమాఖ్య సియామ్ కోరింది. అలాగే వాహనాలను తుక్కు కింద మార్చే స్క్రాపింగ్ ప్రక్రియకు సంబంధించి అదనంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సియామ్ ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ మాట్లాడుతూ, 'ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం ఫేమ్ 3 వంటి పథకాన్ని ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నాం. ఇప్పటికే అమలవుతున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ) వంటి స్కీములు ఇకపైనా కొనసాగుతాయని ఆశిస్తు న్నాం. వాహనాల స్క్రాపేజీ పాలసీ అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా ప్రభావం లేనందున, స్క్రాపింగ్ విషయంలో మరిన్ని ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు ప్రకటించవచ్చని ఆశిస్తున్నాం. గ్రామీణ ఎకానమీకి ఊతమిచ్చేం దుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే ఆటో మోటివ్, ఎఫ్ఎంసిజి వంటి రంగాలకు మేలు జరుగు తుంది' అని తెలిపారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ 2 గడువు ముగిసినందుకు దాని స్థానంలో ఫేమ్ 3ని అమలు చేస్తే పరిశ్రమకు తోడ్పాటు లభిస్తుందనే ఆశలు నెలకొన్నాయి. ద్విచక్ర, త్రిచక్ర ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం రూ.10వేల కోట్లతో ఈ పథకాన్ని ప్రకటించవచ్చనే అంచనాలున్నాయి. వ్యక్తిగత ట్యాక్స్ ప్లేయర్లకు వాహనాల తరుగుదలను క్లెయిమ్ చేసుకోవడానికి



వెసులుబాటు కల్పించాలని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పన్ను చెల్లింపుదార్ల సంఖ్య పెరగడంతో పాటు వాహనాలకు డిమాండ్ పెరిగేందుకు కూడా ఇది తోడ్పడుతుందని ఫాడా ప్రెసిడెంట్ మనీష్ రామ్ సింఘానియా తెలిపారు. మరోవైపు ఎల్ఎల్‌పి, ప్రొప్రైటరీ, భాగస్వామ్య సంస్థలకు కూడా కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించాలని కోరారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. గరిష్ట స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో స్వల్ప లాభాలతో జీవనకాల గరిష్టాల వద్ద సూచీలు ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,731.49 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,598.06-80,898.30 పాయింట్ల వద్ద కదలాడింది. చివరికి సెన్సెక్స్ 51.69 పాయింట్లు పెరిగి 80,716.55 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 26.30 పాయింట్లు పెరిగి 24,613 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.58 రూపాయలుగా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోల్ ఇండియా, బిపిసిఎల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్‌సిమెంట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.23 డాలర్లు, బంగారం 2446.70 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.




# బజాజ్ ఆటో లాభాల్లో 18% వృద్ధి

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ బజాజ్ ఆటో మంగళవారం తన ఆర్థిక త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం సంవత్సరానికి 18శాతం పెరిగి రూ.1,941.79 కోట్లకు చేరుకున్నట్లు నివేదించింది. దేశీయంగా స్థిరమైన డిమాండ్, బలమైన టూ వీలర్ అమ్మకాల కారణంగా లాభం పెరిగిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కార్యకలాపాల ద్వారా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయం 16శాతం పెరిగి రూ.11,932 కోట్లకు చేరుకుంది. ప్రీమియం వాహనాలు, ఉత్పత్తి, మెరుగైన విడి భాగాల వ్యాపారం కారణంగా ఆదాయం పెరగడానికి దోహదపడింది. అమ్మకాలపరంగా చూసినట్లయితే కంపెనీ జూన్ 2024 త్రైమాసికంలో 11,02,056 యూనిట్ల వాహనాలను విక్రయించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలోవిక్రయించిన10,27,407 యూనిట్లతో పోలిస్తే ఇది 7శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ,పన్ను, తరుగుదల ఆదాయం గత యేడాది ఇదేకాలంతో పోలిస్తే 24శాతం పెరిగి రూ.1,954కోట్ల నుంచి రూ.2,415 కోట్లకు చేరుకుంది. ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, ఎగుమతి వృద్ధిని సాధించడంతో సంవత్సరానికి రెండంకెల ఆదాయం నమోదు చేసిందని, దేశీయ వ్యాపారం రెండంకెల వృద్ధిలో 9 వరుస త్రైమాసికాన్ని నమోదు చేస్తూ ఊపందుకుందని కంపెనీ తెలిపింది.




# యుఎస్‌ను వీడనున్న క్యాస్పర్‌స్కై

**వాషింగ్టన్, జులై 16:** రష్యాకు చెందిన ప్రముఖ యాంటీ వైరస్ సంస్థ క్యాస్పర్‌స్కై అమెరికాను వీడేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థే ధ్రువీకరించింది. తమ ఉత్పత్తుల విక్రయం, పంపిణీని బైడెన్ కార్యవర్గం బ్యాన్‌చేయడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. దీనిని విషాద కరమైన కఠిన నిర్ణయంగా ఆ సంస్థ వెల్లడించింది. అమెరికా వ్యాపార అవకాశాలు కరవైపోవడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దాదాపు 20యేళ్ల నుంచి క్యాస్పర్‌స్కై కంపెనీ కార్యకలాపాలు అమెరికాలో జరుగుతున్నాయి. గత నెలలో అమెరికా కామర్స్ సెక్రటరీ గినా రైమాండో మాట్లాడుతూ, ఈ కంపెనీపై రష్యా ప్రభావం అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సేవలకు ప్రమాదకరంగా మారిందని వ్యాఖ్యానించారు. అమెరికన్ల వ్యక్తిగత సమాచారం సేకరించే అవకాశం ఉండడంతో తాము చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని రైమాండో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను నాడు క్యాస్పర్‌స్కై కొట్టిపారేసింది. 2024 జులై 20 నుంచి క్యాస్పర్‌స్కై మెల్లగా అమెరికాలో కార్యకలాపాలు తగ్గించుకొంటుంది. అమెరికాలోని ఉద్యోగాలను తగ్గించేస్తుంది' అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే అమెరికాలోని ఆ సంస్థ వెబ్‌సైట్ నుంచి యాంటీ వైరస్, సైబర్ సెక్యూరిటీ టూల్స్ విక్రయాలను నిలిపివేసింది. 'అమెరికా




వాసులు కొనుగోలుకు అందుబాటులో లేవు' అనే మెసేజ్‌ను దానిలో ఉంచింది. మరోవైపు అమెరికా కామర్స్ డిపార్ట్‌మెట్ కూడా ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు అందుబాటులో ఉండబోవని పేర్కొంది. విక్రేతలు, పునః విక్రేతలు ఎవరైనా సరే తమ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించింది. క్యాస్పర్‌స్కైకు 31దేశాల్లో ఆఫీసులు ఉన్నాయి. మాస్కో కేంద్రంగా ఇది పని చేస్తోంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా 40 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. మొత్తం 200 దేశాల్లోని 2,70,000 కంపెనీలు ఈ సాఫ్ట్‌వేర్ వాడుతున్నాయి.

# జైప్రకాష్ సిమెంట్స్‌పై అదానీ నిఘా!

**న్యూఢిల్లీ, జులై 16:** దేశీయంగా సిమెంట్ పరిశ్రమలో వేగంగా దివాలా చర్యలను ఎదుర్కొంటున్న జైప్రకాష్(జెపి) అసోసియేట్స్‌కు చెందిన జెపి సిమెంట్స్‌ను అదానీ కొనుగోలు చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అల్ట్రాటెక్ సిమెంట్స్, అదానీ గ్రూప్, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ రంగంలో ఇప్పటికే భారీ ప్రణాళికలు అమలుచేస్తున్నాయి. సిమెంట్ తయారీలో అదానీ గ్రూప్, దిగ్గజ కంపెనీలు ఎసిసి, అంబుజాలోని ప్రధాన వాటాను కొనుగోలు చేసి దేశంలోనే రెండో పెద్ద సంస్థగా నిలిచింది. ఈ పరిశ్రమ అభివృద్ధిపై అదానీ గ్రూప్ ఎంతో ఆసక్తిగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జెపి సిమెంట్స్‌ను కూడా ఆ గ్రూప్ కొనుగోలు చేసే వీలుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జెపి సిమెంట్స్ 9 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఒకవేళ ఈ కంపెనీని అదానీ కొనుగోలు చేస్తే అదానీ గ్రూప్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుంది. జూన్ మొదటి వారంలో జెపి గ్రూప్‌పై దివాలా చట్టం పరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఐసిఐసిఐ బ్యాంకు దరఖాస్తు చేయడంతో అలహాబాద్‌లోని జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) కోర్టు జెపి అసోసియేట్స్‌పై దివాలాచట్ట ప్రక్రియను ప్రారంభించింది. జెపి గ్రూప్ ఆధ్వర్యంలోని సిమెంట్ ఉత్పత్తికి ఉపయోగపడే లైమ్‌స్టోన్ గనులు, విద్యుత్ ప్లాంటు సహా సంస్థ ఆస్తులను పొందేందుకు అదానీ గ్రూప్ సన్నాహాలు మొదలు పెట్టే వీలున్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



అయితే ఇప్పటి వరకూ జెపి ఆస్తుల విక్రయానికి ఎలాంటి ఆదేశాలుమాత్రం జారీ కాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 2022, సెప్టెంబర్ 15 వరకు జెపి గ్రూప్ అప్పులు రూ.6,893 కోట్లుగా ఉన్నట్లు తేలింది.

# పేటిఎంకు సెబి హెచ్చరికలు..

**ముంబై, జులై 16:** ఫిన్‌టెక్ సంస్థ పేటిఎంకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి హెచ్చరికలు అందాయి. 2021-22లో పేటిఎం పేమెంట్స్‌తో జపిరిన రెండు లావాదేవీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించింది. కంపెనీ ఆడిట్ కమిటీ, షేర్‌హోల్డర్ల నుంచి అనుమతి లేకుండానే వాటిని నిర్వహించినట్లు పేర్కొంది. సెబి నుంచి తమకు లేఖ అందినట్లు ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటిఎం వెల్లడించింది. సెబి పేర్కొ న్న రెండు లావాదేవీల మొత్తం రూ.324 కోట్లు, రూ.36 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సెబి స్పష్టం చేసింది. దీనిపై వీలైనంత త్వరగా స్పందించాలని పేటిఎంను ఆదేశించింది. దిద్దుబాటు కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని పేర్కొంది. సెబి హెచ్చరికలపై పేటిఎం స్పందించింది. తాము నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొంది. అలాగే సెబి నోటీసుల వల్ల తమ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలిపింది. సెబి ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆంక్షలు విధించిన విషయం విదితమే. తాజా పరిణామాల నేపథ్యంలో కంపెనీషేరు మంగళవారం నష్టాల్లో ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.